

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-7-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 157, పేజీలు : 12 వెల : 6.50


**అసెంబ్లీ ఎన్నికలపై ఖర్గే రాజస్థాన్ నేతలతో భేటీ**

**గెహ్లాట్‌పై కేంద్రమంత్రి పరువునష్టం దావా**

5లో

## కోర్టు కేసులతో ఆగిన వారికి
# ప్రత్యామ్నాయ స్థలాలు



### రాష్ట్రంలో ఆగస్టు నాటికి 5 లక్షల మంది పేదలకు ఇళ్లు అప్పగింత
### ఇప్పటిదాకా 71,542 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు: సిఎం జగన్

**విజయవాడ, జులై6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేదలకు కోర్టు కేసుల కారణంగా ఇళ్ల స్థలాల పంపిణీ నిలిచిపోయిన చోట ప్రత్నామయ ఏర్పాట్లు యుద్ధప్రతిపాదికన చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.వారికి నివేశన స్థలాలకోసం ప్రత్యేకంగా భూములు గుర్తించాలన్నారు. వారికి పట్టాలు ఇవ్వడంతో పాటు ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో పేదలకు ఇళ్లు రానివ్వకూడదని కొన్ని దుష్ట శక్తులు జట్టు కట్టి అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు.ఈ విషయంలోనే కాదు పేదల సంక్షేమాన్ని అందించే పథకాలకు ఇబ్బందులుకలిగించాలని చూస్తున్నారు. పేదలు కడుపు కొట్టడానికి అందరు ఏకమవుతున్నారు, పేదలకు సొంత ఇళ్లు రాకూడదని వారి ప్రయత్నం అన్నారు. గట్టి సంకల్పంతో ఇళ్ల నిర్మాణం చేద్దామన్నారు. దీని కోసం న్యాయ పోరాటం విషయంలో వెనుకడుగు వేయకూడదన్నారు. అధికారులు అందించిన సమాచారాన్ని అనుసరించి ఇప్పటికి 4,2,220 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. ఆగస్టు 1 నాటికి 5లక్షల ఇళ్లు పూర్తవుతాయన్నారు.ఇప్పటి వరకు 71,452 టీడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించామని తెలిపారు.ఈ నెలలో మరో 29,496 ఇళ్లను లబ్దిదారులకు అప్పగిస్తామన్నారు. గృహ నిర్మాణం శాఖ, టిడ్కో ఇళ్ల నిర్మాణంపై తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం సమీక్షను నిర్వహించారు.

ఇళ్ల నిర్మాణంపై, టీడ్కో ఇళ్లపైన ఆయన అధికారుల నుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిఎం జగన్‌మాట్లాడుతూ పూర్తయిన ఇళ్లను వెంటనే పేదలకు నిర్దిష్ట సమయానికి అప్పగించాలన్నారు. వాటిలో గృహప్రవేశాలు జరగాలన్నారు. అధికారులు అందించిన నివేదికను అనుసరించి ఈ ఆర్థిక సంవత్సరంలో ఇళ్ల నిర్మాణాకి ఇప్పటికి రూ.2201 కోట్లు ఖర్చుచేయడం సంతోషించదగ్గ పరిణామన్నారు. రూఫ్‌లెవెల్ స్థాయిలో, ఆపై స్థాయిలో 5,68,517 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని అధికారుల నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు. ఇవికాక వివిధ స్థాయిల్లో

≫2

ఎపి, తెలంగాణకు
# కొత్త సిజెలు


ధీరజ్‌సింగ్ ఠాకూర్


అలోక్ అరాధే

## కొలీజియం సిఫారసు
## రాష్ట్ర హైకోర్టుకు ధీరజ్ సింగ్ ఠాకుర్, తెలంగాణకు అలోక్ అరధే
## మరో ఐదు రాష్ట్రాలకూ కొత్త సిజెలు

**నూఢిల్లీ /విజయవాడ, జులై6, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల హైకోర్టుకు పూర్తిస్థాయి ప్రధాన న్యాయమూర్తుల నియామకంఖరారైంది. కొలీజియం నూతనంగా ఆంధ్ర,తెలంగాణా హైకోర్టులకు చీఫ్ జస్టిస్‌లను కొలిజియం సిఫార్సు చేసింది. ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ధీరజ్ సింగ్ ఠాకూర్, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా అలోక్ అరాధేలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజీయం సిఫారుసు చేసింది.బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను ఎపి హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమించాలని సూచించింది. ఎపి హైకోర్ట సిజెగా ఉన్న జస్టిస్ పికె మిశ్రా మే నెలలో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమితులవ్వడంతో రాష్ట్రంలో ఖాళీ ఏర్పడింది.

ప్రస్తుతం ఎపి తాత్కాలిక న్యాయమూర్తిగా ఆకుల వెంకట శేష సాయి వ్యవహరిస్తున్నారు. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధేను తెలంగాణ హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలని కొలీజీయం సూచించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన జస్టిస్ అలోక్ 2009 డిసెంబరులో అదే రాష్ట్ర హైకోర్టుకు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018 నుంచి కర్ణాటక హైకోర్టులో న్యాయ మూర్తిగా పని

≫2

# 16 రాష్ట్రాల్లో భారీ వర్షాలు
### వాతావరణ శాఖ హెచ్చరిక



**న్యూఢిల్లీ, జులై 6:** నైరుతి రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. రుతుపవనాల రాక ఈసారి కాస్త ఆలశ్యం అయినప్పటికీ క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరించాయి. దీనితో పలు రాష్ట్రాల్లో భారీనుంచి కుంభవృష్టి వర్షాలు పడుతున్నాయి. రానున్న 24 గంటల్లో గోవా, మధ్యమహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. వీటితోపాటు ఒడిశా, గుజరాత్, చత్తీస్‌ఘర్, కోస్తా, కర్ణాటక, కేరళలోకూడా పలుజిల్లాల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఇక బీహార్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, ఛండీఘర్, ఢిల్లీ, రాజ

≫2


గురువారం భోపాల్‌లో బాధితుడి కాళ్లు కడుగుతున్న మధ్యప్రదేశ్ సిఎం చౌహాన్

### ఆదివాసీపై మూత్ర విసర్జన ఘటన..
## బాధితుడి కాళ్లు కడిగి..
# క్షమాపణలు చెప్పిన సిఎం చౌహాన్

2లో

# సిఎం జగన్‌తో పొంగులేటి భేటీ
### ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన తెలంగాణ నేత


సిఎం జగన్‌తో తెలంగాణ కాంగ్రెస్ నేత పొంగులేటి

**విజయవాడ,జులై 6, ,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో తెలంగాణా కాంగ్రెస్ నేత, కాంట్రాక్టర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం సాయంత్రం బేటీ అయ్యారు.ఇటీవలే ఖమ్మంలో ఎఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు.ఇప్పుడాయన సిఎం జగన్‌తో తాడేపల్లిలోని ఆయన వ్యక్తిగత కార్యాలయంలో భేటీ కావడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. పొంగులేటి కాంగ్రెస్‌లో చేరడంతో పాటు బీఆర్ఎస్,బిజెపిల నుంచి పలువురు నాయకులను కాంగ్రెస్‌లోకి రప్పించే యత్నాల్లో ఉన్నారన్నది కీలకాంశంగా తెలంగాణా రాజకీయ కబురుల్లో ధ్వనిస్తోంది.ఈ క్రమంలో సిఎం జగన్ సోదరి వైఎస్ షర్మిల తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తారనే వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఆమె ఈ విషయమై కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్‌ను కలిసిన పరిస్థితి. ఆమెకు మద్దతుగా ఉంటారనుకున్న పొంగులేటి కాంగ్రెస్‌లో చేరారు. ఆయనను అనుసరించి షర్మిల కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం విస్తృతమవుతున్న దశలో సిఎం జగన్ స్వయంగా ఆమెను వారించినట్లు చెబుతున్నారు.ఇది వైఎస్సార్ కుటుంబ ప్రతిష్టకు సంబంధించిన విషయంగా ఆయన షర్మిలతో వ్యాఖ్యానించారంటున్నారు.

ఈ నేపథ్యంలో ఎపిలో పలు కాంట్రాక్టులు చేసిన పొంగులేటికి వ్యక్తిగతంగా జగన్‌తో సన్నిహిత సంబంధాలున్నాయి.2014లో వైకాంగ్రెస్ తరుపున ఆయన ఎకైక ఎంపీగా గెలిచారు.తరువాత క్రమంలో కెసిఆర్ పక్షాన చేరారు.అయితే జగన్‌తో ఉన్న సంబంధాల రీత్యా షర్మిల విషయంలో అభ్యంతరం చెప్పవద్దని జగన్ వద్దకు పొంగులేటి వచ్చినట్లు రాజకీయంగా ప్రచారం జరుగుతుంది, అయితే తన నూతన రాజకీయ ప్రయాణం, ఎపి ప్రభుత్వం నుంచి తనకు రావాల్సిన బిల్లుల విషయం మాట్లాడేందుకు వచ్చారనే కథనం కుడా ప్రచారంలోకి వచ్చింది.


# 'ముందస్తు' రాదు..
### ప్రభుత్వ సలహాదారు సజ్జల



**విజయవాడ,జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ముందస్తు ఎన్నికల గురించి చంద్రబాబు, పవన్ కల్యాణ్ ముఠా చేస్తున్న ప్రచారమంతా ఒట్టిదేనన్నారు. అలిపిరి సంఘటనను అడ్డుపెట్టుకుని ముందస్తు ఎన్నికలకు చంద్రబాబు వెళ్లారన్నారు. ఆయన మాదిరిగా సానుభూతిని ఓట్లుతో గెలవచ్చుననే ఆలోచన తమకు లేదన్నారు. చిన్న అవకాశం దొరికినా దానికి కొండంత ప్రచారం చేసుకుని ప్రజలను నమ్మించి ఓట్లు రాబట్టుకోవాలనే ఆరాటం ఆయనదన్నారు.తాము ముందస్తు ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.ప్రజలు తమకు ఇచ్చిన అవకాశాన్ని తాము సద్వినియోగం చేసుకుంటామన్నారు.2024 సార్వత్రిక ఎన్నికల్లోను మళ్ళీ సిఎంగా జగనే వస్తారన్నారు. గురువారం సజ్జల మీడియాతో మాట్లాడుతూ ముందస్తు ఎన్నికల ప్రచారం చేస్తున్న విపక్షాలు,వాటి అనుకూల మాధ్యమాలపై విరుచుకుని పడ్డారు.జగనన్న సురక్ష కార్యక్రమానికి అనుహ్య స్పందన వస్తోంన్నారు. మళ్లీ ముఖ్యమంత్రి జగన్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రతి ఎంఎల్ఏకు ప్రజలు ఈ విషయాన్నే నేరుగా చెబుతున్నారన్నారు.ఏ ప్రభుత్వంలోను సీఎంతో సహా ప్రజలతో కలిసి నడిసిన పరిస్థితులు లేవన్నారు. ఇంటి ముంగిటకే ప్రభుత్వం సేవలు వస్తున్నా

≫2



ఫ్రాన్స్ అధ్యక్షుని సలహాదారు ఇమ్మాన్యుయెల్ బాన్ గురువారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన దృశ్యం

# కొత్త సిజెలు

≫ చేస్తున్నారు. సుప్రీంకోర్టు కొలీజియం ఎపి, తెలంగాణాతో సహా ఏడు రాష్ట్రాల హైకోర్టులకు కొత్త చీఫ్ జస్టిస్‌లను సిఫార్సు చేసింది. గుజరాత్‌కు సునీతా అగర్వాల్, బాంబేకి దేవేంద్రకుమార్, మణిపూర్‌కు సిద్దార్థ్ మృదుల్, కేరళకు ఆశిష్ దేశాయ్, ఒరిస్సాకు సుభాసిస్ తల్‌పాత్ర నియమితులయ్యారు.

**మరో ఐదు రాష్ట్రాలకూ సిజెలు**

సుప్రీంకోర్టు కొలీజియం ఏడు రాష్ట్రాల హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తుల నియామకానికి సిఫారసులు చేసింది. వీటినికేంద్ర న్యాయమంత్రిత్వశాఖ ఆమోదించి నోటిఫై చేసింది. డాక్టర్ డివై చంద్రచూడ్, జస్టిస్ సంజయ్‌కిషన్‌కౌల్, సంజీవ్‌ఖన్నాలతో కూడిన కొలీజియం ఈ మేరకు సిఫారసులు చేసింది. బాంబే, గుజరాత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మణిపూర్, ఒడిశా, కేరళ రాష్ట్రాల హైకోర్టులకు న్యాయమూర్తులను నియమించింది. గుజరాత్ హైకోర్టుకు మొట్టమొదటి మహిళా చీఫ్ జస్టిస్‌గా సునీత అగర్వాల్ నియమితులవుతున్నారు. అంతేకాకుండా అలహాబాద్ న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్రకుమార్ ఉపాధ్యాయను బాంబే హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గాను, జస్టిస్ అలోక్ అరాధేను కర్ణాటక హైకోర్టులో ఉన్న న్యాయమూర్తిని తెలంగాణ హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గాను నియమించింది. ఇక ఆంధ్రప్రదేశ్‌కు బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ను నియమించింది. ఢిల్లీహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిద్ధార్థ్ మృధుల్‌ను మణిపూర్ చీఫ్ జస్టిస్‌గాను, ఒడిశా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుభాసిస్ తల్‌పాత్రను అదే కోర్టు చీఫ్ జస్టిస్‌గాను నియమించింది.

జస్టిస్ ఆశీస్ జెదేశాయి ప్రస్తుతం గుజరాత్ హైకోర్టులో ఉన్నారు. ఆయన్ను కేరళ హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గా నియమించారు. జస్టిస్ సునీత అగర్వాల్ అలహాబాద్ హైకోర్టులో న్యాయమూర్తిగా 2011 నవంబరులో నియమితులయానయరు. ఆమె ఇప్పటివరకూ సీనియర్ న్యాయమూర్తిగా ఉన్నారు. 11ఏళ్లకుపైబడి న్యాయశాఖలో ఉన్నందున ఆమెను గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సిఫారసుచేసారు.

# భారీ వర్షాలు

≫ స్థాన్‌లలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణశాఖ హెచ్చరించింది. దీనితో సముద్రతీరప్రాంతాలప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఢిల్లీలోకనిష్ట ఉష్ణోగ్రతలు ఇప్పటికే 26.5 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. ఈ సీజన్‌లో సగటు ఉష్ణోగ్రతల కంటే తక్కువగా ఉంది. కాగా వర్షాల కారణంగా ఢిల్లీలోని పలుప్రాంతాల్లోట్రాఫిక్‌జామ్‌లు ఏర్పడ్డాయి. ఇక ముంబయిలో రాత్రినుంచి వర్షాల తీవ్రతపెరిగింది. దాదర్, మహిమ్, ఖార్, మాతుంగా, కుర్లా వంటిపలుప్రాంతాల్లో గడచిన 12 గంటల్లో 40 నుంచి 70 మిల్లీమీటర్లమేర వర్షం కురిసింది.

ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కేరళలోని కొట్టాయంలో ఇళ్లలోకి నీరుచేరింది. మరోవైపు కక్కాడ్‌నది పొంగి పొర్లడంతో కన్నూర్‌కు వరద పోటెత్తింది. మరో 24 గంటలపాటు హెచ్చరికలు జారీచేయడంతో లోతట్టు ప్రాంతాలన్నింటినీ అధికారులు ఖాళీచేయిస్తున్నారు.

# ప్రత్యామ్నాయ స్థలాలు

≫ 9,56,369 ఇళ్లు ఉన్నాయన్నారు. తగిన గురి పెడితే డిసెంబరు నాటి 10లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి స్థాయిలో జరుగుతుందన్నారు. అందుకు అధికారులు లబ్దిదారులకు అండగా నిలవాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఇళ్ల నిర్మాణానికి 45,101 మంది ఆప్షన్-3ని ఎన్నుకున్నారని అధికారులు ఈ సమావేశంలో వివరించారు. ఆ దిశలోనే తక్షణం ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని సిఎం జగన్ ఆదేశించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి కాంట్రాక్టర్ల ఎంపిక పూర్తయినట్లు అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యత లోపించకూడదని సిఎం జగన్ ఆదేశించారు. పేదలకు ఇళ్లస్థలాలను, సొంత ఇళ్ళను అందించడంతో ప్రభుత్వం లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తోందన్నారు. జగనన్న కాలనీల్లో కేవలం మౌలిక సదుపాయాల కోసం రూ.32.909 కోట్లుకుపైగా ఖర్చు చేసామన్నారు. పేదలకు ఇళ్ల స్థలాల కింద 28,554.64 ఎకరాలు కేటాయించామని, వాటి విలువరూ.17,132.8 కోట్లు అని తెలిపారు. పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి, అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలన్నారు. జగనన్న కాలనీల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్)ను, అంతర్గత దారులు, మంచినీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, పారిశుద్ధ్యంకోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిఎం జగన్ అన్నారు. ఈ క్రమంలో జరిగే పనుల్లో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలుండాలన్నారు, కాలనీలంటే ఇళ్ల సుముహంగా ఉండటం కాదన్నారు, అవసరాన్ని బట్టి వీటిని ఊళ్లగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కాలనీల్లో సకల సదుపాయాలుండాలన్నారు. ఇవి మున్ముందు గ్రామాలు, నగరపంచాయతీలుగా అభివృద్ధి చెందే దిశలో చర్యలుండాలన్నారు. ప్రతి కాలనీలో విద్యాసంస్థ, విలేజీ క్లినిక్, బస్‌బేలు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. మార్కెట్ నిర్వహణ ఉండాలన్నారు. ఈ కాలనీల్లో చేపట్టే ప్రతి పనిలోను క్వాలిటీ కన్పించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాససింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. ప్రతి వీధి చివరల్లో తడి, పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. విశాఖలో పట్టాలు పంపిణీ పూర్తికాగానే, వాటికి సంబంధించిన ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్న అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. దాదాపు 63 లే అవుట్లలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం సమాయత్తమవుతున్నట్లు వివరించారు. విశాఖలో ఇచ్చిన 1.24 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభానికి సిద్దమవుతున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. అక్టోబరు చివరి నాటికి ఈ ఇళ్ల నిర్మాణాన్ని అధికారులు చెప్పినట్లుగా ప్రారంభించాలని సీఎం జగన్ ఆదేశించారు. అంతే కాకుండా వీటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

రాష్ట్రంలో పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి, అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. ల్యాండ్ సర్వేని పూర్తి చేయడానికి తగినంత సాంకేతిక పరికరాలను సమకూర్చుకోవాలన్నారు. సర్వేకు సంబంధించి డేటా భద్రతపైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై అనుభవం ఉన్న వ్యక్తులు, సంస్థలతో మాట్లాడాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ఈ మాసాంతానికి కల్లా కోర్టు కేసుల వివాదాల్లోని ఇళ్లపట్టాలపై స్పష్టతకోసం ప్రయత్నించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారుసమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలాజీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు కీలకంగా మురుగునీటి పారుదల వ్యవస్థ, మంచినీటి సదుపాయం. అందుబాటులో విద్యా, వైద్యవంటి సౌకర్యాలు అత్యావసరం ఏర్పాటు కావాలన్నారు. ఇటుకల తయారీ యూనిట్లు కాలనీలకు దగ్గరలో ఏర్పాటు చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.30,691కోట్లును వ్యయమవుతుందన్నారు, ఇందుకు అనుగుణంగా ప్రాథమిక అంచనాను వేయడం జరిగిందన్నారు. మొత్తం కాలనీల సామాజిక రూపకల్పన కోసం రూ.33,406కోట్లు అంచనా అవుతుందన్నారు విశాఖలో 1.43 లక్షల మందికి పట్టాలు ఇచ్చేందుకు సర్వం సిద్దమన్నారు. విశాఖలో మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణం వేగవంతంగా జరగాల్సి వుందన్నారు, ఆ దిశలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు.

ఈ సమావేశంలో గృహనిరా ్మణ శాఖామంత్రి జోగిరమేష్,, ఏపీ స్టేట్ హౌసింగ్ బోర్డు కార్పోరేషన్ లిమిటెడ్ చైర్మన్ దవులూరి దొరబాబు, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, గృహనిర్మాణశాఖ ఎస్పీసీఎస్ అజయ్‌జైన్, గృహ నిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దివాస్ మైదిన్, గృహనిర్మాణ సంస్థ ఎండి లక్ష్మీషా, టిడ్కో ఎండి సిహెచ్ శ్రీధర్, గనులు భూగర్భశాఖ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



స్పార్క్-2022 అవార్డును సీఎం జగన్‌కు చూపిస్తున్న అధికారులు

## రాష్ట్ర పట్టణ పేదరిక నిర్మూలన సంస్థకు

# స్పార్క్- 2022 అవార్డు

**విజయవాడ, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ జాతీయస్థాయిలో స్పార్క్-2022 అవార్డును గెలుచుకుంది. అవార్డు కింద జ్ఞాపికతో పాటు రూ.20 కోట్ల నగదు బహుమతిని కేంద్ర ప్రభుత్వం అందజేసింది. స్పార్క్ అవార్డును అధికారులు సిఎం జగన్‌కు చూపించారు. సిఎం కార్యాలయంలో అధికారులు ఈ అవార్డు చూపించి, సంబంధిత వివరాలను తెలిపారు, వారిని సిఎం జగన్ అభినందించారు. మెప్మా సాధిస్తున్న విజయాలు అభినందనీయమన్నారు. పేదరిక నిర్మూలన, స్వచ్ఛ రంగాల్లో మరింత ప్రగతిని సాధించాలన్నారు. ప్రజారోగ్యం, పరిసరాల కాలుష్య నివారణ తదితరంశాలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. స్వయం శక్తిసంఘాల అభివృద్ధికి సహకరించాలన్నారు.

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, మెప్మా ఎండి విజయలక్ష్మి, మెప్మా స్టేట్‌మిషన్ మేనేజర్ ఆదినారాయణ, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్‌లు సిఎం జగన్‌ను కలుసుకున్న వారిలో ఉన్నారు.

# జిఎస్టీ స్కామ్‌లో రూ.10 వేల కోట్లు హాంఫట్

## 2,600 బోగస్ కంపెనీల గుర్తింపు

## హైదరాబాద్‌లోనే 326 నకిలీ కంపెనీలు

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన జీఎస్టీ కుంభకోణానికి సంబంధించి అధికారుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశ వ్యాప్తంగా 2.600 బోస్ కంపెనీలు ఉన్నట్లు గుర్తించారు. ఇందులో హైదరాబాద్ కేంద్రంగా 326కు పైగా బోగస్ కంపెనీలు నకిలీ పత్రాలతో జీఎస్టీ సొమ్మును స్వాహా చేసినట్లు తేల్చారు. ఈ విధంగా ఢిల్లీ కేంద్రంగా దాదాపు 10 వేల కోట్ల రూపాయలకు పైగా కుంభకోణానికి పాల్పడినట్లు తేల్చారు. రాత్రికి రాత్రే బోగస్ గోదాంలను జీఎస్టీ ఫేక్ బిల్లింగ్ మాఫియా సృష్టించారు. ఇతరుల ఆధార్, పాన్ కార్డులతో నిందితులు నకిలీ జీఎస్టీ రిజిస్ట్రేషన్లు జరిపినట్లు వెల్లడైంది. బోగస్ కంపెనీల నుండి వ్యాపారులు బిల్లులు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు కనుగొన్నారు. ఎలాంటి నిల్వలు లేకుండా 4 నుండి 6 శాతానికి బోగస్ కంపెనీల నుండి వ్యాపారవేత్తలు బిల్లులు కొనుగోలు చేస్తున్నారు. బోగస్ కంపెనీల నుండి కొంటున్న బిల్లులను 15 నుండి 18 శాతానికి వ్యాపారవేత్తలు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. బిల్లులు లేకుంటే కంపెనీలు స్టాక్ రిజెక్ట్ చేస్తుండటంతో జీఎస్టీ మాఫియా బోగస్ కంపెనీలు సృష్టించి సొమ్ము దండుకుంటున్నాయి. బోగస్ కంపెనీల పేరిట జీఎస్టీ మాఫియా పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నట్లు తేల్చారు. పెద్ద ఎత్తున కుంభకోణానికి పాల్పడిన బోగస్ కంపెనీలపై దాడులకు జీఎస్టీ అధికారులు సన్నద్ధమవుతున్నట్లు తెలియవచ్చింది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:06/07/23

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:194 | DAY - KUIL SERIES Dr No:194 |
| 1st Prize Rs.100000/- 273241 | 1st Prize Rs.100000/- 185697 |
| 2nd Prize Rs.7000/- 00329 | 2nd Prize Rs.7000/- 80608 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02707 24037 42057 42286 43039 | 03142 27888 32314 35547 47905 |
| 47044 48744 54569 65444 85047 | 56161 72718 95633 96488 98056 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0227 0413 1821 2299 3821 4458 7498 | 0011 0617 0680 0891 3715 5500 6746 |
| 7621 8699 9602 | 8425 8761 9982 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2659 3481 4032 5013 5577 7899 8092 | 0408 1235 3324 3426 5840 6079 6620 |
| 8214 8545 9178 | 7120 7833 7901 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1938 3478 4796 6514 7166 9007 | 0076 2114 3234 4756 6021 7257 9035 |
| 0098 1982 3582 5054 6541 7212 9092 | 0228 2359 3253 4888 6057 7312 9068 |
| 0220 2105 3622 5108 6544 7243 9381 | 0334 2472 3387 4907 6120 7371 9160 |
| 0302 2173 3633 5129 6572 7357 9453 | 0599 2505 3557 4949 6159 7651 9218 |
| 0543 2380 3670 5211 6606 7377 9641 | 0742 2529 3704 5076 6365 7931 9262 |
| 0558 2573 3804 5233 6619 7538 9681 | 0913 2547 3754 5104 6459 7959 9366 |
| 0696 2635 3810 5357 6738 7942 9691 | 0967 2771 3774 5239 6522 8143 9406 |
| 1001 2757 3867 5916 6861 8056 9779 | 0969 2984 3781 5264 6523 8178 9483 |
| 1359 2782 4080 6066 6881 8115 9781 | 0996 2985 3967 5323 6551 8193 9843 |
| 1518 2942 4357 6069 7016 8283 9819 | 1099 2990 4094 5349 6659 8303 9845 |
| 1530 3128 4540 6103 7031 8425 | 1466 3002 4239 5393 6717 8654 |
| 1640 3168 4670 6191 7032 8482 | 1577 3039 4390 5426 6722 8860 |
| 1791 3249 4690 6195 7034 8567 | 1588 3068 4660 5536 6772 8974 |
| 1851 3321 4737 6285 7089 8641 | 1730 3126 4667 5638 6847 8992 |
| 1924 3410 4762 6360 7118 8877 | 1895 3165 4704 5981 6921 9018 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:06/07/23

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:194 | DAY - DEAR SERIES Dr No:194 |
| 1st Prize Rs.100000/- 529259 | 1st Prize Rs.100000/- 453126 |
| 2nd Prize Rs.7000/- 16065 | 2nd Prize Rs.7000/- 80066 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17019 18241 18602 24415 26745 | 15739 22506 33588 34631 56130 |
| 30833 40000 62303 70586 73836 | 58424 69786 70434 76643 82339 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0786 1877 1991 3020 5041 7275 7488 | 2572 3341 4041 4680 5615 5695 6337 |
| 7883 8708 9404 | 7797 8155 8664 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0214 1501 2586 2895 3546 3597 5857 | 0150 1118 1256 2510 4572 5624 6941 |
| 6655 8362 9481 | 9126 9399 9416 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0098 1192 2765 4417 5816 7496 9083 | 0213 1549 3272 4545 6382 7171 9011 |
| 0287 1199 2858 4422 5879 7568 9095 | 0283 1671 3357 4830 6413 7288 9191 |
| 0434 1201 3029 4487 5918 7701 9134 | 0384 1817 3494 4908 6419 7404 9581 |
| 0449 1215 3195 4583 5954 7766 9301 | 0441 1986 3646 5140 6452 7446 9684 |
| 0478 1238 3376 4695 5991 7880 9395 | 0526 2152 3667 5156 6487 7468 9722 |
| 0567 1243 3601 4736 6054 7928 9626 | 0538 2169 3814 5296 6541 7604 9749 |
| 0664 1421 3630 5006 6198 8235 9636 | 0575 2247 4153 5431 6597 7637 9806 |
| 0739 1593 3643 5016 6443 8329 9693 | 0637 2376 4213 5703 6602 8003 9830 |
| 0860 1690 3690 5049 6651 8371 9943 | 0676 2456 4290 5831 6655 8040 9921 |
| 0959 1759 3742 5082 6735 8375 9965 | 0686 2462 4304 5833 6723 8132 9961 |
| 0961 1783 3829 5097 6809 8469 | 0792 2514 4404 5913 6855 8136 |
| 1129 1856 3919 5308 7093 8540 | 0922 2534 4413 5982 6924 8233 |
| 1133 2035 4036 5362 7435 8614 | 1435 2540 4425 6076 6929 8262 |
| 1138 2275 4277 5737 7470 8660 | 1441 2722 4447 6128 6948 8288 |
| 1164 2631 4297 5796 7479 9017 | 1496 3001 4506 6141 6982 8979 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:06/07/23

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:194 | DAY - VAIRAM SERIES Dr No:53 |
| 1st Prize Rs.100000/- 811645 | 1st Prize Rs.50000/- 516278 |
| 2nd Prize Rs.7000/- 92240 | 2nd Prize Rs.7000/- 96647 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06412 29178 33377 38172 40250 | 01116 18995 34492 44889 53058 |
| 49351 73032 85575 91805 99136 | 53277 67050 72530 89354 96054 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1409 1938 2985 4666 4756 7015 7847 | 2467 3431 4634 4836 5527 7077 7093 |
| 8048 8097 8663 | 8845 9304 9814 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1614 2541 3048 3488 4688 4977 7441 | 0055 0152 2299 2339 3394 4401 6587 |
| 8817 9017 9279 | 6627 7840 9593 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0176 1216 2642 3921 5466 7422 9214 | 0065 1156 3332 4507 5531 7610 8847 |
| 0521 1289 2793 3942 5658 7444 9396 | 0137 1202 3338 4508 5907 7698 8882 |
| 0614 1452 2820 3949 5708 7474 9447 | 0228 1284 3345 4528 6124 7776 8916 |
| 0643 1636 2856 3994 5769 7599 9484 | 0375 1692 3758 4546 6232 7845 9002 |
| 0709 1642 2963 3999 6104 7610 9621 | 0424 1878 3813 4672 6356 7856 9075 |
| 0758 1824 3033 4509 6146 7637 9702 | 0443 1960 3914 4705 6510 7974 9136 |
| 0772 1835 3087 4672 6530 8142 9874 | 0496 2016 3929 4732 6614 8173 9243 |
| 0853 1845 3143 4731 6559 8218 9924 | 0545 2022 4075 4742 6699 8195 9727 |
| 0883 2006 3174 4831 6573 8321 9928 | 0583 2083 4121 4750 6713 8234 9758 |
| 0914 2220 3231 4838 6748 8494 9933 | 0584 2124 4136 4860 6797 8303 9967 |
| 0946 2332 3608 4851 6868 8539 | 0629 2198 4170 4977 6939 8324 |
| 0954 2333 3635 4920 7037 8564 | 0718 2471 4183 5165 7258 8506 |
| 1023 2362 3638 4960 7231 9037 | 0777 2601 4288 5246 7281 8547 |
| 1134 2404 3868 4967 7327 9159 | 1053 2826 4371 5258 7493 8625 |
| 1155 2631 3880 5151 7407 9196 | 1064 3170 4383 5399 7521 8769 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:06/07/23

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:194 | DAY - MANI SERIES Dr No:53 |
| 1st Prize Rs.50000/- 728709 | 1st Prize Rs.50000/- 152260 |
| 2nd Prize Rs.7000/- 85250 | 2nd Prize Rs.7000/- 75209 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08961 22779 34479 38147 54654 | 01877 13059 18883 19725 31335 |
| 61853 85119 86620 87873 98303 | 35780 82199 83717 92198 93769 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1324 1549 4452 4480 5516 5882 6227 | 2135 5011 6495 7326 7468 7514 7648 |
| 6635 7785 8230 | 7948 8671 9092 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0745 0936 3009 3407 5621 6236 7337 | 0177 1039 1338 2141 2297 4545 6752 |
| 7663 8803 9320 | 7180 8523 9314 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0043 2236 4291 5884 7384 8168 9270 | 0260 1933 2947 4246 5484 7114 9060 |
| 0055 2250 4309 5895 7556 8173 9343 | 0370 2084 3021 4453 5489 7153 9181 |
| 0076 2319 4468 5897 7578 8475 9401 | 0687 2096 3166 4474 5565 7189 9418 |
| 0241 3182 4486 5965 7586 8589 9419 | 0943 2099 3173 4548 5869 7444 9535 |
| 0340 3383 4637 6001 7622 8592 9686 | 0961 2242 3293 4639 5914 7604 9603 |
| 0392 3500 4731 6029 7668 8647 9716 | 1048 2324 3373 4677 5926 7954 9644 |
| 0453 3594 4853 6033 7838 8681 9731 | 1089 2386 3391 4751 5956 7985 9833 |
| 0573 3698 4978 6266 7850 8746 9866 | 1180 2472 3445 4936 5990 8004 9940 |
| 0599 3712 5066 6302 7895 8853 9877 | 1184 2507 3508 5212 6023 8079 9980 |
| 0655 3739 5074 6484 7902 8860 9892 | 1438 2697 3517 5221 6151 8245 9994 |
| 0819 3767 5312 6713 8023 9022 | 1455 2730 3613 5265 6184 8357 |
| 0967 3850 5470 7031 8053 9110 | 1483 2757 3808 5282 6246 8661 |
| 1186 3899 5639 7103 8060 9113 | 1837 2793 3881 5318 6735 8679 |
| 1413 4095 5726 7132 8087 9146 | 1869 2805 4112 5320 6944 8728 |
| 2027 4269 5855 7201 8116 9230 | 1893 2877 4220 5483 7009 8832 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:06/07/23

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:194 | DAY - VISHNU SERIES Dr No:194 |
| 1st Prize Rs.50000/- 639396 | 1st Prize Rs.50000/- 943909 |
| 2nd Prize Rs.7000/- 28528 | 2nd Prize Rs.7000/- 64801 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10275 32120 41391 46247 50480 | 07739 15524 17046 38536 82398 |
| 54064 61611 64552 81292 84003 | 83012 84421 88238 89051 92014 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0307 1909 4292 5052 6478 7569 8723 | 0079 0840 1687 2375 3181 4059 5302 |
| 9153 9556 9663 | 7625 8768 9567 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1468 2372 3101 5468 5682 6148 6518 | 2679 2855 4536 5707 6152 6311 6855 |
| 6729 8947 9207 | 7574 7761 8257 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 1071 3518 5386 6501 7656 9185 | 0186 2332 3785 5406 6444 7441 9132 |
| 0064 1214 3569 5405 6520 7672 9365 | 0396 2408 3949 5492 6562 7519 9394 |
| 0136 1570 3654 5509 6642 7689 9529 | 0452 2427 4007 5505 6722 7532 9488 |
| 0174 1999 3675 5606 6750 7745 9586 | 0565 2660 4243 5603 6786 7618 9542 |
| 0225 2126 3783 5754 6788 7797 9591 | 0665 2883 4282 5606 6800 7759 9605 |
| 0261 2190 3793 5776 6873 7838 9594 | 1126 2884 4398 5655 6941 7811 9701 |
| 0294 2323 3868 5828 6911 8100 9600 | 1210 2958 4632 5695 6974 7880 9708 |
| 0444 2342 3880 5838 6922 8178 9692 | 1377 2967 4788 5791 7051 8091 9789 |
| 0503 2642 3902 5937 6986 8226 9831 | 1399 3102 4894 5849 7065 8427 9909 |
| 0638 2665 4114 6147 7000 8233 9893 | 1413 3241 5067 5868 7079 8470 9921 |
| 0760 3109 4123 6169 7017 8427 | 1467 3385 5156 6089 7084 8505 |
| 0770 3312 4331 6258 7147 8617 | 1488 3415 5193 6260 7145 8586 |
| 0952 3378 4621 6278 7235 8836 | 1592 3494 5214 6350 7272 8876 |
| 1008 3436 4995 6380 7588 8983 | 1949 3501 5220 6354 7283 8923 |
| 1068 3514 5332 6468 7638 9028 | 2205 3527 5369 6363 7322 9050 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:06/07/23

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:194 | DAY - LION SERIES Dr No:53 |
| 1st Prize Rs.50000/- 396802 | 1st Prize Rs.50000/- 795832 |
| 2nd Prize Rs.7000/- 85196 | 2nd Prize Rs.7000/- 73981 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17829 28208 39901 41623 52545 | 16505 27818 38156 49353 49688 |
| 63539 74487 85468 96100 96307 | 51894 62418 73590 84323 95124 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0119 1495 1539 3321 3517 4988 5443 | 0301 0853 1973 3493 4789 5368 5430 |
| 7604 8081 8161 | 6190 7295 9702 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0973 1520 3645 3761 4685 4920 8168 | 0259 4062 5185 5664 6589 6727 7257 |
| 8999 9133 9202 | 7539 8566 9113 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 1776 3028 4385 6036 7884 9115 | 0155 1392 2675 3931 5655 6904 9232 |
| 0296 1805 3111 4509 6119 7908 9124 | 0167 1548 2687 4105 5694 7014 9297 |
| 0393 1871 3147 4596 6168 8016 9662 | 0218 1562 2706 4233 5695 7147 9541 |
| 0428 1874 3218 4716 6191 8106 9721 | 0399 1597 2951 4259 5842 7249 9687 |
| 0430 1946 3326 4723 6196 8126 9740 | 0419 1656 2969 4321 5867 7556 9736 |
| 0576 1985 3346 4856 6299 8465 9744 | 0425 1688 2980 4366 5954 7559 9824 |
| 0681 2055 3632 4926 6372 8516 9751 | 0440 1819 3123 4733 5964 7714 9834 |
| 0731 2325 3633 5054 6670 8541 9762 | 0452 1838 3190 4772 6089 7960 9908 |
| 0820 2352 3685 5349 6713 8659 9771 | 0461 1853 3216 4827 6181 8026 9924 |
| 0898 2497 3713 5458 6740 8707 9819 | 0464 1892 3444 4956 6345 8342 9994 |
| 0989 2525 3980 5645 6893 8710 | 0865 2320 3610 5061 6394 8639 |
| 1108 2559 4069 5681 6944 8724 | 0965 2471 3813 5149 6435 8661 |
| 1147 2687 4256 5889 6963 8956 | 1016 2480 3878 5209 6546 8787 |
| 1185 2888 4349 5897 6985 8995 | 1244 2502 3890 5266 6731 9150 |
| 1536 2939 4382 5906 7080 9016 | 1263 2520 3899 5453 6894 9164 |

## ఆదివాసీపై మూత్ర విసర్జన ఘటన..

# బాధితుడి కాళ్లు కడిగి.. క్షమాపణలు చెప్పిన సిఎం చౌహాన్

**భోపాల్, జులై 6:** ఆదివాసీ యువకుడిపై మూత్రం పోసిన ఘటన మధ్యప్రదేశ్‌లో తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుంది. నిందితుడు ప్రవేశ్ శుక్లాను అరెస్టు చేయడంతోపాటు అతడి ఇంటిని ప్రభుత్వం కూల్చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, బాధితుడి కాళ్లు కడిగారు. గురువారం బాధితుడిని భోపాల్‌లోని తన నివాసానికి పిలిపించిన సిఎం చౌహాన్, స్వయంగా అతడి కాళ్లు కడిగారు. అనంతరం అతడిని పరామర్శించారు. ఇలాంటి చర్యలను సహించేది లేదన్నారు. 'ఘటనకు సంబంధించి విడియో నన్నెంతో బాధించింది. ఈ విషయమై క్షమాపణలు కోరుతున్నా. ప్రజలే నాకు దేవుడితో సమానం' అని అతనితో అన్నారు. ఈ తరహా దుశ్చర్యలను సహించేదే లేదని, రాష్ట్రంలోని ప్రతి పౌరుడి గౌరవం తన గౌరవమేనని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఇక్కడి సీధీ జిల్లాలో జరిగిన ఈ దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిందితుడిపై పోలీసులు జాతీయ భద్రతా చట్టం కింద కేసు నమోదు చేశారు. మరోవైపు ఈ ఘటనను ప్రతిపక్షాలు ఖండించాయి. నిందితుడికి బిజెపితో సంబంధం ఉందని, కాంగ్రెస్ ఆరోపించింది. ఈ దాడులు మానవతకు సిగ్గుచేటని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. బిజెపి విద్వేష సంస్కృతికి ఇది అద్దం పడుతోందన్నారు.



బాబూ జగజ్జీవన్‌రామ్ వర్ధంతి పురస్కరించుకుని గురువారం టిడిపి కేంద్ర కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు (అమరావతి-ప్రభాతవార్త ప్రతినిధి)

## ఎబివి విదేశయాత్రకు

# హైకోర్టు అనుమతి

**విజయవాడ, జూలై6, ప్రభాతవార్తప్రతినిధి:** ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు(ఎబివి)కు అర్జిత సెలవుపై విదేశాలకు వెళ్లేందుకు హైకోర్టు అనుమతి నిచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులకు విదేశాలకు వెళ్లాలంటే కచ్చితంగా ఆయా శాఖల ద్వారా ప్రభుత్వం నుంచి అనుమతిని తీసుకోవాల్సి ఉంది. పలు వివాదాల్లోను, కేసుల్లో ఉన్న ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావుకు విదేశాలకు అర్జిత సెలవుపై వెళ్లేందుకు ఆయన ప్రభుత్వ అనుమతిని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.

అయితే పలు అంశాలను కీలకంగా పరిగణిస్తూ ఎబి వెంకటశ్వరరావుకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇచ్చేందుకు ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి నిరాకరించారు. తన అభ్యర్ధనను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తిరస్కరించడంతో ఎబి వెంకటేశ్వరరావు హైకోర్టును ఆశ్రయించారు. తనకు ఉద్యోగి హక్కులకు అనుగుణంగా తనను విదేశాలకు అర్జిత సెలవులపై వెళ్లేందుకు అనుమతించాలని ఎబివి హైకోర్టును అభ్యర్ధించారు. ఈ ఫిర్యాదుపై వాదోపవాదాలు విన్న ఏపీ హైకోర్టు ఎబివి విదేశాలకు వెళ్లేందుకు అనుమతిని నిరాకరిస్తూ ఎపి ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాలను కొట్టివేసింది. ఆయనకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతినిచ్చింది.

# 'ముందస్తు' రాదు..

≫ యన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజలకు బాగా అందుతున్నాయన్నారు., అందుకే ప్రజలు కుడా తమపై సానుకూలరీతిలో ఉన్నారన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్లు రాకూడదని ఇప్పటికి చంద్రబాబు కుట్రలు చేస్తునే ఉన్నాడన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు.

## వారం - వర్జ్యం

**7-7-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
చవితి ఉ.08-00; త.పంచమి తె.05-33
శతభిషం తె.03-51
వర్జ్యం మ.12-12 ల 01-41
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు అంతంత మాత్రంగా ఉంటుంది. అధికారులను సందర్శిస్తారు.

**వృషభం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** ఆకస్మిక ధన లాభం. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కర్కాటకం:** విద్యార్థులకు విజయం. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

**సింహం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**కన్య:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఉద్యోగులకు ఉన్నతాధికారుల ప్రశంసలు.

**తుల:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**వృశ్చికం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలు. వృత్తి వ్యాపారులకు లాభాలుంటాయి.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మీనం:** ఆర్థికంగా బాగుంటుంది. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 14న చంద్రయాన్‌కు సిద్ధమవుతోన్న షార్

## ముచ్చటగా మూడోసారి షార్ నుంచి చంద్రయాన్ ప్రయోగం



**శ్రీహరికోట (తడ), జూలై 6 ప్రభాతవార్త:** ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో చంద్రునిపై ఉపగ్రహాలు పంపించడం ఎప్పటికప్పుడు కొత్తగా ఉంటుంది. ప్రస్తుతం చంద్రయాన్-3 కూడా అంతే. ఇతర దేశాలు చంద్రునిపై కాలుమోపి ఎన్నో పరిశోధనలు చేపట్టినప్పటికీ భారత్ ఈ చల్లని గ్రహంపై ఇంకా ఉపగ్రహాన్ని సాఫ్ట్‌గా దింపలేకపోతోంది. అయినప్పటికీ ప్రస్తుతం చంద్రయాన్-3పై అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాతో పాటు ప్రపంచంలోని ఇతర దేశాల అంతరిక్ష శాస్త్రవేత్తలు కూడా ఆసక్తి కనబరుస్తున్నారు. భారత్ ఇప్పటికి రెండుసార్లు ఈ దిశలో అవాంతరాలు ఎదుర్కొన్నప్పటికీ ప్రస్తుతం చంద్రయాన్-3లో ఉపయోగిస్తున్న ఉపకరణాలు అత్యంత శక్తివంతమైనవి. చంద్రుని కక్ష్య నుంచే భూమిపై పరిశోధనలు చేస్తే సామర్థ్యం కలిగి ఉన్నాయి. పైగా చంద్రుని దక్షిణ ధ్రువంపై ఇప్పటికి ఏ దేశమూ చేయని పరిశోధనల కోసం చంద్రయాన్-3ని ప్రయోగిస్తున్నారు.

**షార్‌లో కొనసాగుతున్న ఏర్పాట్లు**

శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో చంద్రయాన్-3 ప్రయోగం కోసం తుది ఏర్పాట్లు జోరందుకున్నాయి. భారత్‌కు ఇటీవల ఎంతో కలిసి వచ్చిన ఎల్‌వీఎం-3 రాకెట్‌ను చంద్రయాన్-3 ఉపగ్రహం ప్రయోగానికి ఉపయోగిస్తున్నారు. ఎల్‌వీఎం3-04 పేరుతో ఈ రాకెట్‌ను రూపొందించగా, 3900 కిలోల బరువైన చంద్రయాన్-3ని అలవోకగా చంద్రుని సమీపం వరకు మోసుకెళ్లే సామర్థ్యాన్ని ఈ భారీరాకెట్ కలిగి ఉంది. అంతా అనుకూలిస్తే ఈ నెల 14న మధ్యాహ్నం 2.35 గంటలకు శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ ప్రయోగం జరగనుండగా, 40 రోజుల అనంతరం ఆగస్టు 23న చంద్రునిపై ఉపగ్రహం లోని ల్యాండర్ సాఫ్ట్‌గా దిగాల్సి ఉంది. అది జరిగిన తర్వాత ల్యాండర్‌లో అమర్చిన రోవర్ 14 రోజుల పాటు చంద్రునిపై నిర్దేశించిన ప్రదేశంలో పరిశోధనలు జరిపి ప్రపంచ శాస్త్రవేత్తలకు సమాచారం అందిస్తుంది. శ్రీహరికోటలో ఎల్‌వీఎం3-04 రాకెట్ రెండవ వెహికల్ అసంబుల్ బిల్డింగ్ నుంచి గురువారం ఉంబ్లికల్ టవర్‌కు చేరుకుంది. ఇక ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఈ నెల 9న షార్‌కు రానున్నారు. అప్పటినుంచి ఆయన రాకెట్ ప్రయోగం దాకా ఇక్కడే ఉండి ప్రయోగ ఏర్పాట్లు పర్యవేక్షిస్తారు.

**21 దాకా లాంచ్ విండో**

మనకు, చంద్రునికి దగ్గరగా ఉండే రోజుల్లోనే చంద్రయాన్ ఉపగ్రహాన్ని ప్రయోగించాల్సి ఉంది. ఈ నెల 13 నుంచి 21వ తేదీ వరకు చంద్రుడు భూమికి దగ్గరగా వస్తాడు. దీనినే లాంచ్ విండో అంటారు. ఈ సమయాన్ని మనం ఉపయోగించుకొని చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తే అనుకున్న లక్ష్యానికి దాన్ని ప్రవేశపెట్టవచ్చు. అలా జరిగితే ఉపగ్రహంలోని ఇంధనం కూడా కలిసి వస్తుంది. ఈ లాంచ్ విండో కాలం వెళ్లిపోయిన తర్వాత మరో ఆరునెలల పాటు చంద్రయాన్ ఉపగ్రహ ప్రయోగం జరిపే అవకాశం లేదు. ఈ కారణంగా శాస్త్రవేత్తలు ఈ నెల 13, 19 తేదీల మధ్యనే షార్ నుంచి చంద్రయాన్-3ని ప్రయోగించాలని శ్రమిస్తున్నారు.



సిఎం జగన్ డైరీని ఆవిష్కరిస్తున్న ఆదిత్యనాథ్‌దాస్, దేవులపల్లి అమర్ తదితరులు

## 'ప్రతిదినం ప్రజాహితం' సిఎం డైరీ ఆవిష్కరణ

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న సిఎం జగన్‌పై సమగ్రంగా ఒక డైరీ తరహాలో పుస్తకాన్ని తీసుకుని రావడం అభినందనీయమని ఢిల్లీలో ఎపి భవన్ రెసిడెంట్ కమిషనర్ ఆదిత్యనాథ్‌దాస్ అన్నారు.ప్రజల కోసం పరిశ్రమించే సిఎం జగన్ దినచర్య,ఆయన కృషిని వివరించాలనే ప్రయత్నం మంచి పరిణామన్నారు. ఎపి జాతీయ మీడియా, అంతరాష్ట్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయం 'ప్రతి దినం ప్రజాహితం' వికాస-4వ సంవత్సరం పుస్తకాన్ని ఆయన గురువారం ఢిల్లీలో ఎపి భవన్ రెసిడెంట్ కమిషనర్ ఆదిత్యనాథ్‌దాస్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమ వివరాలను సమాచార పౌర సంబంధాల శాఖ మీడియాకు విడుదల చేసింది. పుస్తక ఆవిష్కరణ సందర్భంగా ఆదిత్యనాద్‌దాస్ మాట్లాడుతూ ఈ పుస్తకం ముఖ్యమంత్రి జగన్ రోజు వారి కార్యక్రమాలను వివరిస్తుందన్నారు. సిఎం జగన్ ఒక నిర్దిష్టమైన దిన చర్యను కలిగి ఉంటారన్నారు. తదనుగుణంగా రోజు వారి కార్యాచరణ రూపొందించుకుంటారన్నారు. ఆయన రోజు వారి అధికారిక కార్యక్రమాలను సేకరించి ఒక క్రమ పద్దతిలో సంకలనం చేసిన విధానం అద్భుతమన్నారు.

జాతీయ మీడియా సలహాదారు కార్యాలయం ఈ పుస్తకాన్ని చక్కగా రూపొందించిందన్నారు. జాతీయ మీడియా సలహాదారుడు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ తన కార్యాలయ రోజు వారి కార్యక్రమాలతో పాటు ముఖ్యమంత్రి దిన చర్యను కుడా అనుసరిస్తూ ఒక బాధ్యతగా తీసుకుని,గత నాలుగు సంవత్సరాలుగా ఈడైరీని రూపొందించడం జరుగుతుందన్నారు. డైరీ ముద్రణకు సహకరించిన సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పుస్తక రచయిత పాలెపు రాజశేఖర్‌ను అభినందించారు.జాతీయ మీడియా సలహాదారు కార్యాలయ మీడియా సమన్వయకర్త బిఎస్ రామకృష్ణ, ఏపీఆర్వో గురవయ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### హుండీ తరలింపులో

## అజాగ్రత్త

### మహాద్వారం గేట్‌వద్ద జారిపడిన హుండీ కానుకలు

**తిరుమల, జులై 6ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు విశ్వాసంతో సమర్పించే కానుకల హుండీని పరకామణికి తరలించే సమయంలో ఆలయం వెలుపల వమద్వారంగేట్ వద్ద క్రిందజారిపడింది. దీంతో హుండీలోని కానుకలు క్రిందపడ్డాయి.ఆలయంలోపల దేవదేవుని హుండీలో భక్తులు నిరంతరాయంగా కానుకలు సమర్పిస్తుంటారు. ఈ కానుకలు హుండీలో నిండుకుంటే వాటిని మార్చి నిండిన హుండీని లెక్కింపుకు పరకామణి భవనానికి తరలిస్తారు. ఆలయం వెలుపల పరకామణి ఉండటంతో ఆలయం వెలుపల వరకు హుండీలను శ్రీవారి సేవకులు, టిటిడి ఉద్యోగులు తీసుకువచ్చి లారీల్లో తరలిస్తారు. ఇలా ప్రతిరోజూ ఎంతో భక్తివిశ్వాసాలతో జరిగే ప్రక్రియ. గురువారం ఉదయం ఇలాతరలిస్తున్న సమయంలో లారీలో ఎక్కించేముందు మహద్వారం గేట్ వద్ద ఓ హుండీ జారి అందులోని కానుకలు క్రిందపడ్డాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది, భక్తులు కానుకలను హుండీలో వేశారు.

## నేడు డయల్ యువర్ ఇఒ రద్దు

**తిరుమల, జులై 6, ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులు తమ సూచనలుసలహాలతోబాటు ఎదురయ్యే సమస్యలను నేరుగా టిటిడి ఇఒ దృష్టికి తీసుకువచ్చేందుకు నిర్వహించే "డయల్ యువర్ ఇఒ"(నేడు)శుక్రవారం రద్దుచేసినట్లు టిటిడి తెలిపింది. పరిపాలన కారణాలతో ఈ కార్యక్రమం వాయిదా వేసినట్లు వెల్లడించింది. సాధారణంగా దేశవిదేశాల నుండి తిరుమలకు వచ్చిన భక్తులు ఇక్కడ సౌకర్యాలు, సమస్యలపై సూచనలు ,సలహాలతోబాటు ఫిర్యాదు చేయడానికి వీలుగా ప్రతినెలా మొదటి శుక్రవారం నిర్వహించే "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమం తిరుమలలో జరుగుతుంది.

ఆయా తేదీల్లో ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో ఏర్పాటు చేసిన 0877--2263261 నంబర్‌కు భక్తులు ఫోన్‌చేసి నేరుగా ఇఒ ఏవి ధర్మారెడ్డికి తమ సమస్యలు తెలియజేసే అవకాశం ఉంది. అయితే నేటి కార్యక్రమం వాయిదా వేసినట్లు తెలిపింది.

# గురుదక్షిణామూర్తికి ప్రత్యేక అలంకరణలు

## పారవశ్యంలో భక్తులు



**శ్రీకాళహస్తి,జూలై 6 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్య పూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు.ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేషపూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రధానార్చకులు కరుణా కర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్యా ప్రపంచాన్ని మరచి పోతారు.

శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు.

అనంతరం పాలు,పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్ర మాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ సతీష్ మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, ఎపిఆర్ఓ వెంకటస్వామి, నాగభూషణం నాయక్ స్థానిక భక్తులువిశేష సంఖ్య హాజరైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

## వినాయకునికి సంకటహార చతుర్థశి హోమాలు

**శ్రీకాళహస్తి,జూలై 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అడుగుపెడితే ముక్కోటి దేవతలను ఒక్కసారిగా దర్శించుకున్నంత భావం కల్గుతుంది. ఆలయంయంలో అడుగుపెట్టినప్పటి నుంచి ఏదో తెలియని తన్మయత్వం చోటు చేసుకుంటుంది. అంతేకాక ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి ప్రత్యేక పూజలు జరపటంతో భక్తుల కోలా హలం కనబడుతుంది.ఈ నేపధ్యంలో నెలకొక మారు నిర్వహించే పూజా కార్యక్రమాలకుకూడా ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంటుంది. ఈ నేపధ్యంలో బుధవారం సంకటహార చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద పూజలు,హోమాలు నిర్వహించారు.ఈ హోమాల్లో భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. వినాయకునికి పూజలు, హోమాలు, భక్తులకు వరాలు అవకాశం కల్గింది.

**వినాయకునికి హోమాలు:భక్తుల సంబరాలు:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి వేసవి సెలవుల సందర్భంగా భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది. ఈ నేపధ్యంలో బుధవారం సంకటహార చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమాన్వితమైనది. ఈ ఆలయం మోక్షగోపురానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం ఉంది.

**సంకట హార చతుర్దశి పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయం ముక్కంటీ దేవతలకు నిలయంగా ఉంది. ఈ నేపధ్యంలో అంజంజి వినాయక ఆలయం ఎంతో ప్రసిద్ధ మైనది. బుధవారం 'సంకట హార చతుర్థశి సందర్భంగా ' ప్రత్యేక హోమాలు, అభిషేకాలు ఏర్పాటు చేసారు. గతంలో ఇక్కడి ఆలయ మహిమ కొంత మందికి మాత్రమే తెలిసేది. అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత 'అంజంజి వినాయక ఆలయం వద్ద సంకటహార చతుర్థశి' సందర్భంగా నిర్వహించేపూజలను 'సేవగా ' అమలుచేసారు. దాంతో ఎందరో భక్తులకు ఇక్కడ సంకటహార చతుర్థశి సందర్భంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించుకునే అవకాశం లభించింది.ఈ నేపధ్యంలో మంగళవారం సంకట హార చతుర్థశి సందర్భంగా ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్య అతిధిగా పాల్గొనగా శాస్త్రోక్తంగా కలశ స్థాపన కార్యక్రమాలను ఆలయానికి చెందిన పూజారి ఎస్ ఎం కె శ్రీనివాసులు గురుకుల్ సారధ్యంలో శాస్త్రోక్తంగా కలశ స్థాపన గావించారు. తరువాత వందలాది లీటర్ల పాలతో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. అలాగే హోమగుండం ఏర్పాటు చేసి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా హోమాలు నిర్వహించారు.ఈ ఆర్జిత సేవలో పట్టణ వాసులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. తరువాత పూర్ణాహుతి జరిపించారు.

### నందిగామ శివారుల్లో క్రికెటర్ ధోనీ

## 77 అడుగుల భారీ కటౌట్



**విజయవాడ,జూలై 6,ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ క్రికెట్ క్రీడాకారుల సత్తాను అంతర్జాతీయ స్థాయిలో చూపించిన ఇండియన్ టీమ్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన 44వ జన్మదినం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ శివారు అంబారుపేట గ్రామంలో 67వ జాతీయ రహదారి పక్కగా 7 అడుగుల ధోనీ భారీ కటౌట్‌ను ఏర్పాటు చేసారు. ఆయనప తమ అభిమానాన్ని వారు చాటుకున్నారు. నందిగామ ప్రాంతంలో క్రికెట్ ఆట పట్ల మక్కువ కలిగిన వారు ఎక్కువ ఉన్నవారు అధికం.ఈ ప్రాంతం నుంచి అండర్19 జాతీయ స్థాయి జట్టులో క్రికెట్ క్రీడాకారులుగా రాణిస్తున్నవారున్నారు,విదేశాల్లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్నవారున్నారు.వారిలో అత్యధికులు ధోనికి అభిమానులుగా ఉన్నారు. ఈ క్రమంలో పట్టణ శివారు గ్రామం అంబారుపేటలోని ధోనీ అభిమానులు తమకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఆయన జన్మదినాన్ని ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నారు.గత ఏడాది ఆయన భారీ కటౌట్‌ను జాతీయ రహదారిపై ఏర్పాటు చేసారు.ఈ ఏడాది 100 అడుగుల ధోని కటౌట్‌ను ఏర్పాటు చేయాలనుకున్నారు.అయితే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని 77 అడుగులకే కటౌట్ ఎత్తును పరిమితం చేసారు.ఈ భారీ కటౌట్ పాదచారులు, వాహానాల ప్రయాణికులు,చోదకులను విశేషంగా ఆకట్టుకుంది.

## రూ.14లక్షల విలువైన వాహానం విరాళం



**తిరుమల,జులై 6ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి ఓ దాత 14లక్షలు రూపాయలు విలువైన వాహనాన్ని విరాళంగా ఇచ్చారు. బెంగుళూరుకు చెందిన కోదండరెడ్డి గురువారం ఉదయం ఫోర్స్ ట్రావెలర్ వాహానాన్ని తిరుమలకు తీసుకువచ్చారు. ఆలయం ముందు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వాహనం తాళాలను,డాక్యుమెంట్స్‌ను దాత టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అప్పగించారు. ఈకార్యక్రమంలో తిరుమల డిఇ జానకిరామిరెడ్డి, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి శాస్త్రి ఉన్నారు.

# వైఎస్సార్సీ నాలుగేళ్ల పాలనలో ప్రజలకు నరకం

### అన్నపూర్ణ వంటి ఆంధ్రప్రదేశ్ నేడు 'అన్నమో రామచంద్రా' అంటోంది..

### రైతుల కన్నీళ్లు తుడవటానికి సిఎం, మంత్రులకు తీరికలేదు

### మీడియా సమావేశంలో పల్నాడు టిడిపి సీనియర్ నేత 'యరపతినేని'



గురువారం మీడియాతో మాట్లాడుతున్న టిడిపి సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు

**అమరావతి, జూలై6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్సీ నాలుగేళ్ల అధికారంలో ప్రజలు నరకం అనుభవిస్తున్నారని పల్నాడు టిడిపి సీనియర్, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు అన్నారు. పరిపాలన చేతగాని ఆర్థికనేరస్థుడి చేతిలో రాష్ట్రం విలవిల్లాడుతోందని అన్నారు. అన్నపూర్ణ వంటి ఆంధ్రప్రదేశ్ నేడు అన్నమో రామచంద్రా అనే దుస్థితికి తీసుకొచ్చిన ఘనత సిఎం జగన్‌దే అని అన్నారు. గురువారం టిడిపి జాతీయ పార్టీ కార్యాలయంలో యరపతినేని మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యంగా రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారిందన్నారు. వారి వేదన, రోదనను వినేనాధుడు లేకుండా పోయాడన్నారు.. పంట నష్టపోయిన రైతుల వద్ద వెళ్లి ఎంత పంటనష్టం జరిగింది? ఎంత పెట్టుబడి పెట్టారనే వివరాలు అధికారులు కానీ, ప్రభుత్వ ప్రతినిధులు గానీ సేకరించలేదని అన్నారు. రైతుల వెన్నుతట్టి, వారి కన్నీళ్లు తుడవటానికి సిఎం, మంత్రులకు తీరికలేకుండా పోయిందన్నారు. టిడిపి ప్రభుత్వంలో రైతులకు విత్తనాలు నుంచి సబ్సిడీ రుణాలు, ఎరువులు, సూక్ష్మపోషకాలు, యంత్ర పరికరాలు అందించామని అన్నారు. సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ, పంట బీమాసాయం, పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించామని చెప్పారు. వైఎస్సార్సీ పాలనలో దళిత, బడుగు, బలహీనవర్గాలు, మైనారిటీలపై దాడులు, వేధింపులు నిత్యకృత్యం అయ్యాయని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో భూమి కొనుగోలు పథకం కింద భూమిలేని దళిత కుటుంబానికి 3ఎకరాల భూమి ఇచ్చిందని, ఈ పథకాన్ని జగన్ సిఎం అయ్యాక రద్దుచేశారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లిచారని ఆరోపించారు. అన్నిరోగాలకు నవరత్నాలే మందని, ప్రజల జీవితాలను రోడ్డునపడేశారని అన్నారు. జగన్ గొప్పగా చెప్పిన నవరత్నాలు ఒక్కొక్కటిగా ఇపుడు నేలరాలుతున్నాయని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువులను జగన్‌రెడ్డి మద్యం దుకాణాల వద్ద కాపాలా పెట్టారన్నారు.. 'నాడు-నేడు' పేరుతో వారిపై పనిభారం పెంచి, వారి మరణాలకు ప్రభుత్వం కారణమవుతోందని అన్నారు. జగన్‌కు విద్యనేర్పిన మహానుభావుడు ఎవరా అని ఆలోచిస్తున్నామని, జగన్ ఇలా ఉన్మాదిలా తయారవుతాడని ఆయన కూడ ఊహించి ఉండరని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక, ప్రభుత్వ నోటిఫికేషన్లు లేక రాష్ట్ర భవిష్యత్‌కు ఆశాకిరణాలుగా నిలవాల్సిన యువత పెడదారిపడుతోందని అన్నారు. జగన్ పాలనలో పల్నాడులో జరిగిన దారుణాలు, రాయలసీమలో కూడ జరిగి ఉండవని అన్నారు. పట్టపగలే హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొమ్మీలు జరగుతున్నా సిఎం స్పందించరని అన్నారు.

పల్నాడులోని స్థానిక ఎమ్మెల్యే అక్రమ మద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలు తీస్తున్నాడని ప్రశ్నించినందుకు గురజాల నియోజకవర్గంలో దోమతోటి విక్రమ్‌ను హతమార్చారని అన్నారు.. దళితుల రక్షణకోసం తీసుకొచ్చిన అట్రాసిటీ చట్టాన్ని వారిపైనే వినియోగిస్తూ, వారిని హింసిస్తున్నారని అన్నారు. ఒకరిని హతమార్చి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన వైఎస్సార్సీ ఎమ్మెల్సీ జైలు నుంచి వచ్చేటపుడు ఘనస్వాగతాలు పలికారని అన్నారు. కాగా మహిళలపై జరిగే దాడులకు లక్కేలేకుండా పోయిందని అన్నారు. జరిగే దారుణాల వెనుక అధికార పార్టీ నేతులు, కార్యకర్తలున్నా సిఎంలో చలనం ఉండదని అన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యానికి 60 నుంచి 70వేల మంది చనిపోయారని, దాదాపు 2 లక్షల మంది కాళ్లు చేతులు చచ్చుబడి మంచాలకు పరిమితం అయ్యారని అన్నారు. ఎపి పోలీసులను అవమానించిన జగన్‌రెడ్డి కోసం రాష్ట్ర పోలీసు శాఖ ఎందుకు పనిచేస్తోందని ప్రశ్నించారు.

తన అవసరం, స్వార్థం కోసం జగన్‌రెడ్డి ఎవరినైనా బలిచేస్తారని, ఆయన నవ్వు వెనుక ఉండే విషాన్ని, దుర్మార్గపు ఆలోచలను అధికారులు గ్రహించాలని కోరారు. రాష్ట్రంలో జరిగిన దారుణాలపై పోలీసుశాఖ కూడ చోద్యం చూడటం బాధాకరమని అన్నారు. సిఎం తాజాగా ఢిల్లీకి వెళ్లి ముందస్తు ఎన్నికలకు వెళతామని చెప్పడానికి కారణం ప్రజల్లో తన పరువు పోయిందనే అన్నారు. ఎన్నికలు ఎపుడు జరిగినా జగన్‌రెడ్డి ఇంటికెళ్లటం ఖాయమని, ఇంట్లోకి వెళ్లేవారి గురించి ఆలోచించాలిగానీ, ఇంటి నుంచి బయటకు వెళ్లేవారి గురించి కాదన్నారు. ఏస్థాయి అధికారులైనా సైకో సిఎంను నమ్మి, నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తూ తగినమూల్యం చెల్లించుకుంటారని అన్నారు. అప్పుల ఊబినుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించటం కోసం ప్రజలంతా చంద్రబాబుతో కలిసి నడవాల్సిన సమయం వచ్చిందన్నారు.

### అణగారినవర్గాలను వృద్ధిలోకి

## తీసుకొచ్చిన మహనీయుడు

### టిడిపి కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ వర్ధంతి సభలో నేతల నివాళి



గురువారం టిడిపి కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, రాజకీయాలంటే అణగారినవర్గాలను వృద్ధిలోకి తీసుకురావటమేనని నమ్మి, ఆచరణలో చేసి చూపించిన మహనీయుడు జగజ్జీవన్‌రామ్ అని టిడిపి నేతలు నివాళులర్పించారు అంబేద్కర్, జగ్జీవన్‌రామ్‌ల బాటలోనే చంద్రబాబునాయుడు శ్రమిస్తున్నారని అన్నారు.. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్లరామయ్య, ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి, మాజీ మంత్రులు ఆలపాటి, ప్రత్తిపాటి, మాజీ ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, చిరంజీవులు, శ్రీరామ్ తాతయ్య, మాజీ ఎమ్మెల్సీ జగదీశ్, పార్టీ సీనియర్ నేతలు బేబీ నాయన, ఏవీ రమణ, బొద్దులూరి వెంకటేశ్వరరావు, కోడూరి అఖిల్, పరుచూరి కృష్ణ, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర తదితరులున్నారు. ఈసందర్భంగా టిడిపి ఎమ్మెల్యేడోలా బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ, మహనీయుల అడుగుజాడల్లో తెలుగుదేశం పార్టీ దళిత, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తీవ్రమైన కృషిచేస్తోందని అన్నారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, బలహీనవర్గాల ఆశాజ్యోతి వర్ధంతిని జరుపుకుంటున్న తరుణంలో ఆయన చేసిన సేవలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, ఇతర వర్గాలతో సమానంగా దళితులకు స్వేచ్ఛ, గౌరవం కల్పించేందుకు జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ, రాజకీయాలంటే అన్నివర్గాలకు సమాన న్యాయం చేయటమేనని నమ్మి, ఆచరణలో చూపించిన గొప్పవ్యక్తి జగజ్జీవన్‌రామ్ అని చెబుతూ, టిడిపి ఎస్సీవర్గంలోని మాదిగల కోసం ప్రత్యేక రిజర్వేషన్లు తీసుకొచ్చిందన్నారు.

వార్త

ఎలా పొందాలో తెలుసుకుంటే, అనంతమైన శక్తి మనిషికి అందుబాటులో ఉంది.

-ఆడమ్స్ బెక్

# దేవుళ్లకీ 'శఠగోపాలు'

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు వేలాది కోట్లరూపాయల ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు కూడా నోచుకోలేక, కనీసం దీపంపెట్టే దిక్కులేక కళా విహీనంగా ఎన్నో దేవాలయాలు మిగిలిపోతున్నాయి. జీర్ణావస్థకు చేరుకుంటున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవున్ని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్టసంప్రదాయం ఆరంభమైనప్పటి నుంచి దేవాదాయ వ్యవస్థ పతనం ప్రారంభమైందని చెప్పొచ్చు. పవిత్రమైన హిందూదేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోతున్న కొద్దీ దేవుళ్లకు, భక్తులకు కష్టాలు పెరిగిపోతున్నాయి.ఎన్నోసార్లు ఈ విషయంలో హిందూ ధర్మాచార్యులు, పీఠాధిపతులు ఆందోళన వ్యక్తం చేశారు. దేవాలయాల్లో వచ్చే ఆదాయం దైవప్రచారానికి, ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేశారు. దేవాలయాల ఆస్తులు కాపాడేందుకు ఒక ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని కూడా అభిప్రాయపడ్డారు. ఎందరో భక్తులు, మరెందరో పాలకులు దేవాలయాల ఆస్తులను కాపాడడంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీలిచ్చారు.వాగ్దానాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ దేవుళ్ల మంత్రి దేవాలయాల ఆస్తులను కాపాడేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోబోతున్నట్లు మంగళవారం ప్రకటించారు. దేవుళ్ల ఆస్తులను అక్రమించేవారికి దుర్వినియోగపరిచేవారిని వదిలిపెట్టమని క్రిమినల్ చర్యలకు కూడా వెనుకాడమని హెచ్చరించారు. గతంలో కూడా ఎందరో మంత్రులు, ముఖ్యమంత్రులు సైతం హెచ్చరికలు జారీ చేసిన సందర్భాలున్నాయి. కానీ ఎవరు ఎంత అరిచిగీ పెట్టినా, ఎన్ని హెచ్చరికలు చేసినా నివారించలేకపోతున్నారు. ఒర్లిఒర్లి వారుపోతారు వండకతిని వీరుపోతారన్నట్లుగా ఉంది పరిస్థితి. గతంలో ఎన్నో విదేశీ దాడులను ఎదుర్కొని, మరెన్నో ఆటుపోట్లను తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీలను నివారించలేకపోతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ముప్పైఆరువేలకుపైగా దేవాలయాలున్నట్లు అందులో పదిశాతం దేవుళ్ల నిత్యపూజలు అందుకోలేకపోతున్నారని చెప్పొచ్చు. ఆస్తులను ఆక్రమించడమే కాదు వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన అపూర్వ శిల్పఖండాలున్న దేవాలయ ప్రాంగణాల్లో ఉన్న విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిగిపోతున్నాయి. ఈముఠాలు అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడినా అంతంత మాత్రంగానే చర్యలు తీసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా దేవుళ్లను, దేవుళ్ల ఆస్తులను పరిరక్షించాల్సిన దేవాదాయశాఖ కానీ, పాలకులు కానీ శ్రద్ధతీసుకోవడం లేదేమోననిపిస్తున్నది. రెండు తెలుగురాష్ట్రాల్లో వాస్తవంగా దేవాదాయ భూములు ఎన్ని? ఎవరి ఆధీనంలో ఉన్నాయి?వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితర వివరాలు దేవాదాయ శాఖవద్ద స్పష్టంగా లేవనిచెప్పొచ్చు. తెలిసినా బయట పెట్టరు. తెప్పిస్తున్నాం, పరిశీలిస్తున్నాం అంటూ నెలలు, సంవత్సరాలుకాలం గడుపుతున్నారే తప్ప అసలు లెక్క తేల్చడం లేదు. గతంలో ఈ భూముల రికార్డులు ఎంతో పకడ్బందీగా నిర్వహించేవారు. వాటిపై వస్తున్న ఆదాయమెంత? ఎంత ఖర్చుపెడుతున్నారు? తదితర వివరాలన్నీ రికార్డుల్లో నమోదు చేయడమేకాదు జమాబందిరూపంలో తనిఖీలు కూడా చేసేవారు.ఇప్పుడు రికార్డులు రాస్తున్నారే మోకానీ అవి ఏమేరకు వాస్తవమో అనేది ప్రశ్నార్థకమే. వందలాది ఎకరాల భూములు ఉన్న దేవుళ్లకు నిత్యపూజలు జరగడంలేదంటే ఏమనుకోవాలి? ఏదో నామమాత్రపు కౌలు ఇచ్చే సంప్రదాయం నేటికీ కొనసాగుతున్నదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.ఇటీవల కాలంలో ఇటు తెలంగాణలో కానీ,అటు ఆంధ్రప్రదేశ్‌లో కానీ భూముల విలువ ఎంత పెరిగాయో అందరికి తెలుసు. వాస్తవంగా ఈ భూముల రికార్డులకు సంబంధించి నిజాం కాలం నుంచి ఒక నిర్దిష్టపద్ధతిలో నమోదుచేసేవారు. తెలంగాణ రెగ్యులేషన్స్ కింద 1349 ఫస్లీ నుంచి తెలంగాణలోని మొత్తం దేవాలయ భూముల రికార్డులు, వాటిపై వస్తున్న ఆదాయం,తదితర అంశాలను నమోదు చేసేవారు. ఆదాయ, ఖర్చులకు సంబంధించి కూడా ఆర్డీఓఅధికారితో జమాబంది పేరుతో పరిశీలించే వారు. ఏమాత్రం దేవుడిసొమ్ము భోంచేసినట్లు తేలినా శిక్షలు తీవ్రంగాఉండేవి. అప్పట్లో ఆంధ్రప్రదేశ్‌లో మద్రాసుయాక్టు అమలులోఉండేది. ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం పాతచట్టాన్నే అమలుచేశారు. 1966లో 17/66 చట్టంద్వారా తెలంగాణ, ఆంధ్ర దేవాలయశాఖలను కలిపివేశారు.కానీ రానురాను దేవుళ్ల భూములు అన్యాక్రాంతం కావడం ఆక్రమణలు పెరిగిపోయాయి. దీనికితోడు సంక్షేమం పేరుతో వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇష్టానుసారంగా దేవుళ్లభూములను కేటాయించడంతో పరిస్థితి అదుపుతప్పింది.ఇక భక్తులు సమర్పించుకునే కోట్లాది రూపాయల కానుకలు పక్కదారిపడుతున్నాయి. దేవుళ్ల హుండీలకు కన్నాలు వేస్తున్నారు. ఇప్పటికైనా దేవుళ్ల ఆస్తులను కాపాడే విషయంలో పాలకులు శ్రద్ధ చూపాలి.దేవాలయాలకు సంబంధించి ఎక్కడెక్కడ భూములున్నాయి?వాటిపై వస్తున్న ఆదాయమెంత? ఆక్రమణలకు గురైనవి ఎన్ని? తదితర వివరాలను బయటకు తీసి చర్యలు తీసుకోగలిగితే దేవుళ్లకు ఎంతోసేవ చేసినవారవుతారు. అలాగే సేవాధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. దేవాలయాల ఆస్తులను పరిరక్షించేఉద్యమంలో భాగస్వాములు అవుతారన్న విశ్వాసం ఉన్నవారినే ధర్మకర్తలుగా నియమిస్తే కొంతవరకైనా ఈ ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది.

సర్వశక్తి నీలో నిగూఢమై ఉంది. నీవు ఏదైనా చేయగలవు. అన్నీ చేయగలవు.



స్వామి వివేకానంద

మానవుడు పక్షిలా ఎగరడం, చేపలా ఈదడం నేర్చుకున్నాడు కాని, మనిషిగా భూమి మీద బతకడం నేర్చుకోలేదు.



బెర్ట్రాండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### విలువ లేని నోటా

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరికీ ఓటు వేయడం ఓటరుకు ఇష్టం లేకపోయిన సందర్భంలో నోటా ఐచ్ఛికాన్ని అతనుఎంపిక చేసుకోవచ్చు అని కేంద్రఎన్నికల సంఘం 2013లో నోటాను ప్రవేశపెట్టింది.ఇటీవల జరుగుతున్న ఎన్నికల్లో భారీగా నోటాకు ఓట్లు పడుతున్నాయి. కొంతమంది పార్టీ అభ్యర్థులకంటే నోటాకే ఎక్కువఓట్లు పడుతున్నాయి. నోటాకు ఎక్కువగా ఓటు పోలైనప్పటికీ వాటితో సంబంధం లేకుండా అభ్యర్థులకు వచ్చిన ఓట్లలో ఎవరికి ఎక్కువ వస్తే వారినే విజేతగా ప్రకటిస్తామని ఎన్నికలసంఘం పేర్కొంది.దీనివల్ల నోటా ఐచ్ఛికాన్ని ఎంచుకున్న ఓటర్ల ఓట్లు శూన్యం అవు తాయి. దీని ద్వారా ఎన్నికల ఫలితాల్లో, వ్యవస్థల్లో మార్పేమిరాదు. కాబట్టి ఎన్నికల సంఘం సంస్కరణలు చేపట్టి అభ్యర్థులకంటే నోటాకే ఎక్కువ ఓట్లు వస్తే ఆ అభ్యర్థుల ఎన్నికను రద్దు చేసి కనీసం ఐదు నుంచి పది సంవత్సరాలు వరకైనా ఎన్నికల్లో పోటీ చేయకుండా నిలువరించాలి.

-సోమేష్, సోగనూర్, కర్నూల్‌జిల్లా

### పెరుగుతున్న అవినీతి

బిజెపి జాతీయ నాయకులు ఆంధ్రప్రదేశ్‌కి వెళ్లి జగన్ పాలనఅంతా అవినీతిమయంఅంటారు.తెలంగాణకు వచ్చి కెసిఆర్ పాలనను అదే మాట అంటారు. ఇంతటి అవినీతి ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రంలోను లేదని అంటారు. మరో ప్రతిపక్ష పార్టీపాలిత రాష్ట్రానికి వెళ్లినా అంతే. ఎన్నికలు జరిగే ముందు వారి నోటి నుంచి వచ్చే మాట ఇదే. అయితే నిన్నమొన్నటివరకు వారి పాలనలో ఉన్న కర్ణాటకలో బహిరంగంగా అవినీతి కార్యకలాపాలు జరిగాయి. బొమ్మై ప్రభుత్వం 40 శాతం కమిషన్ల ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంది. ఈ కారణంతోనే ఆ రాష్ట్రంలో బిజెపి అధికారాన్ని కోల్పోయింది. ఇక మూడు దశాబ్దాలకు పైగా అధికారంలో ఉన్న గుజరాత్‌లో చాపకింద నీరులా అవినీతి జరుగుతోంది.వీటిగురించి మాత్రం మాట్లాడరు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### అర్హులకు పింఛన్ అందించాలి

చాలామందికి అర్హత ఉన్నప్పటికీ కొత్తగా పింఛన్‌లు మంజూరు కావడంలేదు. ప్రభుత్వ యంత్రాంగంనూతన పింఛన్‌ల కొరకు నిధులు విడుదల చేయాలి. అర్హత కలిగిన పింఛన్‌దారులు ఎలాంటి షరతులు లేకుండా పింఛన్‌లు మంజూరు చేయాలి. నూతనంగా పింఛన్‌లు మంజూరు చేస్తే చాలామంది. ఏ ఆధారం లేనివారికి ఆర్థిక చేయూత అవుతుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### భగ్గుమంటున్న టమోట

ఎవ్వరూ ఊహించనిరీతిలో ఈ మధ్యకాలంలో ఉల్లిని తలదన్నే రీతిలోటమోటాధరలు ఒక్కసారిగా ఆకాశాన్నిఅంటాయి. దాంతో సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం భగ్గుమంటున్న టమోట ధరను చూసి బేంబేలు ఎత్తిపోతున్నారు. ముఖ్యంగా ఈ టమోట ధరలు కనీవిని ఎరుగని రీతిలో గతంలో ఎన్నడూలేని విధంగా కిలో టమోట ధర ఏకంగా 160 రూపాయలకు చేరుకొని దేశవ్యాప్తంగా ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది అనే మాట సత్యదూరం కాదు. అదే విధంగా మనం తినే ఆహారంలోకి ఏ కూర వండుకోవాలన్నా టమోట అన్నది అత్యంత అవశ్యకం. దీంతోతప్పనిసరి పరిస్థితుల్లో కొంతమంది సామాన్య ప్రజానీకం టమోటను ఏ పావుకిలోనో అరకిలోనో కొంటూ ఎలాగోలా సర్దుపాటు చేసుకొనే ధోరణిలో ముందుకు వెళుతున్నారు. మరి కొంత మంది ఏమో ఈ టమోట ధర ధాటికి తట్టుకోలేక టమోటను వాడటం సైతం మానివేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అంతేకాదు ఒక్క టమోట ధరనే కాదు బజారులో దొరికే అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ఇలాగే అసాధారణ రీతిలో పెరిగిపోయి ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులపాలు చేస్తున్నాయి.

-బి.మధుసూదన్‌రెడ్డి, నంద్యాలజిల్లా

### వన్యప్రాణులను కాపాడాలి

వన్యప్రాణులు ప్రకృతి సంపదలో ఒకభాగం. వన్యప్రాణులు అనగా వన్యప్రాణులను మాత్రమే కాకుండా పక్షులు, కీటకాలు మొక్కలు, సూక్ష్మజీవులతోసహా అన్ని పెంపుడు జంతువులను కూడా కలిగి ఉంటుంది. ఈ భూమిపై ఆరోగ్యకరమైన పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి అన్ని జీవరాశులను మానవుల వలె ముఖ్యమైనదిగా పరిగణించాలి. కాబట్టి వన్యప్రాణులను కాపాడుకోవాలి. ఈ భూమిపై ఉన్న ప్రతి జీవికి పర్యావరణ వ్యవస్థలో పాత్ర ఉంది.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

### ఖాళీల భర్తీ మాటేమిటి?

గత నాలుగు సంవత్సరాలలో ఒక్కఉపాధ్యాయుని కూడా నియమించలేదు. అలాగే అనేక ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపకులను నియమించలేదు. సరైన బోధనలేక పేద విద్యార్థులు మధ్యలోనే బడి మానేస్తున్నారు. వారికిచ్చే పుస్తకాలు సకాలంలో అందవు. ఉన్న ఉపాధ్యాయులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. అనేక పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవు. మంచినీటి సౌకర్యం లేని పరిస్థితి. పేదలకు అందుబాటులో ఉన్న అనేక బడులు అర్థాంతరంగా మూసివేశారు.

-జి.రామకృష్ణ, ఏలూరుజిల్లా

# ప్రభుత్వ ఆదాయ వనరు, ప్రజారోగ్యం చేజారు

ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలిలో మద్యం తాగడం బాగా అధికమవుతుంది. ఎంతగా అంటే అది అన్‌లిమిటెడ్‌గా, అన్‌స్లాపబుల్‌గా, తీవ్రంగా, భయానకంగా ఉంది. ముఖ్యంగా పిల్లలు, స్త్రీలలోను తాగేవారి సంఖ్య ఎక్కువైపోతుంది. దీనివల్ల ఎలాంటి ప్రయోజనం లేదని తెలిసి కూడా తాగాలనే కంటిసాకులతో ప్రజలు తమ ఆరోగ్యాన్ని నష్టపరుచుకుంటున్నారు. ఎక్కువ, తక్కువ అనే తేడా లేకుండా తాగే వారిలో రోగనిరోధక శక్తి బాగా తగ్గుతుంది. బిపి పెరుగుతుంది. షుగర్, గుండె సమ స్యలు, కడుపులో అల్సర్లు, ఇన్ఫెక్షన్లు, న్యూమోనియా, మెదడు, కాలేయానికి సంబంధించిన సమస్యలు ఏర్పడతాయి. దీనికి బాని సగా మారిన కొంత మందిలో ఆ మత్తులో హింసాప్రవృత్తి పెరిగి పోతుంది. నేడు సమాజంలో జరిగే హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దుర్మార్గాలు, వాహన ప్రమాదాలు తదితర ఘటనలకు ప్రధాన కారణం మద్యం తాగడం వల్లనేనని ఎన్నో నివేదికలు తెలిపినాయి.



మేకిరి దామోదర్

మనిషి ప్రశాంత జీవనాన్ని చెడగొట్టి అనర్థాలకు, అనారోగ్యానికి గురిచేసే మద్యపాన వ్యసనాన్ని తక్షణమే నియంత్రించుకుంటూ పూర్తిగా మానివేయాలని దుర్భర పరిస్థితులు హెచ్చరిస్తున్నాయి. సామాజిక బాధ్యతతో ప్రభుత్వాలు కూడా వెనువెంటనే నిషేధించాల్సి ఉంది. తాత్కాలికంగానో, సరదాల పేరుతో మద్యపాన వ్యసనానికి బానిసై కుటుంబ బాధ్యతలను, బంధాలను సామాజిక బాధ్యతలను విస్మరించి వయో(లింగ) బేధాలు మరిచి చిత్తుగా తాగేస్తూ ఇల్లును, ఒల్లును గుల్ల చేసుకుని అనారోగ్యం పాలవుతున్నారు. మనసును, నాలుకను అదుపు చేసుకొనలేని స్థితిలో మద్యానికి బానిసగా మారి పోతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది.మద్యం అమ్మకాలపై ప్రభుత్వ నివేదికలే ప్రస్తుత దుర్భర పరిస్థితిని రూఢీ చేస్తున్నాయి. గుడి, బడి అనే తేడా లేకుండా ఇలా అడుగడుగునా ఎక్కడపడితే అక్కడ మద్యం షాపులు దర్శనమిస్తున్న వాస్తవాన్ని కాదనగలమా! వ్యక్తులు, వ్యవస్థలు మద్యం వినియోగం(వ్యాపారం) జోరుపెంచుకుంటూ ఆ ఆదాయంతోనే నేడు ప్రభుత్వాలు నడుస్తున్నాయంటే పరిస్థితి ఎంతగా దిగజారిపోయిందో అర్థమవుతుంది. ఇలా తప్పుల మీద తప్పులు చేస్తూ అబ్బే తప్పు చేశామని చింతిస్తూ, తిరిగి మళ్లీ అదే తప్పులు చేస్తుంటే దానిని పశ్చాత్తాపమంటారా! ఆ పశ్చాత్తాపానికి విలువేముంది. ప్రజారోగ్యానికి పట్టం కట్టాల్సిన ప్రభుత్వాలు, వ్యక్తుల తొందరపాటు నిర్ణయాలు, చర్యల మూలంగా రేపటి సమాజం ఎన్నో అనర్థాలు, మానసిక బలహీనతలతో రోగగ్రస్తంగా మారబోతుందని గమనించండి. ఆ సమాజం ముందు నేటి వ్యక్తులు, వ్యవస్థలు దోషులుగా నిలబడాల్సి వస్తుంది. ప్రభుత్వాలు, మనుషులు సమష్టిగా ఈ మద్యం వల్ల జరిగే అనర్థాలు, నష్టాల నుండి చైతన్యవంతులై అవగాహన పెంచుకుంటూ క్రమేణా నియంత్రిస్తూ, నిషేధించే విధానాలు రావాలి. ఈ ప్రశ్న అడిగేవారు లేరు. ఎందుకంటే క్రమక్రమంగా అందరినీ ఈ ఊబి (మద్యం వ్యసనం)లోకి ప్రభుత్వాలు నెట్టి వేస్తున్నాయి. బాధితులు ఊగిపోతున్నారు. వీరు, వారు ఎలా సమర్థించుకుంటారంటే అబ్బే నేనేమీ ఎక్కువ మద్యం తాగడం లేదు. తినే ముందు రోజుకు ఒక పెగ్ వేస్తుంటా అంతే! కొందరు అదీ అప్పుడప్పుడే చుట్టాలు, స్నేహితులు వస్తే కొద్దిగా మరి తప్పదుగా అంటారు. ఇంకొందరు ధనవంతులు, ధనవంతులని నమ్మించాలని నేనైతే చాలా ఖరీదైన మద్యం తాగుతాను అంటారు. నేనైతే ఫారెన్ సరుకునే తీసుకుంటానంటారు. రెక్కాడితే కానీ డొక్కాడని పేదవారు పొద్దస్తమానం కాయకష్టం చేసి రాత్రి ఆ బాధను మర్చిపోవడానికి చీప్ లిక్కర్‌తో పూటగడిపేస్తారు. మనుషులు వారి వారి స్థాయిలను బట్టి ప్రతిరోజు మద్యం తాగడం



పరిపాటిగా మారిపోతుంది. మద్యం లేని పెళ్లిలేదు. పుట్టుక లేదు, పండుగ లేదు. కాలక్షేపం లేదు. చివరకు చావుకు కూడా అది లేకుండా అంతిమయాత్ర సాగదు. ఇది ఎవరు కాదనలేని పచ్చి నిజం. ఈ పరిస్థితి మార్చలేమా? మద్యం తాగడం వల్ల జరిగే అనార్థలు, అనారోగ్యాలకు ముమ్మాటికీ మనమే కారణం. వైద్యులు ఒకవైపు మద్యం కొంత తాగినా ఎంత తాగినా ప్రమాదమని హెచ్చరిస్తున్నారు. అందులో భాగంగా ఈ మద్యం తాగడం మూలంగా అనర్థాలు, అనారోగ్యంపై అంతర్జాతీయ పరిశోధన ద్వారా వెల్లడైన కీలక అంశాలు ఇలా ఉన్నాయి. తాజాగా ఆక్స్‌ఫర్డ్ పాపులేషన్ హెల్త్ పేకింగ్ యూనివర్సిటీ పరిశోధకులు చాలా కాలంగా సుమారు ఐదు లక్షల మంది మద్యం బాధితులపై కీలక పరిశోధన చేసి విస్తుపోయే నిజాలను వెల్లడించారు. గతంలో ప్రపంచ ఆరోగ్యసంస్థ మద్యం 28 రోగాలకు కారణం అవుతుందని తేల్చి చెప్పింది. కానీ నేడు మద్యం తాగడం వల్ల ప్రత్యక్షంగా 61 రోగాలకు, పరోక్షంగా 206 వ్యాధులకు కారణమవుతుందని తాజా పరిశోధన స్పష్టం చేయడం గమనార్హం. మద్యం ఎక్కువ తాగినా తక్కువ తాగినా మనిషి శరీరంలోని అన్ని అవయవాలపై దాని దుష్ప్రభావం ఉంటుందని స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా మద్యం తాగడంవల్ల యేటా 30లక్షల మంది చనిపోతున్నారని కోట్ల మంది అనారోగ్యం, అంగవైకల్యానికి గురవుతున్నారని తెలిపింది. ఈ తాజా అధ్యయనం నేచర్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమైనది. వివిధ వయసులకు చెందిన 5,12,724 మందిపై చైనాలో ఐదేళ్లపాటు అధ్యయనం చేశారు. సుమారు లక్ష మందికిపైగా మద్యం తాగిన బాధితుల ఆరోగ్య సమస్యలను పరిశీలించారు. వారి జీవనశైలి, ప్రవర్తన, మద్యం అలవాటు, జరుగుతున్న చికిత్స వివిధ అవయవాలపై దాని దుష్ప్రభావం, క్రమం తప్పకుండా తాగేవారిని, అప్పుడప్పుడు తాగేవారిని ఇలా 12యేళ్ల ఆస్పత్రుల రికార్డులు అనుసంధానం చేసి అంచనా వేశారు. జన్యు విశ్లేషణ కూడా చేశారు. మద్యం తాగే వారు 35 ఏళ్ల నుంచి 84 ఏళ్లలోపు ఆస్పత్రుల్లో చేరడమో, మరణించడమో జరిగిందని గుర్తించారు. చివరగా తెలిసి వచ్చే అంశం ఏమిటంటే మద్యం తాగడం వల్ల మనకై మనమే అనారోగ్యాన్ని కొని తెచ్చుకోవడమే అని తెలుస్తుంది. ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలిలో మద్యం తాగడం బాగా అధికమవుతుంది. ఎంతగా అంటే అది అన్‌లిమిటెడ్‌గా, అన్‌స్లాపబుల్‌గా, తీవ్రంగా, భయానకంగా ఉంది. ముఖ్యంగా పిల్లలు, స్త్రీలలోను తాగేవారి సంఖ్య ఎక్కువైపోతుంది. దీనివల్ల ఎలాంటి ప్రయోజనం లేదని తెలిసి కూడా తాగాలనే కంటిసాకులతో ప్రజలు తమ ఆరోగ్యాన్ని నష్టపరుచుకుంటున్నారు. ఎక్కువ, తక్కువ అనే తేడా లేకుండా తాగే వారిలో రోగనిరోధక శక్తి బాగా తగ్గుతుంది. బిపి పెరుగుతుంది. షుగర్, గుండె సమస్యలు, కడుపులో అల్సర్లు, ఇన్ఫెక్షన్లు, న్యూమోనియా, మెదడు, కాలేయానికి సంబంధించిన సమస్యలు ఏర్పడతాయి. దీనికి బానిసగా మారిన కొంత మందిలో ఆ మత్తులో హింసాప్రవృత్తి పెరిగిపోతుంది. నేడు సమాజంలో జరిగే హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దుర్మార్గాలు, వాహన ప్రమాదాలు తదితర ఘటనలకు ప్రధాన కారణం మద్యం తాగడం వల్లనేనని ఎన్నో నివేదికలు తెలిపినాయి.అయినా పాలకుల్లో పాలితుల్లో మార్పురాలేదు. రోజురోజుకు మద్యం తాగడం పెరిగిపోతూనే ఉంది. ఇలా అయితే ఎలా? మద్యంసృష్టించే విధ్వంసం అణువిస్ఫోటనం కన్నామిన్నగా స్లోపాయిజనై ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందనే సోయి కూడా లేదు. కావున పాలకులు, పాలితులు మద్యాన్ని నిషేధించాలి. మద్యం ప్రియులు దీన్ని మానేయడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని, మానేయడమే పరిష్కారమని భావించాలి. పాలకులు మానవీయ కోణంలో ఆలోచించి నియంత్రిస్తూ,నిషేధంవైపు అడుగులువేయాలి. పాలకులు ప్రజారోగ్యాన్ని నిర్ణయానికి కట్టుబడాలి. ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు. ఆనందానికి మించిన ప్రశాంతత లేదు. ●

# జనాభా పెరుగుదలను అరికట్టలేరా?



మునిగంటి శతృఘ్నచారి

మనకు స్వాతంత్ర్యం లభించే 1947 నాటికి మన దేశ జనాభా 38 కోట్లు ఉండేది. ఈ సంవత్సరం జనవరి నాటికి 142కోట్లు దాటి ప్రపంచంలోని 196 దేశాలలో అగ్రగామిగ నిలిచింది. జనాభాను అరికట్టడంలో చైనా జాగ్రత్తపడుతూ ఉంది.కాబట్టి ప్రథమస్థానం నుండి రెండో స్థానంలోకి వచ్చింది. ఈ 75 సంవత్సరాల కాలంలో ఇంత వేగంగా ఎందుకు అభివృద్ధి చెందింది. మనం పారిశ్రామిక రంగంలో, నీటి పారుదల రంగంలో, వ్యవసాయరంగంలో విద్యా, వైజ్ఞానిక రంగాలలో చివరకు అణు అంతరిక్ష రంగాలలో కూడా ఎంతో అభివృద్ధి చెందుతూ వస్తున్నాం. కాని ఏంలాభం? అన్నింటి కంటె జనాభా పెరుగుదలలో వాయువేగంతో అభివృద్ధి చెందుతున్నాం. ఈ అధిక జనాభా వల్ల మానవుని మనుగడ అన్ని రంగాలలో కష్టాల్ని ఎదురుకొక తప్పదు. ఉదాహరణకు పద శతాబ్దంలో మన దేశ జనాభా పదికోట్లు ఉండేదట. వర్షాలతో కురిసిన నీరు కాలువలుగా పారుతూ, వాగులలో కలిసేవి. ఆ తరువాత వాగులు నదులలో కలిసేవి. ఆ నదులు పారుతూ సముద్రంలో కలిసేవి. అయితే ఈ కాలువలుగా, వాగులుగా, నదులుగా పారే నీళ్లు మనం వాడుకునే వాళ్లం. స్నానాలకు, బట్టలు ఉతుక్కోవడానికి, తాగడానికి, వ్యవసాయానికి వాడుకున్నాం. అందుకే గ్రామాలన్నీ కూడా ఈ పారే నీటి సమీపంలోనే ఏర్పడ్డాయి. 15వ శతాబ్దం వచ్చేవరకు మన జనాభా 20 కోట్లు దాటింది. ఈ పారేనీళ్లు సరిపోక వర్షంనీటిని అదిమిపట్టుకొని చెరువులు తవ్వకొని బంధించుకున్నాం. మన అవసరాలన్నింటికి ఆ నీళ్లు వాడుకోవడమే కాకుండా చిన్నచిన్న కాలువలు తవ్వకొని వ్యవసాయానికి కూడా వాడుకున్నాం. 19వ శతాబ్దం వచ్చేవరకు మన జనాభా 35 కోట్లు దాటింది. నీటి వాడకం ఎక్కువై చెరువులు ఎండిపోవడం మొదలైంది. అప్పుడే వ్యవసాయానికి మోటబావులు, మన అవసరాలకు చేద బావులు తవ్వకోవడం మొదలైంది.అంటే భూమిలో ఇనికిన నీరునుమనం వాడుకోవడం ప్రకృతి విరుద్ధమేకదా. 1950 నాటికి జనాభా



40కోట్లకు చేరింది. ఆ బావులు ఎండిపోవడం మొదలయ్యాయి. బోరింగులు తవ్వడం మొదలయ్యాయి. ప్రస్తుతం మన జనాభా 142 కోట్లు దాటింది. ఇల్లు కట్టుకోవాలంటే ముందు బోరింగులు వేసుకుంటున్నారు. ఇలాగే జనాభా పెరుగుతూఉంటే బోరింగులలో నీళ్లురావు నదులు కూడా ఎండిపోతాయి. అధిక జనాభా వల్ల ఇంకా ఎన్నో నష్టాలు కలుగుతాయి. అందరికి జీవనోపాధి లభించదు. వసతికై ఇళ్లు లభించవు. లభించినా విపరీతమైన రద్దీ ఉంటుంది.యాభైగజాల ఇంట్లో ఇరవై, ముప్పైమంది ఉండవలసి ఉంటుంది. ఇందుకు ఉదాహరణ ముంబైలోని దారావి ప్రాంతం. ఒక చదరపు కిలోమీటరు ప్రాంతంలో మూడున్నర లక్షల మంది నివసిస్తున్నారట. ప్రపంచంలోనే రికార్డు. విస్తీర్ణంలో మనదేశానికి రెట్టింపు ఉంటుంది ఆస్ట్రేలియా దేశం.కానీ అక్కడి జనాభా కేవలం రెండు కోట్ల ఎనభై లక్షలు. అంటే ఒక్క ముంబాయి నగర జనాభా కంటే తక్కువ. జనాభా పెరిగే కొద్దీ ఇళ్ల నిర్మాణాలు పెరుగుతాయి.జనాభా పెరుగుతున్నకొద్దీ గ్రామాలు కూడా బాగా విస్తరిస్తున్నాయి.దీనివల్ల అడవులు, చెట్లు తగ్గిపోతున్నాయి. జలకాలుష్యాలు,వాతావరణ కాలుష్యాలు సర్వసాధారణమైనాయి. వాహనాలు విపరీతంగా పెరిగి రోడ్లన్నీ రద్దీగా ఉంటున్నాయి. నిత్యం యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. వీటన్నింటికి అధిక జనాభానే కారణం. ప్రపంచంలో చాలా దేశాలు జనసాంద్రత పాటిస్తున్నాయి.ఆ జనసాంద్రత విషయమై మన భారతదేశంలో 50కోట్లలోపే జనాభాఉండాలి.కాని 2024 వరకు 150కోట్లు అవుతుంది. జనాభా పెరుగుతుంటే మనుషుల మధ్యపోటీతత్వం పెరుగుతుంది. స్వార్థం పెరుగుతుంది. దొంగతనాలు, రౌడీయిజం, గుండాయిజం పెరుగుతుంది. అంతేకాకుండా రకరకాల రోగాలబారిన పడుతుంటారు. ఏదిఏమైనా ఈ అధికజనాభాను నియంత్రించాలి తప్పదు. ఈవిషయంలో కొంత మతపిచ్చి కూడా తోడైందని చెప్పవచ్చు. హిందువుల గ్రోత్‌ఆఫ్ పాపులేషన్ 12.3 శాతం ఉంటే ముస్లింలది 25.7 శాతంఉంది. అంటే హిందూవుల కంటే రెట్టింపు కన్నఎక్కువ. ఈ అధిక జనాభా విషయంలో కేంద్రం ఇప్పటికైనా కఠిన నిర్ణయాలు తీసుకోకతప్పదు. ఇద్దరికంటె ఎక్కువ మంది సంతానం ఉన్న వాళ్లకు ప్రభుత్వం నుండి ఎటువంటి రాయితీలు ఇవ్వదు. కఠిన నిర్ణయాలు తీసుకుంటేతప్పఅధిక జనాభాను నియంత్రించలేము. అందువలన పాలకులు రాజకీయపార్టీలు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలి. ప్రజలను చైతన్యపరచాలి. ●

(రచయిత: కార్యదర్శి రాష్ట్ర బిసి సంఘం)

# ఏకరీతి పౌరస్మృతి అమలు సాధ్యమేనా?

జి.అశోక్ కుమార్

ఒకే దేశం, ఒకే చట్టం. అసలు ఈ ఏకరీతి పౌరస్మృతి అంటే ఏంటి? మనం అనుకునేంత సులువు కదా! అసలు రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏం సూచిస్తున్నాయి. ఈ చట్టాన్ని అమలు పరిస్తే మతం స్వేచ్ఛకు ఏమైనా భంగం కలిగిస్తుందా? ఈ యూనిఫాం సివిల్ కోడ్‌పై ఎందుకు వ్యతిరేకత వస్తోంది. దీనిపై ఎందుకింత అపోహలు, మత సంస్థలు ఎందుకు ఒప్పుకోవడం లేదు. పౌరస్మృతి వల్ల కలిగే ప్రయోజనాలేంటి? తలెత్తబోయే సమస్యలేంటి? కేంద్ర సర్కార్ యూనిఫామ్ సివిల్ కోడ్‌ని ఎందుకింత సీరియస్‌గా తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం 1998, 2019లో తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా దీనిని అమలు చేస్తుందా.ప్రస్తుత సమయంలో దీనిపై వేడివేడిగా చర్చ జరుగుతుంది. ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం 22వ లా కమిషన్ రెండూ కలిపి ఈచట్టాన్ని అమలు చేయాలని అనుకుంటున్నారు. కానీ మేధావి వర్గం మాత్రం అభివృద్ధి చెందిన దేశాలలో ఇది బాగా పనిచేస్తుంది. అది కూడా ఒకే మతం అమలులో ఉన్న దేశాలలో మాత్రమే విజయవంతంగా పనిచేస్తుంది. అన్యమతస్తులు కలిసి జీవిస్తున్న మనదేశంలో అంతగా ప్రభావం చూపకపోవచ్చని అభిప్రాయపడుతున్నారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు, ఆర్టికల్ 25,30లను ఫ్రీడమ్ ఆఫ్ రిలీజియన్ వైలేషన్ చేస్తుందని కొందరి వాదన. దేశంలో రెండూ న్యాయవ్యవస్థ ప్రధానంగా రాజ్యాంగ ద్వారా నడుస్తున్నాయి. క్రిమినల్ లా, సివిల్ లాస్ ద్వారా న్యాయవ్యవస్థలో చట్టాలను అమలుపరుస్తున్నాయి. అయితే క్రిమినల్ లా అనేది మొదటి నుండి కులం, మతం, ప్రాంతాలతో సంబంధం లేకుండా భారతీయులందరికీ సమానంగా చట్టాలను వర్తింపబడతాయి. కానీ సివిల్ లాస్ మాత్రం మతం, కులాల ప్రాతిపదికన ఏ మతం ఆచరణలు ఎలా ఉన్నాయో ఆ విధంగా వర్తించేలా చూస్తుంది.కానీ ఇప్పుడు తీసుకువచ్చే చట్టం మాత్రం మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలకు అతీతంగా భారత భూభాగం పరిధిలో ఉన్న పౌరులందరికీ ఒకే చట్టాన్ని వర్తింపచేయడం. దీన్ని హుటాహుటిన ఏం తీసుకురాలేదు. గుర్తింపు పొందిన మత సంస్థలు అభిప్రాయాలను కోరుతూ 22వ లా కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2018 ఆగస్టు 21న చేసిన సూచనల మేరకే ఈ ప్రక్రియను ఇప్పుడు ప్రారంభించడం అనీ జస్టిస్ రితురజ్ అవస్తీ అధ్యక్షతన ఉన్నటువంటి 22వ లా కమిషన్ పేర్కొంది. అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు కూడా ఎన్నో సందర్భాల్లో ఈ ఏకరీతి పౌరస్మృతిని తీసుకురావాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. వివాదంలో సుప్రీంకోర్టు ఎన్నో పరిశీలనల తర్వాత ఒక్క వ్యక్తి తన మతం ఆచరణతో సంబంధం లేకుండా భారతీయులంతా ఒకే చట్టం వర్తిస్తుంది అని తన తీర్పులో పేర్కొంది.దాని ప్రకారం ఈ దేశంలో పెళ్లిళ్లు, విడాకులు, వారసత్వంగా వచ్చే ఆస్తులు, పిల్లలను దత్తత తీసుకోవడం, జీవనభృతి లాంటి విషయాలకు సంబంధించి చట్టాలు అందరికీ ఒకేలా లేవు. పౌరులు ఆచరించే మతం, విశ్వాసాల ఆధారంగా ఒక్కో వ్యక్తికి చట్టం ఒక్కోలా ఉంది. అయితే మతంతో సంబంధం లేకుండా, లింగబేధాల్లేకుండా, భారత పౌరులందరికీ ఒకే చట్టం వర్తింపచేయడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచే ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 కూడా ఇదే చెబుతోంది. దేశ పౌరులకు యూనిఫాం సివిల్‌కోడ్ తీసుకొచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలంటూ ఆదేశిక సూత్రాల రూపంలో రాజ్యాంగం సూచిస్తోంది. ఈ చట్టాన్ని 2019లో చట్టసభల్లో ఆమోదం కోసం ప్రవేశపెట్టిన దానికి అంత మెజారిటీ రాక వివాదాలు తలెత్తడంతో దానిని విరమించుకున్నారు. 2020లో మళ్లీ చర్చలోకి వచ్చింది. ఎన్నో వివాదాల్లో కోర్టు లింగం, కులం, మతంతో సంబంధం లేకుండా భారతీయులంతా భారత రాజ్యాంగం సూచించిన విధంగా అందరూ సమానమైన హక్కులను కలిగి ఉంటారని పేర్కొన్నాయి. భారత రాజ్యాంగంలోని 25వ అధికరణంలోని కొన్ని అంశాలతో ఏకరీతి పౌరస్మృతి విభేదిస్తుందనే వాదనలు కూడా ఉన్నాయి. ఇక క్రైస్తవులు మెజార్టీగా ఉండే నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలు తమకంటూ ప్రత్యేకమైన సివిల్ చట్టాలను రూపొందించుకున్నాయి. వాటికి ఆధారం వారి సంప్రదాయాలే కానీ మతం కాదు. గోవాలో 1867 నాటి కమాన్ సివిల్ కోడ్ అమల్లో ఉంది. కానీ క్యాథలిక్స్, ఇతర మతస్థులకు భిన్నమైన నియమాలున్నాయి. భారత్‌లో పౌరస్మృతులు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. అందువల్ల 1970ల నుంచి రాష్ట్రాలు తమకుంటూ సొంత సివిల్ కోడ్‌ని రూపొందించుకుంటూ వస్తున్నాయి. హిందువుల్లో కొడుకులతో సమానంగా కూతుళ్లకు వారసత్వ ఆస్తిలో వాటా పొందేలా 2005లో చట్టాలను సవరించారు.కానీ దీనికంటే ముందే ఐదు రాష్ట్రాలు మహిళలకు వారసత్వ ఆస్తిలో వాటా హక్కును కల్పిస్తూ చట్టాలు చేశాయి. ఏకరీతి పౌరస్మృతి మతపరమైన ప్రాతిపదికన వివక్షను తొలగిస్తుంది. ప్రతి మతం సమానంగా పరిగణించబడుతుందని నిర్ధారిస్తుంది. కానీ ప్రతి మతం స్వయంప్రాతిపదికన వారి వారి ఆచారాలను నిర్మించుకున్నారు. దాన్ని ఒకేసారి రద్దు చేయడం అనేది ఒక్క ప్రశ్నర్థాకమే.ఇది మహిళలందరికీ సమాన హక్కులను కల్పిస్తుంది. వారిపై మతపరమైన దురాగాతాలను ఆపడానికి సహాయపడుతుంది. మైనారిటీల మనుగడ కొనసాగింపు అనేది ప్రశ్నార్థకమే అని కొందరు భావిస్తున్నారు. ఎందుకంటే దానికి కేంద్ర ప్రభుత్వమే కారణం అనుకోవచ్చు. ఇప్పటివరకు ఏకరీతి పౌరస్మృతి అంశంపై కోర్టులు కూడా స్పష్టమైన ఆదేశాలివ్వలేదు. గడిచిన 40ఏళ్లలో భిన్న తీర్పుల్లో భాగంగా దేశ సమైక్యత కోసం యూనిఫాం సివిల్ కోడ్ తీసుకురావాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాలకు సూచిస్తూ వచ్చింది. అయితే తీవ్రమైన పరిణామాలకు దారి తీసే ఏకరీతి పౌరస్మృతిని తీసుకురావడం కంటే లింగ అసమానతలను తొలగించేందుకు పౌరస్మృతులను సవరణ చేస్తే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. కానీ ఆ పరిస్థితులు కనిపించడం లేదు. ఇప్పుడు యూనిఫాం సివిల్ కోడ్‌కు సంబంధించి 22వ లా కమిషన్ చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ ముగిశాక ఎలాంటి పరిణామాలు తలెత్తుతాయన్నది ఆసక్తిగా మారింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చెప్పినమాటలు ఈ సందర్భంలో గుర్తుచేసుకోవాలి. భారత రాజ్యాంగం ఎంత మంచిదైనా దానిని అమలుపరిచే వ్యక్తుల మీద ఆధారపడి ఉంటుంది. దానిని మంచి మార్గంలో ఉపయోగిస్తే అది మంచిగానే కనిపిస్తుంది.అదే అమలు చేసే వ్యక్తి దానిని చెడుకోసం ఉపయోగిస్తే అది మనకు చెడుగా కనిపిస్తుంది. ఈ ఏకరీతి పౌరస్మృతి చట్టం కూడా అంతే. ఈ చట్టం మంచిదైనప్పటికీ అమలుపరిచే వ్యక్తుల మీద ఆధారపడి ఉంటుంది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# యువకుని అవయవాలు దానం చేసిన తల్లిదండ్రులు



**కోరుకొండ, జులై 6, (ప్రభాతవార్త):** జగ్గంపేట గ్రామానికి చెందిన యువకుడు మాటా లక్ష్మీనారాయణ(14) రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై అస్వస్థతకు గురవడంతో తల్లిదండ్రులు కాకినాడ ట్రస్ట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి బ్రెయిన్ డెడ్ అయినట్లు, మిగిలిన అవయవాలు పని చేస్తున్నట్లు తల్లిదండ్రులకు తెలపగా వెంటనే తల్లిదం డ్రులు ముందు ఆలోచనతో మానవతా దృక్పథంతో యువకుని అవయవాలను దానం చేయడానికి ముందుకు రావడం జరిగిందని రాజమహేంద్రవరం కిమ్స్ మెడికల్ కోఆర్డినేటర్ డాక్టర్ దీపక్ తెలియపరిచారు. గ్రీన్ ఛానల్ ద్వారా కాకినాడ జిల్లా, తూర్పుగోదావరి జిల్లా పోలీసుల సహాయ సహకారాలతో అంబులెన్స్ లో అవయవాలను మధురపూడి ఎయిర్పోర్ట్‌కి చేర్చడం జరిగిందని తెలిపారు. అక్కడినుండి ఇండిగో విమానం ద్వారా కిమ్స్ ఆసుపత్రి సికింద్రాబాద్‌కి అవయవాలను తరలిస్తున్నామని డాక్టర్ దీపక్ తెలిపారు. సహాయ సహకారాలు అందించిన సిబ్బంది, అంబులెన్స్ పైలట్ కాకినాడ నుండి మధురపూడి ఎయిర్పోర్ట్‌కి 48 నిమిషాల్లో చేర్చిన శ్రీనివాస్‌కి డాక్టర్ దీపక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేద ప్రజల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

**పి.గన్నవరం, జులై 6, (ప్రభాతవార్త):** పేద ప్రజల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. నాగుల్లంక గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# దేశానికి ఆదర్శం సీఎం జగన్ పరిపాలన

## - రాష్ట్ర ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి



**ఆత్రేయపురం, జులై 6, (ప్రభాతవార్త):** ఏపీలో సీఎం జగన్ పరిపాలన వివిధ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు నగదు ప్రత్యక్షంగా అందించి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కొనియాడారు. ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం కట్టుంగ గ్రామంలో గడపగడపకు పర్యటించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు ఏకకాలంలో అమలుచేసి ప్రజల మన్ననలను పొందుతున్నట్లు తెలిపారు. కట్టుంగ గ్రామంలో ఇప్పటివరకు 10 కోట్ల ఎనిమిది లక్షల 7వేల 31 రూపాయలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కనుమూరి శ్రీను రాజు, మండల పరిషత్ అధ్యక్షురాలు కుండ అన్నపూర్ణ, జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కప్పల శ్రీధర్, తహసిల్దార్ డి వి ఎన్ అనిల్ కుమార్, ఎంపీడీవో నాతి బుజ్జి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# నవరాత్నాల పథకాలు : ప్రజలందరికి సంక్షేమ పథకాలు

## - రవాణా శాఖ మంత్రి విశ్వరూప్



**అల్లవరం, జులై 6, (ప్రభాతవార్త):** అల్లవరం మండలం గోడి గ్రామ సచివాలయం వద్ద తోట శ్రీదేవి అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్నికి ముఖ్య అతిధిగా రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పాల్గొని బాబు జగజ్జివనరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి మంత్రి విశ్వరూప్ మరియు ఎమ్మెల్సీ ఇజ్రాయెల్ నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవడంతో పాటుగా 11 రకాల పౌరసేవలు ఉచితంగా పొందేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం సువర్ణ అవకాశాన్ని రాష్ట్ర ప్రజలకు నెల రోజులు పాటు ఇచ్చిందని రాష్ట్ర విశ్వరూప్ పేర్కొన్నారు. కుల ఆదాయ, నివాస, బర్త్ తదితర ధ్రువపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కుల ధృవీకరణ పత్రాలు,ఆదాయ ధృవీకరణ పత్రాలు, వివాహ ధృవీకరణ పత్రాలు ఆధార్‌కు ఫోన్ నంబర్ అనుసంధానం, జనన ధృవీకరణ పత్రాలు, మరణ ధృవీకరణ పత్రాలు, మ్యుటేషన్ లావాదేవీలు కుటుంబ సభ్యుడి ధృవీకరణ పత్రాలు,పంట సాగు హక్కు కార్డు భూమి హక్కు పత్రం 1 బి వంటివి ఉచితంగా పొందవచ్చునన్నారు క్యాంపుకు ముందుగా ఫిర్యాదు చేయని వ్యక్తులను కూడా తమ సమస్య పరిష్కారం కోసం క్యాంప్ రోజున కూడా సందర్శించవచ్చునన్నారు. సంబంధిత ధ్రువపత్రాలు జారీ సేవల్లో ఉన్నత ప్రమాణాలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అందే వినతుల పరిష్కారంలో నాణ్యత చాలా ముఖ్యమని గ్రామ సచివాలయాల దగ్గర ఉన్నత అధికారుల వరకు, దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు గతంలో పరిష్కారం కాని వినతులను కూడా సమర్థంగా, నాణ్యతతో పరిష్కరించాలని, సగటు మనిషి ముఖంలో చిరునవ్వులు చూడాలని నిర్దేశించుకున్న సమయంలో నాణ్యతతో వినతులను పరిష్కరించడం ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సేవలు పథకాల లబ్దిని అందించడంలో ఉన్నత ప్రమాణాలను తప్పనిసరిగా ఉండాలన్నారు. గత వారం రోజులుగా వాలంటీర్లు అందరూ ప్రతి ఇల్లు తిరిగి జల్లెడ పట్టి సర్వే చేసి అర్హులు అందరనీ గుర్తించి సర్టిఫికేట్లు ఇవ్వడం జరుగుతుందని, మొత్తం గోడి గ్రామంలో 850 ఇల్లులు ఉంటే 844 ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నామని, పేదవాడికి పార్టీ తో సంబంధం లేదని ప్రభుత్వం దృష్టిలో అందరూ ఒక్కటే అని తెలిపారు,జగనన్న సురక్ష ద్వారా వివిధ పథకాలకు అర్హులుగా గుర్తించిన వారికి ఆగస్టు 1వ తేదీన మంజూరు చేసి లబ్ధిని చేకూరుస్తారని, అర్హత ఉన్నవారు ఎవరూ మిస్ కాకూడదన్నదే ఈ కార్యక్రమం ఉద్దేశాల్లో ఒకటని, భారత దేశంలో జగన్‌లాంటి ప్రభుత్వం ఎక్కడ ఏ రాష్ట్రం లోను లేదని కొనియాడారు. శాచ్యురేషన్ పద్ధతిలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నది మన రాష్ట్ర ప్రభుత్వమన్నారు. గతంలో డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు చంద్రబాబు మోసం చేసినట్టు మన సీఎం జగన్ మోసం చేయలేదని చెప్పింది చెప్పినట్టుగా విడతల విడతలగా మాఫీ చేస్తున్నామని అన్నారు. శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ సంక్షేమానికి పెద్దపీట వేసింది బడుగు బలహీన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం వైస్సార్సీపీ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషారావు, జడ్పీటీసీ కొనుకు గౌతమీ మహేష్, వైస్ ఎంపీపీ వడ్డి గంగ, మండల ప్రెసిడెంట్ కొనుకు బాపూజీ, తిక్కా ప్రసాద్, ఎంపీడీవో కృష్ణ మోహన్, ఏపీఎం సహాయద్, పశ్చిమల శ్రీనివాసరావు, ఎంపీటీసీ కాంద్రేగుల వాణి, దొమ్మేటి వెంకటరశ్వర రావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోకవరంలో 54 కేజీల గంజాయి స్వాధీనం



**గోకవరం, జులై 6, (ప్రభాతవార్త):** పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ రవాణా చేస్తున్న గంజాయి స్వాధీనపరచుకున్న గోకవరం పోలీసులు 7గురు నిందితులు మరియు ఒక మైనర్ అబ్బాయి అరెస్ట్ 54 కేజీల గంజాయి స్వాధీనం వివరాలకు వెళ్తే ది.06-07-2023 గురువారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రజని ఆదేశాల మేరకు నార్త్ జోన్ డిఎస్పి కడలి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో గోకవరం ఎస్సై గంజాయి అక్రమ రవాణా జరుగుతుందని వారికి రాబడిన పక్కా సమాచారంతో గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రామన్నపాలెం గ్రామ శివారున, రంపచోడవరం నుండి గోకవరం వచ్చు రోడ్‌పై ఈ క్రింది తెలపబడిన నిందితులు పల్సర్, స్పీలెండర్ మరియు షైన్ మోటార్ సైకిల్ వాహనంలలో గంజాయిని తరలించడానికి ప్రయత్నిస్తుండగా వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి తహసీల్దార్ మరియు విఆర్ఓ సమక్షంలో 3 ప్లాస్టిక్ సంచుల్లో ఉన్న సుమారు 54 కేజీల గంజాయిని (గంజాయి విలువ సుమారు 1,62,000), 3 వాహనములను, 4 సెల్ ఫోన్లను, 2500 రూపాయల నగదును వారి వద్ద నుండి స్వాధీనం చేసుకోవడమైనది ఎస్సై శివ నాగబాబు తెలిపారు నిందితుల వివరములు: 1 కశింకోట అనిల్ కుమార్, వేటుకూరు గ్రామం, మారేడుమిల్లి మండలం, 2 కాకూరి చిన్నా రెడ్డి, బచ్చులూరు గ్రామం, వై.రామవరం మండలం, 3 మైనర్ అబ్బాయి, 4 కమ్మకట్ల అశోక్ కుమార్, ఇన్నీస్ పేట, రాజమండ్రి, 5 అన్నందేవర మోహన్ శివ శంకర్ ఏ శివ, బుర్రిలంక గ్రామం, కడియం మండలం, 6 తుపాటి సాయి రామ్, బుర్రిలంక గ్రామం, కడియం మండలం, 7 మన్నే రామకృష్ణ రాము, బుర్రిలంక గ్రామం, కడియం మండలం. అరెస్టు కాబడిన నిందితులను రిమాండ్‌కు పంపించడం జరుగుతుంది. ఇంకను ఈ కేసు నందు ఐదుగురు నిందితులు ఉన్నట్లు గుర్తించారు. వారిని అరెస్ట్ చేయాల్సి వుంది అని చెప్పినారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఎస్పీ శివ నాగ బాబుని, అడిషనల్ ఎస్పీ అభినందించడం జరిగింది.

# చిరస్మరణీయుడు కందుల కొండయ్య దొర



**గండేపల్లి, జూలై 6 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం మురారి గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కందుల కొండయ్య దొర మూడవ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మురారి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొండయ్య దొర విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం బ్రహ్మంగారి ఆలయం వద్ద విశ్వబ్రాహ్మణ సంఘం నూతనంగా ఏర్పాటు చేసిన కొండయ్య దొర విగ్రహాన్ని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూలు ఆవిష్కరించి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా చంటిబాబు, నెహ్రూలు కొండయ్య దొర సేవలను కొనియాడారు. 1991 ఉప ఎన్నికల్లో రాజకీయ ప్రయాణం ప్రారంభించాడని ఒక రాష్ట్ర స్థాయి నాయకుడిగా తయారు చేశానని, జగ్గంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కావడానికి విశేష కృషి చేసిన కొండయ్య దొర ఇక్కడ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని, అందుకే విశ్వబ్రాహ్మణ సంఘం బ్రహ్మంగారి మందిరం ఆవరణలో విగ్రహం పెట్టడం దైవాంశ సంభూతుడిగా కొనియాడారు. జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడిగా, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్‌గా, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్‌గా, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షుడిగా, వైస్ ఎంపీపీగా అనేక పదవులు అలంకరించి పదవులకే వన్నె తెచ్చిన నాయకుడు కొండయ్య దొర అని, ఈ ప్రాంతంలో ఎవరికి ఆ పదొచ్చినా నేనున్నానంటూ ఆదుకున్న వ్యక్తి కొండయ్య దొర మనకు దూరమై మూడు సంవత్సరాలు గడుస్తున్నా మన మధ్య ఉన్నట్టుగా ఉంటుందని, ఆయన సేవలు మరువలేనివని, ఆయన చిరస్మరణీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్యదొర, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, అడబాల భాస్కర రావు, మారిశెట్టి భద్రం, సుంకవిల్లి రాజు,గోరజాల వెంకన్న దొర, గద్దె అబ్బన్న, ఎర్రం శెట్టి బాబ్జి, ఉండవల్లి బుల్లి రాజు, ఉండవల్లి శ్రీను, దారా ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# పండూరులో జగనన్న సురక్ష క్యాంపు : పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు



**కాకినాడ రూరల్, జూలై 6, (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమాన్ని గురువారం పండూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు కురసాల కన్నబాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ పార్టీల కతీతంగా కేవలం అర్హత ఒక్కటే ప్రామాణికంగా తీసుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గ్రామంలోని ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనన, మరణ, కుల, ఆదాయ కుటుంబ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కు ఫోన్ నెంబర్ అనుసంధానం, రేషన్ కార్డు మార్పులు వంటి 11 రకాల సేవలను ఉచితంగా అందిచడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులుగా ఉన్నవారిని గుర్తించి జగనన్న సురక్ష క్యాంపు ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని వివరించారు. అనంతరం భారత మాజీ ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 37 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, ఎంపీడీవో కర్రే స్వప్న, గ్రామ సర్పంచ్ వలవల అమ్మాజీ, సర్పంచ్ వెంకటేశ్వరరావు, నందిపాటి ఆదినారాయణ, ధర్మ రాజు, సత్తిబాబు, నండూరి రాంబాబు,రమణ, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్. రామ్మోహన్ చౌదరి, మండల స్థాయి అధికారులు, పంచాయతీ వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# రిక్రియేషన్ క్లబ్‌పై వైద్యలింగం ఆరోపణలను ఖండించిన ఎమ్మెల్యే గొల్లపల్లి

## తప్పుడు ప్రకటనలు మానుకోవాలి లేదంటే చట్టపర చర్యలు : ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ హెచ్చరిక

**యానాం, జులై 6, (ప్రభాతవార్త):** యానాం నియోజకవర్గం యానాంలో నిర్వహిస్తున్న తనకు సంబంధంలేని రిక్రియేషన్ క్లబ్‌కు గూర్చి జరుగుతున్న ప్రచారాన్ని తనపై రుద్దాలని తద్వారా దానిని రాజకీయావసరాలకు ఉపయోగించుకోవాలని కొందరు చేస్తున్న తప్పుడు ప్రకటనలు మానుకోవాలని గురువారం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రకటనలో కోరారు. తనపై పుదుచ్చేరి పార్లమెంట్ సభ్యుడు వైద్యలింగం తప్పుడు సమాచారాన్ని మీడియాకు వెల్లడించడంను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. యానాం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి బాధ్యతలు స్వీకరించిన తర్వాత గత నవంబర్‌లో పుదుచ్చేరి అసెంబ్లీ ఎదుట రిక్రియేషన్ క్లబ్‌లకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహార దీక్షకు దిగానని తన నిజాయితీని ముందుగా వైద్యలింగం తెలుసుకోవాలన్నారు. పుదుచ్చేరికి వందలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న యానాం నియోజకవర్గంలో రిక్రియేషన్ క్లబ్‌ల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దృష్టిసారించిన వైద్యలింగం పుదుచ్చేరిలో తన ఎంపి కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న సర్కిల్ ఎంటర్‌టైన్మెంట్ అసోషియేషన్ గూర్చి ఎందుకు మౌనం వహిస్తున్నారని ఎమ్మెల్యే అశోక్ ప్రశ్నించారు. యానాం నియోజకవర్గంలో ఎంపి నిధులు రూ. 10 లక్షలతో రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపి రెండేళ్లు దాటినా పనులు పూర్తికాలేదని యానాం పై వైద్యలింగం నిర్లక్ష్యం దీనిని బట్టి తెలుస్తుంది అన్నారు. దీనికితోడు ఆధారాలు లేకుండా అవాస్తవాలు మీడియా ఎదుట మాట్లాడుతున్నారని ఆరోపించారు. యానాం అభివృద్ధికి ఎంపి వైద్యలింగం రాజకీయాలకతీతంగా సహకరించాలని, చిన్నవయస్సులోనే శాసన సభ్యుడిగా గెలిచిన తాను యానాం ప్రజల కోసం చివరి రక్తపు బొట్టువరకు పోరాడుతానని పేర్కొన్నారు.



# ఎమ్మెల్యే చిట్టిబాబు ఇది మీకు తగునా : చిట్టూరి

**అయినవిల్లి, జులై 6, (ప్రభాతవార్త):** వైసీపీ గూటికి తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు చేరారంటూ అటు పత్రికల్లోనూ, ఇటు వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రచారాలు చేసుకోవడం మీ స్థాయికి తగునా అంటూ అయినవిల్లి మండల టిడిపి అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాసరావు ఘాటుగా ప్రశ్నించారు. వైసిపి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను టిడిపి నాయకులు ఖండిస్తూ గురువారం ఆ పార్టీ నాయకులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ తొత్తరమూడి గ్రామ పంచాయతీలో వాలంటీరుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తి కుటుంబ సభ్యులు కేవలం 11 మంది గతంలో 2012 వరకూ కాంగ్రెస్ పార్టీలోనూ, 2012 నుంచి వైసిపిలో పనిచేస్తున్నారని తెలిపారు. ఆ కారణంగానే 2019లో వలంటీరుగా ఆ కుటుంబంలో సభ్యునికి అవకాశం ఇచ్చారన్నారు. వలం టీరు కుటుంబ సభ్యులను మాత్రమే పార్టీలో చేర్చుకుని, వారు తెలుగుదేశం పార్టీ వారేనని ప్రచారం చెయ్యడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని వివరించారు. వాలంటీర్లు అంతా మన పార్టీవారేనని చెప్పిన సంగతి పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ గుర్తు చేసుకోవాలని ఎద్దేవా చేశారు. పార్టీలో చేర్చుకున్న వ్యక్తులలో ఇద్దరు వైసిపి పార్టీ గృహ సారదులని, మీపార్టీలో చేరినవారు మీ వారేనని కాదనుకుంటే నిరూపించండి... లేదా మేము నిరూపిస్తాం రండి అంటూ ఎమ్మెల్యే చిట్టిబాబుకు, ఎమ్మెల్సీ ఇజ్రాయిల్‌కు తెలుగు దేశం పార్టీ నేతలు సవాల్ విసురుతూ మచ్చుకు కొన్ని వైసిపి కార్యకర్తల ఫోటోలను మీడియాకు విడుదల చేశారు. దీనిపై వైసిపి నేతలు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

**కొత్తపేట, జులై 6, (ప్రభాతవార్త):** బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు కొనియాడారు. కొత్తపేట మండలం బిళ్లకుర్రు గ్రామంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి బండారు సత్యానందరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశం కోసం పోరాటం చేయడమే కాకుండా, అంబేద్కర్ రాసిన రాజ్యాంగ రచనా సంఘం సభ్యునిగా జగ్జీవన్‌రామ్ విశిష్ట సేవలు అందించారని, 40 ఏళ్ళు కేంద్ర మంత్రిత్వశాఖలో సేవలు అందించిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో టిడిపినాయకులు, దళిత నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 15వ నీరు విడుదల



**సీతానగరం, జులై 6, (ప్రభాతవార్త):** ఈ నెల 15వ తేదీన నియోజకవర్గంలో కల పలు సాగునీటి పథకాల నుంచి నీరు విడుదల చేయడం జరుగుతుందని రాజనగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. రాజమహేంద్రవరంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశమైన తరువాత ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖరీఫ్ సాగు నిమిత్తం పంటలకు నీరు విడుదల చేసే కార్యక్రమం పదిహేనవ తేదీన శ్రీకారం చూడతానని అన్నారు. ఇప్పటికే నీరు విడుదల చేయాల్సి ఉన్నా వర్షాలు ఆలస్యంగా కురవడం సరిపడిన నీరు అందుబాటులో లేకపోవడంతో కొంతమేర ఆలస్యమైనా రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో కల్పించడం జరుగుతుందని అన్నారు. పుష్కర, తొర్రిగడ్డ, చాగల్నాడు, కొత్త వెంకటనగరం ఎత్తిపోతల పథకాల ద్వారా నీరు విడుదల చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి రైతు విభాగం అధ్యక్షులు అడబాల చిన్నబాబు, పుష్కర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంగారావు, తుర్రిగడ్డ డిఈ ఆనంద్ బాబు, ఏఈ శివప్రసాద్, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బెర్మ్ పేరుతో మేకప్‌లు



**కాట్రేనికోన, జులై 6, (ప్రభాతవార్త):** గ్రామీణ రోడ్లకు మహర్దశ అంటూ ప్రజాప్రతినిధులు ఊకదంపుడు ఉపన్యాసాలకు జరుగుతున్న పనులకు ఎటువంటి పొంతన ఉండడం లేదు. వేసిన రోడ్లు ఎన్నేళ్లు ఉంటాయో నని ప్రజలు నవ్వుకునేలా పర్యవేక్షించిన అధికారులు పని తీరుకు అర్థం పడుతున్నాయి. గెద్దనపల్లి పంచాయతీ పరిధిలో మాదే మంగాదేవి ఇంటి వద్ద నుండి వనచర్ల లక్ష్మణరావు ఇంటి వరకూ సి.ఎస్.ఆర్ నిధులు రూ.30 లక్షలతో సి.సి రోడ్డును నిర్మించారు. ఏప్రిల్ 12న ముమ్మిడివరం ఎమ్మెల్యే శంఖుస్థాపన శిలాఫలకం అవిష్కరించారు. అనంతరం మండల ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణలో రోడ్డును పూర్తి చేసారు. బెర్మ్‌లు వేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఇటీవలే వీటినికూడా వేసి మమ అనిపించారు. ఎడ్జుల వెంబడి నాశిరకం గ్రావెల్‌ను అద్ది మయబ్రహ్మను సైతం ఆశ్చర్య చకితులను చేసేలా చేసిన పనులు చూసి స్థానికులు నవ్వుకుంటున్నారు. రోడ్డు ఎన్నాళ్ళు ఉంటుందోనని చర్చించుకుంటున్నారు.

## దుప్పలపూడిలో విద్యుదీకరణ ప్రారంభం



**అనపర్తి, జులై 6, (ప్రభాతవార్త):** అనపర్తి మండలం దుప్పలపూడి గ్రామం జగనన్న కాలనీలో రూ.74.67 లక్షలతో ఏర్పాటు చేసిన విద్యుదీకరణ, వీధి దీపాలను అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), వైయస్సార్సీపి రాష్ట్ర సేవాదళ్ విభాగం సెక్రటరీ చిర్ల వీరరాఘవ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా ట్రేడ్ యూనియన్ సెక్రటరీ పడాల వెంకటరెడ్డి (శ్రీను), వల్లభశెట్టి రామ్ సతీష్, వాడ్రేవు చంద్రశేఖర్, చిత్సారపు బాపిరాజు, ఎంపీటీసీ కొండ ప్రేమలత, దొండపాటి మణికంఠ, వార్డు మెంబర్ నందికోళ్ల సత్తిబాబు, పీరా రామచంద్రపురం సర్పంచ్ సుధా, గ్రామ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కర్రి శ్రీనివాస్ రెడ్డి, మణికంఠ రెడ్డి, ర్యాలి కృష్ణ, కాపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ చర్చకు సిద్ధమా..? : టిడిపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి



**పెదపూడి, జులై 6, (ప్రభాతవార్త):** అనపర్తి మండలం దుప్పలపూడి, పెదపూడి మండలం రామేశ్వరం గ్రామంలో కొత్తగా వెలసిన దేవుడు కొన్ని విమర్శలు చేశారని, నేను చేసిన అవినీతి అన్నింటికీ ఆయన ఆధారాలు చూపించినట్లుగా, నా వద్ద కూడా ఆయన అవినీతి చిట్టా ఉందని, వాటిని ఆధారాలతో సహా చూపిస్తానని రాష్ట్ర టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన టిడిపి పార్టీ కార్యకర్తలతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా వెలిసిన దేవుడు నాపై ఆరోపణలు సరేనని, మీ అవినీతి ఆధారాలు డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌తో సహా నిరూపిస్తానని సవాల్ విసిరారు. నేను అధికారంలో ఉన్నప్పుడు, లేనప్పుడు కూడా నాపై లేని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మీరు మైనింగ్ అక్రమాలు విషయాలపై ఇతర విషయాలపై సాక్షాత్తు కోర్టుకి ఆధారాలు చూపించానన్నారు. కోర్టు దీనిపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయించిందని గుర్తు చేశారు. ఎంక్వయిరీలో వాస్తవాలు బహిర్గతమయ్యాయన్నారు. అలాగే మీరు చేసే అవినీతిని ఆధారాలతో సహా బయట పెట్టడం జరుగుతుందన్నారు. అలాగే పలు సందర్భాల్లో పలు ఎంక్వయిరీలు కూడా వేయించారన్నారు. ఆ తర్వాత విజిలెన్స్ అధికారులు చేతులు ఎత్తివేయడం జరిగిందన్నారు. మళ్లీ పాడిందే పాటగా మాట్లాడటం సరికాదన్నారు. 2023లో సత్య ప్రమాణం రోజున బహిరంగ చర్చకు రావాలని అప్పుడే సూచించానని, దీనికి మీరు సమ్మతించలేదని సూచించారు. దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలంటే డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు దత్తుడు శ్రీను, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, పెదపూడి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సత్తిబాబు, జిల్లా సాంస్కృతిక విభాగ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగజ్జీవన్ రామ్‌కి భారత రత్న ప్రకటించాలి

**అమలాపురం, జులై 6, (ప్రభాతవార్త):** భారతదేశ మాజీ ప్రధాని,సంఘ సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతి అమలాపురం సెంటర్లో ఘనంగా నిర్వహించారు. డా.బాబూ జగజ్జీవన్ రామ్ ఉద్యోగుల సంఘం, మాదిగల పొలిటికల్ జెఏసి ఆధ్వర్యంలో స్టానిక గడియార స్తంభం సెంటర్‌లో మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మడికి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.ఎల్.సి బొమ్మి ఇజ్రాయిల్ హాజరై జగజ్జీవన్ రాంకి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో 30 సంవత్సరాలు ఏకధాటిగా కేంద్ర మంత్రిగా పనిచేసిన ఘనత బాబుజీకే దక్కుతుందని అనేక మంత్రి పదవులు చేసిన బాబుజికి ఇంతవరకు భారతరత్న ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం బాబుజికి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నెంబర్ యార్లగడ్డ రవీంద్ర, ఆకుమర్తి సత్యనారాయణ, నూటుకుర్తి మూర్తి,



నవుండ్రు రమేష్, మంద దుర్గారావు తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని బుద్ధ విహార్ వద్ద వున్న విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ అధ్యక్షులు బోణం సత్యవరప్రసాద్, కొమ్మూరి వెంకటచల ప్రసాద్, మోకా సుబ్బారావు, రేకపల్లి సూరిబాబు, చింతలపూడి సత్తిబాబు, బులియన్ అధ్యక్షుడు మేడిచర్ల త్రిమూర్తులు,వాసిరెడ్డి సుబ్రహ్మణ్యేశ్వరరావు, రాయుడు నాని,బొంతు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పాడ హార్బర్ మంజూరు చేసింది : టిడిపి

### - నిబంధనలు సాంకేతిక, మార్పుపై హైకోర్టును ఆశ్రయిస్తాం - హార్బర్లు, జెట్టీలు 80 శాతం నిధులు కేంద్రానివే : మాజీ ఎమ్మెల్యే వర్మ, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



**యు.కొత్తపల్లి, జులై 6, (ప్రభాతవార్త):** ఉప్పాడ మేజర్ హార్బర్ నిర్మాణానికి రూ.250 కోట్లు మంజూరు చేసింది ముమ్మాటికి అప్పటి టిడిపి ప్రభుత్వమేనని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్మాణంలో ఉన్న ఉప్పాడ మేజర్ హార్బర్ పనులను మాజీ మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలోనే హార్బర్‌కు నిధులు మంజూరు చేయడం జరిగిందని, ప్రభుత్వం మారడం వలన శంకుస్థాపన చేసే అవకాశం వైసీపీకి వచ్చిందన్నారు. మత్స్యకారుల ప్రాణాలను హరించే విధంగా నిర్మాణం నాసిరకంగా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బోటు ల్యాండింగ్, కెనాల్ సైజు తక్కువగా ఉన్న కారణంగా కెరటాల తాకిడికి బోట్లు తిరగబడి మత్స్యకారులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రస్తుత పిఠాపురం ఎమ్మెల్యే కాకినాడ ఎంపీ వంగా గీత విశ్వనాధులు కమిషన్లు చూసుకుంటున్నారే తప్ప మత్స్యకారుల ప్రాణాలను పట్టించుకోవడం లేదని తీవ్ర ఆరోపణలు చేశారు. అంతేకాకుండా ముందున్న డిజైన్, నిర్మాణాన్ని కాదని సి ఆర్ జెడ్ నిబంధనలను, సాంకేతికతను మార్చడంపై హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ హార్బర్లు, పోర్టులు, జెట్టీలు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 80 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం నిధులు మంజూరు చేస్తాయి. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులు మంజూరు చేయకపోవడంతో మచిలీపట్నం, నిజాంపట్నం, నెల్లూరుతో పాటు పలు హార్బర్ల నిర్మాణాలు నిలిచిపోయాయి. అరబిందో ఫార్మా బల్క్ డ్రగ్ పరిశ్రమ కారణంగా మత్స్యకారుల జీవనం ప్రశ్నార్ధకం అవుతుంది. గతంలో తాము దివిస్ ను రద్దు చేశామని గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వ హయాములో మత్స్యకారులకు వలలు, బోట్లు సబ్సిడీపై ఇచ్చామని, ప్రస్తుత ప్రభుత్వం వారినిగాలికి వదిలేసింది. టిడిపి అధ్యక్షుడు చంద్రబాబుతో చర్చించి ప్రత్యేక కమిటీ వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతామన్నారు. సీఎంకు బటన్ నొక్కడం తప్ప ప్రజా సమస్యలు పట్టవని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనిశెట్టి సత్యానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరునిగా వెంకటేశ్వర స్వామి

**అమలాపురం రూరల్, జూలై 6, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామ పరిధి బిళ్ళవారి వీధిలో వేంచేసి యున్న శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు ఆషాడమాసం సందర్భంగా శాకాంబరునిగా గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. పాండురంగ విట్టల భజన సమాజం ఆధ్వర్యంలో భాగ్యలక్ష్మి రత్నం, భోజనపల్లి అమ్మాజీల పర్యవేక్షణలో స్వామివార్లను ఎంతో సుందరంగా అలంకరించారు. సాంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమ, పళ్ళు, పువ్వులు, గాజులు, చీర, జాకెట్లతో అమ్మవార్లకు సారె సమర్పించారు. తొలుత గోవింద నామస్మరణల నడుమ భారీ ఊరేగింపుతో వెంకన్న సన్నిధికి చేరుకున్నారు. స్వామివారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వామివార్లను కూరగాయలతో అలంకరించి శాకంబరునిగా తీర్చిదిద్దారు. స్వామివార్లను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అంకం హిమ భారతి, పీకే రావు, మాజీ ఎంపీపీ ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ శ్రీనివాస బాలమిత్ర సంఘం ప్రతినిధులు చింతపట్ల బాబు, బిళ్ళ విశ్వేశ్వరరావు, అంకం పెదరాజు, బళ్ళ సాయి తదితరులు పాల్గొన్నారు.




## బాబూ జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతి



**మామిడికుదురు, జులై 6, (ప్రభాతవార్త):** స్వాతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని డా.బాబూ జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతిని మామిడికుదురులో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎం.ఎస్.పి. జిల్లా అధికార ప్రతినిధి నూటుకుర్తి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈసందర్భంగా స్థానిక సెంటర్లో ఉన్న ఆయన నిలువెత్తు విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బాబూ జగ్జీవన్ రామ్ భారత దేశానికి చేసిన సేవలను గుర్తించి ఆయనకు భారతరత్న బిరుదు ఇచ్చి సత్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ముసూడి నరసింహస్వామి, సిర్రా శ్రీనివాసరావు, పెదపూడి నాగరాజు, ఉంద్రాజవరపు శివ, తవిటికి బాలకృష్ణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గెడ్డం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి అప్పన శ్రీరామకృష్ణ, టీడీపీ నాయకుడు చుట్టుగుల్ల కిషోర్, తోట వెంకన్న, మెండా వెంకటేశ్వరరావు, తోలేటి రాజు, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## పందులను బహిరంగ ప్రదేశాల్లో వదిలితే చట్టపరమైన చర్యలు: డిఎల్పిఓ బొజ్జిరాజు



**అంబాజీపేట, జులై 6, (ప్రభాతవార్త):** పందులను బహిరంగ ప్రదేశాలలో వదిలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పందుల పెంపకందారులను డిఎల్పిఒ పి.బొజ్జిరాజు హెచ్చరించారు. మండలంలోని మాచవరం పంచాయతీ కార్యాలయంలో రైతులు, పందుల పెంపకందారులతో పంచాయతీ కార్యదర్శి కుమార్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ బొజ్జిరాజు మాట్లాడుతూ వ్యవసాయ క్షేత్రాలలో విచ్చలవిడిగా తిరుగుతూ పంటలను నాశనం చేస్తున్న పందులను వాటి పెంపకం దారులు ఐదు రోజుల్లోగా బహిరంగ ప్రదేశాలలో తిరగకుండా కట్టడి చేయాలని, లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పందులు స్వైర్య విహారం చేస్తూ తరచూ నివాస గృహాల మధ్య సంచరిస్తూ భయభ్రాంతులకు గురిచేయడంతో పాటు పంటలను ధ్వంసం చేస్తున్నాయని, దానివల్ల తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. పలుమార్లు పందుల పెంపకందారులతో అధికారులు చర్చలు జరిపినా ప్రయోజనం లేదన్నారు. రైతులు నష్టపోకుండా పందులను అరికట్టాలని డీఎల్పీవోను కోరారు. దీనిపై డీఎల్పీవో స్పందించి ఐదు రోజుల్లోగా ఎవరి పందులు వారు జాగ్రత్త చేసుకోవాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. పందుల వల్ల పంటలకు నష్టం జరిగితే పూర్తి బాధ్యత వహించేందుకు, అధికారులు తీసుకునే చర్యలకు బాధ్యులమని పందుల పెంపకందారులు తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో ఈఓపిఆర్డి బి.మమత,రైతులు కొర్లపాటి కోటబాబు, నక్కా భాస్కరరావు, మట్టపర్తి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్‌లోనే కాదు సందులోను అదే పరిస్థితి



**తాళ్ళపూడి, జులై 6, (ప్రభాతవార్త):** మండల కేంద్రమైన తాళ్ళపూడిలో మెయిన్ రోడ్‌లోనే కాదు, వీధుల్లో కూడా రోడ్ పైనే నిలిచిపోవటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మాంటిస్సోరీ సందులో గతంలో నీరు పోయే మార్గం లేక ప్రజలు ఇబ్బంది పడేవారు. ఇటీవల డ్రైనేజీ కట్టడం వల్ల సమస్య తీరిపోగా, అదే వీధిలో అండర్ గ్రౌండ్ డ్రైన్ ఉన్న మరో ప్రాంతంలో ఇంటి వాడుక నీరు మొత్తం రోడ్ మీదకే వదిలేవేస్తున్నారు. ఈ నీరు ఎటూ వెళ్ళక నాచుపట్టి అనారోగ్యకరరకంగా మారింది. ఇక మెయిన్ రోడ్‌లో గత 10 రోజులుగా నిలిచిపోయిన నీటితో ఆ ప్రాంతం చెరువును తలపిస్తోంది. మండల కేంద్రం కావటంతో చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజలు సంధుల్లో నుండి ప్రయాణం చేయవలసి వస్తుంది. ఏది ఏమైనా ప్రజల సంరక్షణ బాధ్యత పంచాయతీదే కాబట్టి పాలకులు, అధికారులు స్పందించి గట్టి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# డబ్బింగ్ కంప్లీట్ చేసిన 'భోళాశంకర్'

మెగాస్టార్ చిరంజీవి, మెహర్ రమేష్ దర్శకత్వంలో చేస్తున్న మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళాశంకర్'.. టీజర్‌తో తన వింటేజ్ స్టైలిష్ మాస్ అవతార్‌లో మెగాస్టార్ కన్పించి ఆశ్చర్యపరిచారు.. ఇటీవల ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. తాజాగా మెగాస్టారన చిరంజీవి డబ్బింగ్ పూర్తిచేశారు. ఈసంద ర్భంగా డబ్బింగ్ స్టూడియో నుంచి ఫొటోలు అభిమానులతో పంచుకున్నారు. సినిమా రూపుదిద్దు కున్న



తీరు చాలా ఆనందంగా ఉంది.. ఈ ఫైర్‌మాస్ ఎంటర్‌టైనర్ కచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.. మీ క్యాలెండర్‌లను మార్క్ చేసుకోండి.. థియేటర్లలో కలుద్దాం.. భోళాశంకర్ ఆగస్టు 11 అని మెగాస్టార్ ట్వీట్ చేశారు.. ఇటీవలే విడుదలైన ఈచిత్రం టీజర్‌కు అదిరిపోయే స్పందన వచ్చింది. సినిమాలోని ఫస్ట్ సింగిల్ ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. మిగిలిన పాటలు ఒకదాని తర్వాత ఒకటి విడుదలకానున్నాయి.. మహతిస్వరసాగర్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు.. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# లైకా ప్రొడక్షన్స్ కొత్త చిత్రం

సినీ ప్రేమికులకు ఎప్పటికపుడు భారీచిత్రాలు, విజువల్ వండర్స్ చిత్రాలనేకాదు, వైవిధ్యమైన కాన్సెప్ట్ మూవీస్‌ను అందిస్తున్న అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్.. ఓవైపు స్టార్ హీరోలు, దర్శకులతో సినిమాలు చేస్తూనే మరోవైపు యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటంలో ఈసంస్థ ఎపుడూ ముందుంటుంది.. తాజాగా తమ బ్యానర్‌లో కొత్త సినిమాను రూపొందిస్తున్నట్టు అధికారిక ప్రకటన జారీ చేసింది.. ఈసిఇమాను డైరెక్ట్ చేయబోయేది ఎవరో కాదు. మోస్ట్ హ్యాపెనింగ్ డైరెక్టర్



జూడ్ అంథని జోసెఫ్. రియల్ కాన్సెప్ట్‌తో 2018 వంటి ఓ విభిన్నమైన సినిమాను తెరకెక్కించిన జూడ్ అందరి దృష్టిని ఆకర్షించారు.. ఈ నిజ ఘటనను కళ్లకు కట్టినట్టు చూపించిన అంథని మరో డిఫరెంట్ మూవీతో ప్రేక్షకులను మెప్పించటానికి రెడీ అయ్యారు. ఈసారి ఆయనతో లైకా ప్రొడక్షన్స్ సంస్థ చేతులు కలిపింది.. కచ్చితంగా ప్రేక్షకుల అంచనాలను పెంచేలా ఓ మెస్మరైజింగ్ మూవీతో రాబోతున్నారు. త్వరలోనే ఈసినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామని లైకా ప్రతినిధులు తెలిపారు.

# శబరీష్ నంద కొత్త చిత్రానికి అమీర్ విషెస

లేడీ సూపర్‌స్టార్ నయనతార 'ఐరా' , మద్రాస్ టాకీస్ ప్రొడక్షన్స్ 'నవరస' సిరీస్‌లో పనిచేసిన దర్శకుడు శబరీష్ నంద కొత్త చిత్రానికి సైన్‌చేశారు.. ఆసక్తికరమైన కథాంశంతో ప్రముఖ తారాగణంతో ఈచిత్రం రూపొందనుంది.. ఇంతకుముందు హాట్‌స్టార్ కోసం విఆర్ ప్రెగ్నెంట్ అనే వెబ్‌సిరీస్ చేశారు శబరీష్ నంద.. దీనికి మంచి స్పందన వచ్చింది.. ఇపుడు దర్శకుడు శబరీష్ ఏఆర్, జెఎస్ఎం ప్రొడక్షన్స్ జాఫర్ సాదిక్, ఎంపరర్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇర్ఫాన్ మాలిక్‌తో కలిసి చేతులు కలిపారు. విభిన్నమైన స్క్రిప్టుతో ఆకట్టుకునే వసంత్‌రవి చిత్రంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. వసంత్‌రవి గత సినిమాలు తరమణి, రాకీ ఇటీవల విడుదలైన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.. టాలీవుడ్‌లో పేరు తెచ్చుకున్న మెహ్రీన్ ఫిర్జాదా ఈసినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది..




ధనుష్ నటించిన పట్టాస్ చిత్రంలో ఆమె ప్రధాన పాత్ర పోషించింది. అజిత్‌కుమార్ హీరోగా నటించిన విశ్వాసం సినిమాలో కూతురి పాత్రలో కన్పించిన అనిఖా సురేంద్రన్ ఈచిత్రంలో కీలకపాత్రలో కన్పించనున్నారు. సునీల్ ఒక ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. కొరియోగ్రాఫర్ కళ్యాణ్ ఈచిత్రంలో బ్యాడ్ పోలీసు పాత్రను చేయబోతున్నారు. ఇంకా పేరు ఖరారు కాని ఈసినిమా పూజ చెన్నైలో జరిగింది. దర్శకుడు అమీర్ పూజాకార్యక్రమంలో పాల్గొని యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో ఈచిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది.




**ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య కలిసి నటించిన మూవీ బేబీ.. కలర్‌ఫొటో లాంటి నేషనల్ అవార్డు సినిమాను ప్రొడ్యూస్ చేసి సాయి రాజేష్ దర్శకత్వంలో బేబీ అనే సినిమా రాబోతోంది. ఇక ఈ ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్ ఇప్పటికే సూపర్‌హిట్ అయిన సంగతి తెలిసిందే. ఈనెల 14న ఈచిత్రం విడుదల కాబోతోంది. ఈ క్రమంలో చిత్ర నిర్మాత ఎస్‌కెఎన్ తన పుట్టినరోజు సందర్భంగా 'బేబీ' విశేషాలను పంచుకున్నారు. ఆయన మాటల్లోనే..**

గత ఐదేళ్ల నుంచి రివర్స్ లెక్కపెడుతున్నా. నాకు పుట్టినరోజు వేడుకలు చేసుకోవటం పెద్దగా ఇష్టం ఉండదు.. ఈసారి బేబీ మూవీ ఉండటంతో ప్రత్యేకమైంది.. ఈసినిమా హై ఇంటెన్స్ ఎమెషనల్ ప్రేమకథ.. సంగీతం కూడా చాలా బాగుంటుంది.. ఈ మధ్యకాంలో ఈస్థాయి చిత్రాల్లో బెస్ట్ మ్యూజిక్ అని చెప్పొచ్చు. సీన్స్, డైలాగులు చాలా కొత్తగా ఉంటాయి. ఈసినిమాలో ఇదివరకు చూడని సీన్లు, చూడని పరిస్థితులు ఉన్నాయి.. ఆ పరిస్థితులను దర్శకుడు తీర్చిదిద్దిన విధానం నచ్చింది. ఆ విధానం నచ్చే నేను ట్యాక్సీవాలా తర్వాత కొంత గ్యాప్ తీసుకుని ఈ సినిమానే చేయాలని అనుకున్నా.. ఇది వరకు నేను కాంబినేషన్‌లో చాలా సినిమాలు చేశా కానీ ఈసినిమాను సోలో నిర్మాతగా చేయాలనిఫిక్స్ అయ్యా.. ముగ్గురు మధ్య జరిగే సీన్లలో కొత్త అప్రోచ్ ఉంటుం ది.. ఇంటర్వెల్ ముందు పెద్ద షాక్ ఉంటుంది.. ఈ షాక్ నచ్చే సినిమాను నేను చేయాలని ఫిక్స్ అయ్యా.. విజయ్ దేవరకొండతో ట్యాక్సీవాలా చేస్తున్నపుడే సాయి రాజేష్ కథ చెప్పాడు.. అపుడే నా తర్వాతి సినిమా ఇదే అని చెప్పా. కరోనాతో రెండేళ్లు సినిమాలు ఎవరూ తీయకపోవటంతో గ్యాప్ వచ్చింది. ఒకటిన్నర సంవత్సరం మేకింగ్‌లో ఉంది..డైరెక్టర్



## నా కథ అనుకుని బరువెక్కిన గుండెతో వెళతారు

మారుతి కూడ ఈసినిమాలో ఓ పార్ట్‌నర్.. నేను, బన్నీవాసు , మారుతి, యూవీ క్రియేషన్స్ వంశీ సినిమాల్లోకి రాకుముందు నుంచి స్నేహితులం.. డిస్ట్రిబ్యూషన్ చేసేవాళ్లం.. మిర్చితో వంశీ ప్రొడ్యూసర్ అయ్యాడు. 100 పర్సంట్ సినిమాతో వాసు, ఆ తర్వాత మారుతి డైరెక్టర్ అయ్యాడు. మేం అందరం కథలు వింటాం.. ఈసినిమా స్టోరీ అందరికీ బాగా నచ్చింది. నాజీవితంలో అన్ని లవ్ ఫెయిల్యూర్స్,, అందుకే ఎక్కువ ప్రేమకథ సినిమాలు చూస్తుంటా... నాకు రెండేళ్లు ఒకే సినిమాతో ఆ సెట్‌లో ఉండటం అలవాటు.. ఇక నుంచి ఏడాదికి రెండు సినిమాలు తీయాలని అనుకుంటున్నా.. కరోనా టైమ్‌లో ఒకే చేసిన కథలన్నీ ఇక నుంచి రాబోతున్నాయి.. రెండు సినిమాలు థియేటర్లలో ఒకటి సెట్‌లో ఉండాలని ఫిక్స్ చేసుకున్నా.. భవిష్యత్తులో డైరెక్షన్ జోలికి వెళ్లను.. జర్నలిస్టులా కెరీర్ ప్రారంభించటంతో ఓ క్రమశిక్షణ వచ్చింది. ముందు ప్లానింగ్ అయిపోయింది.. నేను ఎపుడూ ప్రొడ్యూసర్‌గా కాకుండా కామన్ ఆడియన్‌గా ఫీలవుతా... బేబీ సినిమాపై నమ్మకం ఉంది.. సినిమా చూసి బయటకు వెళ్లేటపుడునా కథ అనుకుని బరువెక్కిన గుండెతో వెళతారు.. బన్నీగారు ప్రత్యేకంగా ప్రమోషన్స్‌కు రావల్సిన అవసరం ఉంది.. ఆయనది నాది విడదీయలేని అనుబంధం.

# ప్రైమ్‌వీడియో 'మైత్రి' ఫీమేల్ ఫస్ట్ కలెక్టివ్ మొదటి సెషన్

ప్రైమ్ వీడియో తాజాగా తన మైత్రి: ఫీమేల్ ఫస్ట్ కలెక్టివ్ మొదటి సెషన్‌ను విడుదలచేసింది.. గత ఏడాది ప్రారంభించిన ఈ కలెక్టివ్, భారతీయ మీడియా, వినోద పరిశ్రమ నుంచి మహిళలు తమ అనుభవాలు, సవాళ్లు, విజయాల గురించి చర్చించుకోవటం జరిగింది.. ఒక సానుకూల మార్పు గురించి తమ దృక్పథాన్ని అందించటం కసం సమావేశమయ్యేందుకు ఒక సురక్షితమైన చోటును సృష్టించుటకు చేసిన ప్రయత్నమే ఇది..ఈ సెషన్ దేశవాప్తంగా అనేక వినోద



పరిశ్రమల నుంచి 8మంది ప్రముఖ మహిళలు నటించారు. ఇందులో అనేక భాషల్లో నటించిన మాళిక మోహనన్, ఐశ్వర్య రాజేష్, మధు వంటి బహుమతి గ్రహీతల నుంచి తెర వెనుక చెరగని గుర్తులు వేసిన మహిళల వరకు, రచయిత, షో రన్నర్ మరియు నిర్మాత రేష్మ ఘటల, రచయిత, దర్శకురాలు స్వాతి రఘురామన్, సినిమాటోగ్రాఫర్ యామిని కృష్ణమూర్తి, అపర్ణ పురోహిత్, క్రియేటర్, మైత్రి మరియు హెడ్ ఆఫ్ ఇండియా ఒరిజినల్స్ , ప్రైమ్ వీడియో మరియు స్మృతి కిరణ్, మైత్రి క్రియేటర్, క్యూరేటర్ మరియు వ్యవస్థాపకురాలు పోల్కా డాట్స్ బాక్స్ మొదలైన వారున్నారు. వ్యక్తిగత కథనాలను పంచుకుంటూ పాల్గొన్నవారు చిత్ర పరిశ్రమలో లింగ విభేదాల గురించి స్టీరియోటైపింగ్ , వర్ణవాదం, వయోవివక్ష, మొదలైన వాటితో సహా, మహిళా వృత్తి నిపుణులు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి చర్చించారు.

# అపుడు 'లెజెండ్' ఇపుడు 'రుద్రంగి': జగపతిబాబు

జగపతిబాబు ముఖ్యపాత్రలో నటించిన రుద్రంగి.. అనే సినిమా ప్రేక్షకులకు ముందుకు రాబోతోంది. అజయ్ సామ్రాట్ దర్శకత్వం వహించిన ఈచిత్రంలో మమత మోహన్‌దాస్, విమల రామన్‌లు నటించారు. రసమయి బాలకిషన్ నిర్మించిన ఈచిత్రం ఈనెల7న విడుదల కానుంది. ఈ క్రమంలో యూనిట్ మీడియాతో ముచ్చటించింది. జగపతిబాబు మాట్లాడుతూ, రుద్రంగి మూవీ ప్యాషన్‌తో చేశానని అన్నారు. డైరెక్టర్ కథ చెప్పిన విధానం, కాన్ఫిడెంట్ నచ్చిందన్నారు. మనసులో ఒకే అనుకున్నానని, కానీ కొత్త ప్రొడ్యూసర్ , కొత్త డైరెక్టర్ చేయగలరా అని అనుకున్నానని అన్నారు. బడ్జెట్ ఎక్కువగా ఉన్న మూవీ నేను అనుకున్న దాని కంటే ఎక్కువ అయ్యిందన్నారు. ఈ



సినిమా పోరాటానికి సంబంధించింది కాదని, వాయిలెంట్ ఫ్యామిలీ డ్రామా అన్నారు. మహిళల మధ్యన, భర్తల మధ్య , భార్యల లవర్స్ మధ్య ఎలా జరుగుతుందనేది కథ అన్నారు. కొత్తగా ఉంటుందన్నారు. ఇందులో నాది వైల్డ్ క్యారెక్టర్ అన్నారు.. ఆ రోజుల్లో ఆ దొరలు, ఆ బానిసలు ఎలా ఉంటారనేది ఉంటుందన్నారు. మూడేళ్ల సినిమాలు లేకుండా ఇంట్లో కూర్చున్నపుడు లెజెండ్ అవకాశం వచ్చిందని, బోయపాటి శ్రీను సాలిడ్ క్యారెక్టర్ ఇచ్చారన్నారు. బాలయ్యగారు నాయకుడు ఎవరు, ప్రతినాయకుడు ఎవరు అని పట్టించుకోరు,, ఆయన కాన్ఫిడెంట్‌గా వెళ్లిపోతుంటారు.. ఆయన నన్న బాగా ఎంకరేజ్ చేశారని అన్నారు. క్యారెక్టర్‌లో మంచి దుమ్ము ఉంటుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు అజయ్ సామ్రాట్, నిర్మాత రసమయి బాలకిషన్ మాట్లాడారు.

# 'విటి13' యాక్షన్ షెడ్యూల్ కంప్లీట్

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ 'విటి13' టీం కొన్ని రోజులుగా అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఒక ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న మూడో షెడ్యూల్ షూటింగ్ పూర్తయింది.. ఈచిత్రానికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మేకర్స్ రివీల్ చేసి పోస్టర్‌లో వరుణ్‌తేజ్ యుద్ధవిమానం ముందు నిలబడి ఉన్న ఐఎఎఫ్ అధికారిగా కన్పించారు.. ప్రముఖ నిర్మాణ సంస్థ సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసెన్స్ పిక్చర్స్



కలిసి రూపొం దిస్తున్న ఈ యాక్షన్ డ్రామా టైటిల్‌ను త్వరలో అనౌన్స్ చేయనున్నారు. భారీ అంచనాలున్న ఈచిత్రాన్ని డిసెంబర్‌లో విడుదల చేసేందుక మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. మాజీ మిస్ యూని వర్స్ మానుషి చిల్లార్ ఈచిత్రంలో రాడార్ ఆఫీసర్ పాత్రలో కన్పించనున్నారు. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈచిత్రం షూటింగ్ హైదరాబాద్‌లోని అన్నపూర్ణ 7 ఎకర్స్‌లో శరవేగంగా జరుగుతోంది.. ఒక మేజర్ యాక్షన్ సీక్వెన్స్‌ను భారీస్థాయిలో చిత్రీకరిస్తున్నారు. వరుణ్‌తేజ్ డాషింగ్‌గా కన్పిస్తున్న కొన్ని స్టిల్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. నందకుమార్ అబ్బినేని సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# రెజీనా 'నేనేనా' రిలీజ్‌కు రెడీ

2012లో రిలీజైన ఎస్ఎంఎస్ (శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు సినీ రంగంలో అడుపెట్టారు రెజీనా కసాండ్రా... తన అందం, అభినయంతో అతి తక్కువ కాలంలోనే వరుస ఆఫర్లను అందిపుచ్చుకుంటూ ఫ్యాన్‌బేస్‌ను పెంచుకున్నారామె.. ముఖ్యంగా రొటీన్ లవ్‌స్టోరీ, కొత్త జంట, పిల్లా నువ్వులేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్‌సేల్ వంటి చిత్రాలతో మంచి పేరు సాధించుకున్నారు.. రెజీనా ప్రస్తుతం ఆపిల్ ట్రీ స్టూడియోస్ ప్రొడక్షన్‌లో సూర్పనగై అనే సినిమా చేస్తున్నా



రు. కార్తీక్‌రాజు దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో అక్షరగౌడ, ఆలీఖాన్, జైప్రకాష్ వంటి కీలక నటులు నటిస్తున్నారు. శ్యామ్‌సి.ఎస్ సంగీతం అందిస్తున్నారు. అన్ని పనులను పూర్తిచేసుకున్న ఈచిత్రం ఈనెల చివరి వారంలో రిలీజ్‌కు సిద్ధమవుతోంది.. జాంబిరెడ్డి సినిమాతో మంచి హిట్ అందుకున్న ఆపిల్ ట్రీ స్టూడియోస్ ప్రొడక్షన్‌పై ఈచిత్రం తెరకెక్కింది.



ఆపాదమస్తకం అందంగా మెరిసిపోవాలని అందరికీ ఉంటుంది. అందుకోసం మేకప్‌ను కూడా ఆశ్రయిస్తూ ఉంటాం. ఈ క్రమంలో కొందరు మేకప్ ఉత్పత్తులు, అందులో ఉపయోగించే బ్రష్‌లను సైతం ఇతరులతో పంచుకొంటూ ఉంటారు. మీరూ అంతేనా? అయితే జాగ్రత్త! అలా చేయడం వల్ల చర్మానికి హాని కలిగే అవకాశాలు చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు.

# ఇవి ఇతరులతో పంచుకుంటే ఇబ్బందులే!



**మరి, సౌందర్య సంరక్షణల భాగంగా ఏయే ఉత్పత్తులను ఇతరులతోపంచుకోకూడదో తెలుసుకుందామా..**

స్నేహితులు లేదా బంధువుల్లో ఎవరివైనా లిఫ్‌స్టిక్/లిప్‌గ్లాస్/మేకప్ బ్రష్.. ఇలా ఏది కనిపించకపోయినా వెంటనే పక్కనున్న వాళ్లు ఇదిగో నాది తీసుకో అంటూ అందించడం లేదంటే మనమే వాళ్లను అడగడం సర్వసాధారణమే. అయితే ఆ క్షణానికి అందంగా కనిపించడానికి అది ఉపయోగపడినా ముందు ముందు మాత్రం సౌందర్యపరంగా చాలా నష్టాలే ఎదుర్కోవాల్సి రావచ్చు. అందుకే సౌందర్య సంరక్షణలో భాగంగా కొన్ని ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.

**పౌడర్ రూపంలో ఉంటే....** మేకప్‌లో ఉపయోగించే ఫౌండేషన్, ఐ షాడో.. వంటివి కొన్ని పౌడర్ రూపంలో కూడా ఉంటాయి. అయితే వీటిని ఒకరి కంటే ఎక్కువమంది చేతితో తాకినా లేదా బ్రష్‌తో అప్లై చేసుకున్నా అందులో బ్యాక్టీరియా చేరే అవకాశాలు ఎక్కువ. ఫలితంగా మొటిమలు రావడం, చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు దరిచేరడం. వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి పౌడర్ రూపంలో ఉన్న ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.


**లిఫ్‌స్టిక్/లిప్‌గ్లాస్...** చాలామంది రంగు బాగుందనో లేక మంచి లుక్ ఇస్తుందనో ఇతరుల లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్ ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఇతరులవి మనం ఉపయోగించడం వల్ల వాటిపై ఉన్న బ్యాక్టీరియా మన అధరాల పైకి చేరే అవకాశాలు లేకపోలేవు. అలాగే మన అధరాలపై ఉన్న తేమలో ఉండే బ్యాక్టీరియా కూడా వాటికి తోడై పెదాలకు హాని కలిగించవచ్చు. కాబట్టి ఇవి కూడా ఎవరిని వారే ఉపయోగించుకోవడం శ్రేయస్కరం.

**కళ్ల సంబంధిత ఉత్పత్తులు...** ఐషాడో, మస్కారా, ఐ లైనర్.. వంటి ఐ మేకప్ ఉత్పత్తులను చాలా జాగ్రత్తగా ఉపయోగించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఇతరుల ఐ మేకప్ ఉత్పత్తులు ఉపయోగించేటప్పుడు వారికి ఏమైనా కళ్ల సంబంధిత ఇన్ఫెక్షన్లు ఉంటే అవి మనకు కూడా వచ్చే అవకాశాలు లేకపోలేవు. అలాగే ఆ ఉత్పత్తుల్లోని బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రబడడం, నీళ్లు కారడం, మండడం.. వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి.

**మూతలు ఉండేవి....** కొన్ని రకాల క్రీమ్‌లు, పౌడర్లు.. మూతలు ఉండే చిన్న చిన్న సీసాల్లో లభ్యమవుతుంటాయి. వీటిని కూడా ఇతరులతో పంచుకోకూడదు. అలా షేర్ చేసుకోవడం వల్ల వారు ఉపయోగించినప్పుడు వారి చేతుల్లో ఉండే హానికరక బ్యాక్టీరియా ఈ ఉత్పత్తుల్లోకి చేరుతుంది. అవి మనం వాడడం వల్ల మన చర్మానికి కూడా నష్టం వాటిల్లుతుంది.

**మేకప్ బ్రష్‌లు....** మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను కూడా ఇతరులతో పంచుకోకూడదు. ఇతరులు వాటిని ఉపయోగించినప్పుడు వారి చర్మం మీద ఉండే బ్యాక్టీరియా క్రిములు, వంటివి మేకప్ ఉత్పత్తుల్లోకే కాదు.. వాటిని తిరిగి మనం ఉపయోగించినప్పుడు మన చర్మం మీదకు కూడా చేరతాయి. కాబట్టి మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడంతో పాటు ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.

**ఇవి కూడా..** లిక్విడ్ ఫౌండేషన్, లిక్విడ్ ఐ లైనర్, క్రీమ్ రూపంలో ఉండే ఉత్పత్తులు, నెయిల్ పాలిష్,



హెయిర్ బ్రష్‌లు, క్లెన్సింగ్‌కి ఉపయోగించే స్పాంజ్‌లు, మేకప్ వేసుకోవడానికి వాడే పఫ్‌లు, ఐ లాష్ కర్లర్, ట్వీజర్స్, ప్లక్కర్స్, లిప్‌బామ్, స్నానానికి ఉపయోగించే ఉత్పత్తులు, సాధనాలు.. మొదలైనవన్నీ ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది. ❑

# కలల సాధన సాధ్యమే !

ఆమె సాధారణ విద్యార్థి. కష్టపడి ఉద్యోగం సాధించినా.. బాబు పుట్టాక దాన్నీ మానేశారు. గృహిణిగా ఏడేళ్లు కొనసాగాక ఆవిడ మనసు వ్యాపారం వైపు మళ్లింది. ఇంట్లో మామూలుగా మొదలై అదిప్పుడు దాదాపు రూ. 200 కోట్ల వ్యాపారమైంది. అంతేనా స్టార్టప్‌లకు వ్యాపార పాఠాలూ చెబుతున్నారామె. ఇదంతా ఎలా సాధ్యమైందంటే హరిణి ప్రయాణాన్ని తెలుసుకోవాల్సిందే !



ప్రముఖ బ్యాంకులో ఉద్యోగం. మంచి స్థాయికీ ఎదిగారు హరిణి శివకుమార్. కానీ తన కలల పంట అయిన బాబుకి డౌన్‌సిండ్రోమ్ అని తెలిశాక కెరియర్ లక్ష్యాల్ని పక్కన పెట్టేశారు. కామర్స్‌లో డిగ్రీ చేసిన ఆమె పిల్లాడి కోసం స్పెషల్ ఎడ్యుకేషన్‌లో పిజి చేశారు. ఢిల్లీ, బెంగళూరు. హైదరాబాద్. వంటి నగరాలెన్నో బాబు చికిత్స కోసం తిరిగారు. వాడికి అయిదేళ్లు వచ్చాయి నోరు తెరిచి చెప్పలేక పోయినా.. అమ్మ కదా ! బాబుకి ఏదో సమస్యని అర్థమైంది. వైద్యుల దగ్గరికి తీసుకెళితే సబ్బులు, షాంపూల్లోని రసాయనాలు, కృత్రిమ సువాసనలు అలర్జీలే కాదు. మానసికంగా ఉద్రేక పరుస్తున్నాయన్నారు. దీంతో సహజ ప్రత్యామ్నాయాల కోసం వెదికారామె. అవేమీ సంతృప్తినివ్వలేదు. విదేశాల నుంచి తెప్పించుకోవడం కష్టమైంది. లాభం లేదనుకొని పరిశోధనలు చేసి, సొంత తయారీ ప్రారంభించారు. వాటిని స్నేహితులు, బంధువులకీ బహుమతిగా ఇస్తే.. వాళ్లకీ నచ్చి చేసివ్వమనేవారు.

**నాన్న మనసు కదిలి...** ఈమెది చెన్నై. అప్పటిదాకా ఏదో వ్యాపకంగా హరిణి ఇలా చేస్తోంది అనుకున్నా ఆమె నాన్న. కానీ స్కిన్‌కేర్ ఫార్ములేషన్, కాస్మెటిక్ సైన్స్ కోర్సులు కదివి, 2017లో 'సోప్‌వర్క్స్ ఇండియా' పేరుతో కంపెనీ నమోదు కూడా చేయించేసరికి సీరియస్‌గానే ప్రయత్నిస్తోందని అర్థమైంది. ఆయనకు దీంతో ఆయనా ఆమెతో చేతులు కలిపారు. 2019లో సంస్థ పేరునీ 'ఎర్త్ రిథమ్'గా మార్చారు. 'నిజానికి నా నిర్ణయం అంత తేలికేమీ కాదు. బాబు కోసమే ఉద్యోగాన్ని వదిలేశా. వాడి సంరక్షణ కోసం పడిన తాపత్రయమే సంస్థగా మారింది. అందరికీ సహజ ఉత్పత్తులు అందించాలనుకున్నా. మరి వ్యాపారమన్నాక కాలు బయటపెట్టాలిగా. వాడు నాతో తప్ప ఎవరితోనూ మాట కూడా కలిపేవాడు కాదు. వాడికి అన్యాయం చేస్తున్నానా అన్న ఆలోచనా వచ్చింది. వాడికి ఇబ్బంది అయితే ప్రత్యామ్నాయాలు వెదుకుదామనుకుంటూనే కొనసాగా. ఆశ్చర్యంగా వాడిలో చాలా మార్పు వచ్చింది. ఇతరులతో మాట్లాడటం, కలిసి పోవడం మొదలుపెట్టాడు. నా ఆలోచనలో మంచి ఉంది కాబట్టే, నాకిలా మేలు జరిగింది. అనిపించింది' అని గుర్తు చేసుకుంటారు హరిణి.

**పెట్టుబడులొచ్చాయి...** మొదట సబ్బులే.. తర్వాత క్రీములు షాంపూ.. రకరకాలు తీసుకొచ్చారు. అమెజాన్, నైకా వంటి వెబ్‌సైట్లలో అమ్మకం మొదలుపెట్టి, సొంత వెబ్‌సైట్‌నీ రూపొందించుకున్నారు. 'కొవిడ్‌లో ఆరోగ్య స్పృహ, సహజ ఉత్పత్తులకు పెరిగిన డిమాండ్ మాకు కలిసొచ్చింది. వ్యాపారం పెరుగుతోంది పెట్టుబడి ఎలా అనుకున్నప్పుడు ఎన్నో సంస్థలు ముందుకొచ్చాయి. నా ఒక్కదానితో మొదలైన సంస్థలో ఇప్పుడు వందలమంది పనిచేస్తున్నారు. అభివృద్ధి వేగంగానే జరిగింది. అంతమాత్రాన నా ప్రయాణం సులువేమీ కాదు. మంచి విద్యార్థిని కాదు. ఉద్యోగం మాని సబ్బులు తయారు చేస్తున్నప్పుడు 'ఇంతా చేసి సబ్బులమ్ముకుంటా' అన్న ప్రశ్నలెన్నో. నేనవేమీ పట్టించుకోలేదు. బాబు కోసంసబ్బుల తయారీ, మార్కెటింగ్ గురించి రిటైలింగ్ కోర్సు..ఇలా ఒక్కోటీ నేర్చుకుంటూ వచ్చా. ఇంటి వద్ద, ఎగ్జిబిషన్లలో నా ఉత్పత్తులను పరిచయం చేశా. ఇవాళ దాదాపు రూ.200 కోట్ల సంస్థగా ఎదగడం ఆనందంగా ఉంది' అనే హరిణి.. పర్యావరణంపై ప్రేమతో జీరో ప్లాస్టిక్ విధానాన్ని అనుసరిస్తున్నారు. ఫోర్బ్స్ జాబితాలోనూ స్థానం సంపాదించిన ఈమె. స్టార్టప్ సమ్మిట్‌లలో, వ్యాపార కళాశాలల విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. పెద్ద చదువులు, వనరులు లేవని వెనకడుగు వేయాల్సిన అవసరం లేదు. ఆత్మవిశ్వాసం, సాధించాలన్న పట్టుదల ఉంటే చాలు.. కలల సాధన సాధ్యమే! అందుకు నేనే ఉదాహరణంటూ యువతలో ఉత్సాహాన్నీ నింపుతున్న హరిణి టెడెక్స్ స్పీకర్ కూడా! ❑

# తక్కువతో ఎక్కువ ఆనందం..




మనలో చాలామందికి చూసిందల్లా కొనేయటం అలవాటు. అమ్మాయిలంటేనే నగలు, చీరలు, మేకప్ సామాన్లు ఇలా ప్రతీది కొనాలని పిస్తుంది. డబ్బు పొదుపు చేయటం అంటే సంపాదించి నట్టే అంటారు కదా! అందుకే ఖర్చు విషయంలో జాగ్రత్త వహించాలి. మంచి అనుభవాలతో.. వస్తువులు పోగుచేసుకోవటం కన్నా జ్ఞాపకాలు, అనుభవాలను పోగుచేసుకోవటం ఉత్తమం. కంటికి కనిపించినవన్నీ కొనేస్తుంటే డబ్బు వృథాతోపాటు చెత్తలా పేరుకుపోతాయి. కొన్ని వస్తువులు తాత్కాలికంగా ఆనందం ఇవ్వొచ్చు. కానీ దీర్ఘకాలంలో ఉపయోగం లేదు.

- తక్కువతో.. మనకు నిజంగా ఏది అవసరం. ఏది కాదు అనే పూర్తి అవగాహన ఉన్నప్పుడే జీవితంలో విజయవంతమవుతామట. చెప్పులు, దుస్తులు ఇలా ఏ వస్తువైనా సరే అవసరం ఉన్న మేర, అన్ని కాలాలకు నప్పేవి కొనుక్కుంటే ఉపయోగం ఉంటుంది.
- పనికిరానివి తీసేసి.. ముందుగా మనకు అవసరం లేవనుకున్నవ వాటిని తొలగించండి. ఇల్లు ఎంత శుభ్రంగా, ఎంత తక్కువ సామానుతో ఉంటే అంత అందం మనకు అవసరంలేని వాటిని అవసరమైన వాళ్లకు ఇవ్వాలి. ఎక్కువ ఖర్చు పెడతున్నామనే అంచాన మనకు పూర్తిగా ఉండాలి. పెట్టుబడులపై దృష్టి పెట్టాలి. విలువ తెలిసుకుని.. ఏ వస్తువు కొన్నా దాంతో బహుళ ప్రయోజనాలుండేలా చూసుకోండి. ఉదాహరణకులిప్ టింట్ ఉందనుకోండి. దాన్ని చీక్స్‌పై బ్లష్ చేసుకోడానికి ఉపయోగించుకోవచ్చు. అదే విధంగా కళ్ల మీద ఐషాడో గానూ వాడుకోవచ్చు. అలా ఏ వస్తువు కొన్నా ఆలోచించి కొంటే ఉత్తమం. ❑

# తినకపోయినా.. ఏమిటిలా !

తిన్నది కొంచెమే అయినా భుక్తాయాసం ! గంటలు గడుస్తున్నా కడుపులోని తిండి కదలని భావన. అలాగని భోజనం మానస్తే మరుసటి రోజుకి నీరసం. చాలాసార్లు తిండి పడలేదనుకుంటాం కదా! ఆహారవేళలు పాటించకపోవడం.. సరిపడని నిద్ర.. ఇలా దీనికి బోలెడు కారణాలు. ఈ కడుపుబ్బరం నుంచి ఉపశమనం కావాలా.. నిపుణుల సూచనలివిగో !



- తక్కువ మొత్తంలో ఎక్కువసార్లు అనే సూత్రాన్ని పాటించడమే దీనికి మంచి మందు. అలాగే బాగా మెత్తగా నమిలి తినడం అలవాటు చేసుకుంటే ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. ఏమీ తోచక ఏదో ఒకటి తినడం.. ఎక్కువ కారం, నూనె, తీపి పదార్థాలు తీసుకోవడం వల్ల కూడా కడుపులో యాసిడ్లు తయారై కడుపుబ్బరానికి దారితీస్తాయి. కాబట్టి, వీటికి వీలైనంత దూరంగా ఉండండి.
- బీన్స్, చిక్కుడు, క్యాబేజీ, పచ్చి ఉల్లి పాయలు, క్యాలిఫ్లవర్, పచ్చి కూరగాయలు, కాఫీ, టీ, గ్లూటెన్ ఉన్న ఆహారానికి దూరంగా ఉండాలి. బదులుగా కొబ్బరినీళ్లు, అనాస వంటివాటికి ఎక్కువ ప్రాధాన్యమివ్వాలి. వీటిలోని పోషకాలు జీర్ణప్రక్రియను వేగవంతం చేస్తాయి.
- ద్రవపదార్థాలను తరచూ తీసుకోవడమూ మంచిదే! అయితే తినడానికి ముందు తినే సమయంలో మాత్రం మంచినీరు, జ్యూస్ వగైరా దూరంగా ఉంచండి. లేదంటే ఆరుగుదలపై ప్రభావం పడుతుంది. తిన్నాక కనీసం అరగంట వరకూ నీటిని తీసుకోకపోతే కడుపుబ్బరం దరిచేరదు.
- గ్యాస్ సమస్య ఉంటే ఉడికించని వాటికి దూరంగా ఉండటమే మేలు. కొద్దిరోజులపాటు తేలికగా అరిగే ఆహారం. పెరుగన్నానికి పరిమితమవండి. తిన్నది తేలిగ్గా జీర్ణమవడమే కాదు. మంచి బ్యాక్టీరియా ఉత్పత్తీ పెరుగుతుంది. ఆహార వేళలు పాటించడం, నిద్రపోవడానికి కనీసం రెండు గంటల ముందు భోజనం పూర్తిచేయడం వంటివీ సాయపడే అంశాలే. ఇంకా నడక, సైక్లింగ్, డ్యాన్స్.. నచ్చిన వ్యాయామానికీ రోజూ అరగంట చోటిస్తే ఏ కాలంలోనైనా కడుపుబ్బరానికి దూరంగా ఉండొచ్చు. ❑

# నీచు వాసనా.. పోయేదెలా ?



మాంసాహార వంటకాల పాత్రలను ఎంత శుభ్రం చేసినా వాసన పోదు. మరెలా అంటా?

- వెనిగర్‌కు మొండి మరకలు, జిడ్డు, దుర్వాసనలను తొలగించే శక్తి ఉంది. మాంసం వండిన పాత్రలను ముందు నీటితో శుభ్రం చేయండి. ఆపై కాస్త వెనిగర్ చల్లి కొంతసేపాగి వేడినీటితో కడిగితే సరి.
- నిమ్మలో కూడా వెనిగర్ లాగే యాసిడ్ గుణాలుంటాయి. నీటిలో నిమ్మరసం పిండి దాంతో పాత్రలను శుభ్రం చేయచ్చు. నిమ్మచెక్కతో రుద్దినా చాలు.
- బకెట్ నీళ్లల్లో బేకింగ్ సోడా వేసి దానిలో కడిగిన పాత్రలను ముంచి తీసినా దుర్వాసన రావు
- పాత్రలను నీటితో కడిగాక.. కాఫీపొడిలో కొద్దిగా నీరు, డిస్‌వాష్ లిక్విడ్ వేసి శుభ్రం చేస్తే వాసన పోతుంది.
- శనగపిండితో రుద్ది గోరువెచ్చని నీటితో గిన్నెలను కడిగి చూడండి. ఇదీ సత్ఫలితాన్నిచ్చేదే. ❑

**చెలిచిట్కా**



పప్పులను పెనంపై వేసి రెండు మూడు నిమిషాలు వేయించి, చల్లార్చి, గాలి చొరబడని డబ్బాలో వేసి మూత పెడితే చాలాకాలం నిల్వ ఉంటాయి. ❑

# మిల్క్ చాక్లెట్..

కాలం కరిగిపోతుంది. చాక్లెట్లు కూడా.. నోట్లో వేసుకుంటే కరిగిపోతాయి. చాక్లెట్లనగానే మనకు బయటినుంచి కొనుక్కుని రావడం మాత్రమే తెలుసు, కానీ కాస్త సమయం కరిగిస్తే.. ఇంట్లో కూడా తయారు చేసుకో వచ్చు. చాక్లెట్లతో పాటే తీపి జ్ఞాపకాలను కూడా చప్పరించే యొచ్చు. అదెలాగో చూడండి మరి!



**మిల్క్ చాక్లెట్... కావలసినవి..**

కోక పౌడర్ – 2 కప్పులు, చక్కెర– అరకప్పు, గోధుమ పిండి– పావు టీ స్పూన్ బటర్–ముప్పావుకప్పు, నీరు– కప్పు,


**తయారీ:** కోకో, బటర్‌ను ప్రాసెసర్‌లో మెత్తని పేస్టు చేయాలి. ఇప్పుడు పెనం వేడి చేసి పావు కప్పు నీరు పోసి వేడి చేసి అందులో కోకో, బటర్ మిశ్రమం పేస్ట్ ఉన్న పాత్రను ఉంచాలి. కోకో మిక్స్ బాగా కరిగిన తర్వాత ఆ పాత్రను నేరుగా స్టవ్ మీద పెట్టి వంట మీద కలుపుతూ వేడి చేయాలి? మరిగే స్థాయికి వచ్చిన తర్వాత దించేసి మిశ్రమాన్ని మిస్కర్‌తో బాగా చిలకాలి. ఇప్పుడు పాలను మరిగించి పిండి, చక్కెర వేసి కరిగే వరకు కలపాలి. ఇందులో కోకో మిశ్రమాన్ని చాకోటెల్ మౌల్ నుంచి వేరు చేయాలి. వెంటనే వేరుపడకపోతే ట్రేని గోరువెచ్చని నీటి మీద తేలేటట్లు కాలుగైదు సెకన్ల పాటు ఉంచితే చాక్‌లెట్‌లు ట్రే నుంచి విడివడుతాయి. ❑



లీలామానుషరూపుడైన శ్రీక్రిష్ణుడి భక్తురాలుగా రుక్మిణి ఆయనను ఆరాధించి, అన్యుని వివాహమాడని పడతి, భీష్మక మహారాజు పుత్రిక విదర్భ రాజైన ఆయన వద్దకు పలు ప్రదేశముల నుండి బ్రాహ్మణులువచ్చి శ్రీ క్రిష్ణడి గురించి చెప్పే మహిమలు విన్న రుక్మిణి ఆయననే వరించాలనే నిర్ణయం తీసుకుంది. కానీ గొల్లవాడైన క్రిష్ణుడు ఏ విధంగానూ, తన సోదరిని వరించుటకు అర్హుడుకాడని రుక్మిణి సోదరుడైన రుక్మి తిరస్కరణలతో ద్వేషముతో చేది దేశపు రాజైన శిశుపాలునికి ఇచ్చి వివాహము చేయ

# అసమాన సాధ్వి రుక్మిణి

పూనుకొనెను. ఈ విషయం గ్రహించిన రుక్మిణి మనస్తాపము చెంది, అన్న తనమాట వినదని తెలుసుకుని, అగ్నిద్యోతనుడు అనే బ్రాహ్మణునిచే శ్రీక్రిష్ణుడు తనను పరిణయమాడవలెనని లేఖ రాసి ఆయనకు అందచేసింది. ఆ బ్రాహ్మణుడు రుక్మిణి మనవాంఛని వద్దంటే ఆమె ప్రాణ త్యాగముకైనా వెనుదీయదని, ఆమె అనురక్తిని క్రిష్ణడికి సమగ్రంగా విన్నవించాడు. ఆ సమయంలో శిశుపాలుడతో వివాహ ఏర్పాట్లుచేసి గౌరీ పూజకు తరలిస్తున్న రుక్మిణిని శ్రీ క్రిష్ణ భగవానుడు తన రథముపై ఆమెను తీసుకుపోయే ప్రయత్నంలో అడ్డుకున్న అన్న రుక్మిని పరాభవించి ఆయనను పారద్రోలాడు. ఆ తరువాత రుక్మిణీ కల్యాణం శ్రీ కృష్ణునితో జరిగి ఆమె ఆయన 8 మంది భార్యలలో పట్ట మహిషిగా కీర్తి పాత్రురాలై మహాభాగవత మహిళగా పూజలందుకుంది. పురాణకాలంలోనే రుక్మిణి ధైర్యంవహించి, తండ్రి అన్నల అభీష్టాన్ని కాదని తావలచిన వాడిని విభుడిగా చేసుకున్న సాహసి, మహిపతివ్రత. నారదుడు దేవ పారాజితం తెచ్చి శ్రీ క్రిష్ణుడికి ఇవ్వగా, ఆయన తన ప్రియసతి అయిన సత్యభామకు కాక పరమభక్తురాలైన రుక్మిణికే ఇవ్వడం ఒక భాగవత విశేషంగా అనుకోవాలి. అలాగే అహంకారంతో ఏకంగా భర్తనే నారధునికి అమ్మివేసిన సత్యభామని శ్రీ క్రిష్ణతులాభార ఘట్టంతో సంపదలకు తూగని ఆ భగవంతుడిని అవలీలగా ఒకే ఒక తులసీదళంతోతూచి, ఆయనను వశం చేసుకున్న తరుణి రుక్మిణి పాతివ్రత్యమహిమ. ఎంత చెప్పినా తరగనిది. సవతి సత్యభామ గర్వాన్ని సులువుగా అణచి వేసిన అతివ రుక్మిణి భక్తికి అవధులులేవు. గుజరాత్‌లోన, ద్వారక శ్రీ క్రిష్ణ దేవాలయానికి కొంత దూరంలో రుక్మిణి ఆలయం ఉంటుంది. ఆమెకి అలా జరగడానికి కారణం దూర్వాసుడి కోపకారణంగా చెబుతారు. రుక్మిణీ, కృష్ణుడు దూర్వాస మహామునితో, కలసి రథ ప్రయాణం చేస్తుండగా మార్గమధ్యంలో దాహం వేసిన రుక్మిణి దూర్వాసుడికి మంచినీరు ఇవ్వని తరుణంలో ఆయన కోపించి క్రిష్ణుడి ఆలయానికి దూరంగా ద్వారకలో రుక్మిణీ అమ్మవారి దేవాలయం ఉండేలా శపించాడనే కధనం ఉంది. ఆంధ్రమహాభాగమతంలో శ్రీ క్రిష్ణుడి దేవేరి, రుక్మిణి గాధలు ఆసక్తిదాయకం. పురాణ పుణ్యచరితంగా రిక్మిణీ కల్యాణం శుభప్రదం.



**- యం.వి.రమణకుమారి**

ఆధ్యాత్మికం

# పిల్లలకు భిన్న రుచులుంటాయి..

పిల్లల పెంపకం పెద్ద సవాలే అయినా.. అది బ్రహ్మవిద్య మాత్రం కాదు. మన పిల్లల్ని సమర్థంగా తీర్చిదిద్దాలనే పట్టుదల ఉంటే ఇక ఆ బాధ్యత నెరవేర్చడం సులువేనంటున్నారు మనోవిశ్లేషకులు. అందుకు కొన్ని సలహాలూ సూచనలూ కూడా ఇస్తున్నారు. చిన్నారుల్ని వృద్ధిలోకి తేవడానికి అవి ఎంతగా ఉపకరిస్తాయో మీరే చూడండి.

మీకు బలమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ, పిల్లల ఆలోచనలు అందుకు విరుద్ధంగా ఉంటే అవి కూడా ఆలోచించండి. కేవలం మీరు నమ్మిన ప్రకారం లేదనే నెపంతో మాత్రం అభ్యంతరం చెప్పొద్దు. కన్నబిడ్డలైనా సరే భిన్న రుచులు ఉంటాయి కదా !



❖ నేర్చుకునే క్రమంలో పిల్లలకు కొన్ని సంగతులు అర్థం కాకపోవచ్చు. కొన్ని తప్పులు దొర్లొచ్చు. తికమక పడి కొన్ని పనులను వాయిదా వేయొచ్చు. అలాంటప్పుడు ఓర్పుగా, నేర్పుగా చెప్పాలి. క్రమంగా నైపుణ్యాలు అలవడతాయి. ఆవేశాలూ అసహనాలూ తెచ్చుకుంటే మరింత చేటే తప్ప లాభం లేదు.

❖ క్రమశిక్షణ పేరుతో ఎక్కువెక్కువ నియామాలు ఒకేసారి పెట్టొద్దు. ఏది మంచో, ఏది కాదో చెబుతుండండి. కానీ స్వేచ్ఛ కూడా అవసరమని మర్చిపోవద్దు. హానికరం కాదనుకున్న విషయాల్లో వాళ్ల కోరికలు, ఇష్టాలను వ్యతిరేకించొద్దు. ఆయా అంశాల పై

❖ అపసవ్యంగా ప్రవర్తించినప్పుడు కోపతాపాలు రావడం సహజమే. అలాంటప్పుడు తిట్టి కొట్టాలనుకోవద్దు. మెల్లగానే అర్థమయ్యేట్టు చెప్పండి. మాట వినకపోవడం వల్ల లేదా తొందరపాటు చర్య వల్ల ఎంత అనర్థమో, ఎన్ని నష్టాలో చెప్పండి. అందువల్ల ఇంకోసారి జాగ్రత్తగా ఉంటారు.

❖ భాషలో దోషాలు, వ్యక్తీకరణలో అపసవ్యత లాంటివి గమనించినప్పుడు హేళన చేయొద్దు. పరుషంగా మాట్లాడి గాయపరచొద్దు. ఆ లోటుపాట్లను సౌమ్యంగా చెప్పండి. ఆలోచించి మార్చుకుంటారు.

❖ చిన్నారి లంచ్ బాక్స్ తినకుండానే తిన్నానని చెప్పడం, హోంవర్క్ చేయకుండానే చేశాననడం, తోటి పిల్లలతో గిల్లికజ్జాలు, పాకెట్ మనీని దుర్వినియోగం చేసి పుస్తకం కొన్నానని చెప్పడం లాంటి అబద్ధాలెన్నో ఎదురవుతాయి. అలాంటప్పుడు దండించి ప్రయోజనం లేదు. మీ పట్ల భయం స్థానంలో భక్తి కలిగేలా చేశారనుకోండి. ఆ అబద్ధాల వెనుక చిన్నారుల అంతరంగం, నిస్సహాయత, దిగుళ్లూ దుఃఖాలూ అర్థమవుతాయి. స్నేహంగా ఉంటూనే సరిచేయాలి. ఆయా లోపాలను ఎలా చక్కబెట్టుకోవచ్చో అవగాహన కలిగిస్తే ముున్ముందు నిజాయితీగా ఉంటారు. ❑

# డబ్బింగ్ కంప్లీట్ చేసిన 'భోళాశంకర్'

మెగాస్టార్ చిరంజీవి, మెహర్ రమేష్ దర్శకత్వంలో చేస్తున్న మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళాశంకర్'.. టీజర్‌తో తన వింటేజ్ స్టైలిష్ మాస్ అవతార్‌లో మెగాస్టార్ కన్పించి ఆశ్చర్య పరిచారు.. ఇటీవల ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. తాజాగా మెగాస్టారన చిరంజీవి డబ్బింగ్ పూర్తిచేశారు. ఈసంద ర్భంగా డబ్బింగ్ స్టూడియో నుంచి ఫొటోలు అభిమానులతో పంచుకున్నారు. సినిమా రూపుదిద్దు కున్న



తీరు చాలా ఆనందంగా ఉంది.. ఈ ఫైర్‌మాస్ ఎంటర్‌టైనర్ కచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.. మీ క్యాలెండర్‌లను మార్క్ చేసుకోండి.. థియేటర్లలో కలుద్దాం.. భోళాశంకర్ ఆగస్టు 11 అని మెగాస్టార్ ట్వీట్ చేశారు.. ఇటీవలే విడుదలైన ఈచిత్రం టీజర్‌కు అదిరిపోయే స్పందన వచ్చింది. సినిమాలోని ఫస్ట్ సింగిల్ ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. మిగిలిన పాటలు ఒకదాని తర్వాత ఒకటి విడుదలకానున్నాయి.. మహతిస్వరసాగర్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు.. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# లైకా ప్రొడక్షన్స్ కొత్త చిత్రం

సినీ ప్రేమికులకు ఎప్పటికపుడు భారీచిత్రాలు, విజువల్ వండర్స్ చిత్రాలనేకాదు, వైవిధ్యమైన కాన్సెప్ట్ మూవీస్‌ను అందిస్తున్న అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్.. ఓవైపు స్టార్ హీరోలు, దర్శకులతో సినిమాలు చేస్తూనే మరోవైపు యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటంలో ఈసంస్థ ఎపుడూ ముందుంటుంది.. తాజాగా తమ బ్యానర్‌లో కొత్త సినిమాను రూపొందిస్తున్నట్టు అధికారిక ప్రకటన జారీ చేసింది.. ఈసిఇమాను డైరెక్ట్ చేయబోయేది ఎవరో కాదు. మోస్ట్ హ్యాపెనింగ్ డైరెక్టర్



జూడ్ అంథని జోసెఫ్. రియల్ కాన్సెప్ట్‌తో 2018 వంటి ఓ విభిన్నమైన సినిమాను తెరకెక్కించిన జూడ్ అందరి దృష్టిని ఆకర్షించారు.. ఈ నిజ ఘటనను కళ్లకు కట్టినట్టు చూపించిన అంథని మరో డిఫరెంట్ మూవీతో ప్రేక్షకులను మెప్పించటానికి రెడీ అయ్యారు. ఈసారి ఆయనతో లైకా ప్రొడక్షన్స్ సంస్థ చేతులు కలిపింది.. కచ్చితంగా ప్రేక్షకుల అంచనాలను పెంచేలా ఓ మెస్మరైజింగ్ మూవీతో రాబోతున్నారు. త్వరలోనే ఈసినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామని లైకా ప్రతినిధులు తెలిపారు.

# శబరీష్ నంద కొత్త చిత్రానికి అమీర్ విషెస్

లేడీ సూపర్‌స్టార్ నయనతార 'ఐరా' , మద్రాస్ టాకీస్ ప్రొడక్షన్స్ 'నవరస' సిరీస్‌లో పనిచేసిన దర్శకుడు శబరీష్ నంద కొత్త చిత్రానికి సైన్ చేశారు.. ఆసక్తికరమైన కథాంశంతో ప్రముఖ తారాగణంతో ఈచిత్రం రూపొందనుంది.. ఇంతకుముందు హాట్‌స్టార్ కోసం విఆర్ ప్రెగ్నెంట్ అనే వెబ్‌సిరీస్ చేశారు శబరీష్ నంద.. దీనికి మంచి స్పందన వచ్చింది.. ఇపుడు దర్శకుడు శబరీష్ ఏఆర్, జెఎస్ఎం ప్రొడక్షన్స్ జాఫర్ సాదిక్, ఎంపరర్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇర్ఫాన్ మాలిక్‌తో కలిసి చేతులు కలిపారు. విభిన్నమైన స్క్రిప్టుతో ఆకట్టుకునే వసంత్‌రవి చిత్రంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. వసంత్‌రవి గత సినిమాలు తరమణి, రాకీ ఇటీవల విడుదలైన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.. టాలీవుడ్‌లో పేరు తెచ్చుకున్న మెహ్రీన్ ఫిర్జాదా ఈసినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది..




ధనుష్ నటించిన పట్టాస్ చిత్రంలో ఆమె ప్రధాన పాత్ర పోషించింది. అజిత్‌కుమార్ హీరోగా నటించిన విశ్వాసం సినిమాలో కూతురి పాత్రలో కన్పించిన అనిఖా సురేంద్రన్ ఈచిత్రంలో కీలకపాత్రలో కన్పించనున్నారు. సునీల్ ఒక ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. కొరియోగ్రాఫర్ కళ్యాణ్ ఈచిత్రంలో బ్యాడ్ పోలీసు పాత్రను చేయబోతున్నారు. ఇంకా పేరు ఖరారు కాని ఈసినిమా పూజ చెన్నైలో జరిగింది. దర్శకుడు అమీర్ పూజాకార్యక్రమంలో పాల్గొని యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో ఈచిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది.




**ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య కలిసి నటించిన మూవీ బేబీ.. కలర్‌ఫొటో లాంటి నేషనల్ అవార్డు సినిమాను ప్రొడ్యూస్ చేసి సాయి రాజేష్ దర్శకత్వంలో బేబీ అనే సినిమా రాబోతోంది. ఇక ఈ ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్ ఇప్పటికే సూపర్‌హిట్ అయిన సంగతి తెలిసిందే. ఈనెల 14న ఈచిత్రం విడుదల కాబోతోంది. ఈ క్రమంలో చిత్ర నిర్మాత ఎస్‌కెఎన్ తన పుట్టినరోజు సందర్భంగా 'బేబీ' విశేషాలను పంచుకున్నారు. ఆయన మాటల్లోనే..**

గత ఐదేళ్ల నుంచి రివర్స్ లెక్కపెడుతున్నా. నాకు పుట్టినరోజు వేడుకలు చేసుకోవటం పెద్దగా ఇష్టం ఉండదు.. ఈసారి బేబీ మూవీ ఉండటంతో ప్రత్యేకమైంది.. ఈసినిమా హై ఇంటెన్స్ ఎమెషనల్ ప్రేమకథ.. సంగీతం కూడా చాలా బాగుంటుంది.. ఈ మధ్యకాలంలో ఈస్థాయి చిత్రాల్లో బెస్ట్ మ్యూజిక్ అని చెప్పొచ్చు. సీన్స్, డైలాగులు చాలా కొత్తగా ఉంటాయి. ఈసినిమాలో ఇది వరకు చూడని సీన్లు, చూడని పరిస్థితులు ఉన్నాయి.. ఆ పరిస్థితులను దర్శకుడు తీర్చిదిద్దిన విధానం నచ్చింది. ఆ విధానం నచ్చే నేను ట్యాక్సీవాలా తర్వాత కొంత గ్యాప్ తీసుకుని ఈ సినిమానే చేయాలని అనుకున్నా.. ఇది వరకు నేను కాంబినేషన్‌లో చాలా సినిమాలు చేశా కానీ ఈసినిమాను సోలో నిర్మాతగా చేయాలనిఫిక్స్ అయ్యా.. ముగ్గురు మధ్య జరిగే సీన్లలో కొత్త అప్రోచ్ ఉంటుం ది.. ఇంటర్వెల్ ముందు పెద్ద షాక్ ఉంటుంది.. ఈ షాక్ నచ్చే సినిమాను నేను చేయాలని ఫిక్స్ అయ్యా.. విజయ్ దేవరకొండతో ట్యాక్సీవాలా చేస్తున్నపుడే సాయి రాజేష్ కథ చెప్పాడు.. అపుడే నా తర్వాతి సినిమా ఇదే అని చెప్పా. కరోనాతో రెండేళ్లు సినిమాలు ఎవరూ తీయకపోవటంతో గ్యాప్ వచ్చింది. ఒకటిన్నర సంవత్సరం మేకింగ్‌లో ఉంది..డైరెక్టర్



## నా కథ అనుకుని బరువెక్కిన గుండెతో వెళతారు

మారుతి కూడ ఈసినిమాలో ఓ పార్ట్‌నర్.. నేను, బన్నీవాసు , మారుతి, యూవీ క్రియేషన్స్ వంశీ సినిమాల్లోకి రాకుముందు నుంచి స్నేహితులం.. డిస్ట్రిబ్యూషన్ చేసేవాళ్లం.. మిర్చితో వంశీ ప్రొడ్యూసర్ అయ్యాడు. 100 పర్సంట్ సినిమాతో వాసు, ఆ తర్వాత మారుతి డైరెక్టర్ అయ్యాడు. మేం అందరం కథలు వింటాం.. ఈసినిమా స్టోరీ అందరికీ బాగా నచ్చింది. నాజీవితంలో అన్ని లవ్ ఫెయిల్యూర్స్,, అందుకే ఎక్కువ ప్రేమకథ సినిమాలు చూస్తుంటా... నాకు రెండేళ్లు ఒకే సినిమాతో ఆ సెట్‌లో ఉండటం అలవాటు.. ఇక నుంచి ఏడాదికి రెండు సినిమాలు తీయాలని అనుకుంటున్నా.. కరోనా టైమ్‌లో ఒకే చేసిన కథలన్నీ ఇక నుంచి రాబోతున్నాయి.. రెండు సినిమాలు థియేటర్లలో ఒకటి సెట్‌లో ఉండాలని ఫిక్స్ చేసుకున్నా.. భవిష్యత్తులో డైరెక్షన్ జోలికి వెళ్లను.. జర్నలిస్టులా కెరీర్ ప్రారంభించటంతో ఓ క్రమశిక్షణ వచ్చింది. ముందు ప్లానింగ్ అయిపోయింది.. నేను ఎపుడూ ప్రొడ్యూసర్‌గా కాకుండా కామన్ ఆడియన్‌గా ఫీలవుతా... బేబీ సినిమాపై నమ్మకం ఉంది.. సినిమా చూసి బయటకు వెళ్లేటపుడునా కథ అనుకుని బరువెక్కిన గుండెతో వెళతారు.. బన్నీగారు ప్రత్యేకంగా ప్రమోషన్స్‌కు రావల్సిన అవసరం ఉంది.. ఆయనది నాది విడదీయలేని అనుబంధం.

# ప్రైమ్‌వీడియో 'మైత్రి' ఫీమేల్ ఫస్ట్ కలెక్టివ్ మొదటి సెషన్

ప్రైమ్ వీడియో తాజాగా తన మైత్రి: ఫీమేల్ ఫస్ట్ కలెక్టివ్ మొదటి సెషన్‌ను విడుదలచేసింది.. గత ఏడాది ప్రారంభించిన ఈ కలెక్టివ్, భారతీయ మీడియా, వినోద పరిశ్రమ నుంచి మహిళలు తమ అనుభవాలు, సవాళ్లు, విజయాల గురించి చర్చించుకోవటం జరిగింది.. ఒక సానుకూల మార్పు గురించి తమ దృక్పథాన్ని అందించటం కసం సమావేశమయ్యేందుకు ఒక సురక్షితమైన చోటును సృష్టించుటకు చేసిన ప్రయత్నమే ఇది..ఈ సెషన్ దేశవ్యాప్తంగా అనేక వినోద



పరిశ్రమల నుంచి 8మంది ప్రముఖ మహిళలు నటించారు. ఇందులో అనేక భాషల్లో నటించిన మాళిక మోహనన్, ఐశ్వర్య రాజేష్, మధు వంటి బహుమతి గ్రహీతల నుంచి తెర వెనుక చెరగని గుర్తులు వేసిన మహిళల వరకు, రచయిత, షో రన్నర్ మరియు నిర్మాత రేష్మ ఘటల, రచయిత, దర్శకురాలు స్వాతి రఘురామన్, సినిమాటోగ్రాఫర్ యామిని కృష్ణమూర్తి, అపర్ణ పురోహిత్, క్రియేటర్, మైత్రి మరియు హెడ్ ఆఫ్ ఇండియా ఒరిజినల్స్ , ప్రైమ్ వీడియో మరియు స్మృతి కిరణ్, మైత్రి క్రియేటర్, క్యూరేటర్ మరియు వ్యవస్థాపకురాలు పోల్కా డాట్స్ బాక్స్ మొదలైన వారున్నారు. వ్యక్తిగత కథనాలను పంచుకుంటూ పాల్గొన్నవారు చిత్ర పరిశ్రమలో లింగ విభేదాల గురించి స్టీరియోటైపింగ్ , వర్ణవాదం, వయోవివక్ష, మొదలైన వాటితో సహా, మహిళా వృత్తి నిపుణులు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి చర్చించారు.

# అపుడు 'లెజెండ్' ఇపుడు 'రుద్రంగి': జగపతిబాబు

జగపతిబాబు ముఖ్యపాత్రలో నటించిన రుద్రంగి.. అనే సినిమా ప్రేక్షకులకు ముందుకు రాబోతోంది. అజయ్ సామ్రాట్ దర్శకత్వం వహించిన ఈచిత్రంలో మమత మోహన్‌దాస్, విమల రామన్‌లు నటించారు. రసమయి బాలకిషన్ నిర్మించిన ఈచిత్రం ఈనెల7న విడుదల కానుంది. ఈ క్రమంలో యూనిట్ మీడియాతో ముచ్చటించింది. జగపతిబాబు మాట్లాడుతూ, రుద్రంగి మూవీ ప్యాషన్‌తో చేశానని అన్నారు. డైరెక్టర్ కథ చెప్పిన విధానం, కాన్ఫిడెంట్ నచ్చిందన్నారు. మనసులో ఒకే అనుకున్నానని, కానీ కొత్త ప్రొడ్యూసర్ , కొత్త డైరెక్టర్ చేయగలరా అని అనుకున్నానని అన్నారు. బడ్జెట్ ఎక్కువగా ఉన్న మూవీ నేను అనుకున్న దాని కంటే ఎక్కువ అయ్యిందన్నారు. ఈ



సినిమా పోరాటానికి సంబంధించింది కాదని, వాయిలెంట్ ఫ్యామిలీ డ్రామా అన్నారు. మహిళల మధ్యన, భర్తల మధ్య , భార్యల లవర్స్ మధ్య ఎలా జరుగుతుందనేది కథ అన్నారు. కొత్తగా ఉంటుందన్నారు. ఇందులో నాది వైల్డ్ క్యారెక్టర్ అన్నారు.. ఆ రోజుల్లో ఆ దొరలు, ఆ బానిసలు ఎలా ఉంటారనేది ఉంటుందన్నారు. మూడేళ్లు సినిమాలు లేకుండా ఇంట్లో కూర్చున్నపుడు లెజెండ్ అవకాశం వచ్చిందని, బోయపాటి శ్రీను సాలిడ్ క్యారెక్టర్ ఇచ్చారన్నారు. బాలయ్యగారు నాయకుడు ఎవరు, ప్రతినాయకుడు ఎవరు అని పట్టించుకోరు,, ఆయన కాన్ఫిడెంట్‌గా వెళ్లిపోతుంటారు.. ఆయన నన్న బాగా ఎంకరేజ్ చేశారని అన్నారు. క్యారెక్టర్‌లో మంచి దమ్ము ఉంటుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు అజయ్ సామ్రాట్, నిర్మాత రసమయి బాలకిషన్ మాట్లాడారు.

# 'విటి13' యాక్షన్ షెడ్యూల్ కంప్లీట్

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ 'విటి13' టీం కొన్ని రోజులుగా అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఒక ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న మూడో షెడ్యూల్ షూటింగ్ పూర్తయింది.. ఈచిత్రానికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మేకర్స్ రివీల్ చేసి పోస్టర్‌లో వరుణ్‌తేజ్ యుద్ధవిమానం ముందు నిలబడి ఉన్న ఐఎఎఫ్ అధికారిగా కన్పించారు.. ప్రముఖ నిర్మాణ సంస్థ సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసెన్స్ పిక్చర్స్



కలిసి రూపొం దిస్తున్న ఈ యాక్షన్ డ్రామా టైటిల్‌ను త్వరలో అనౌన్స్ చేయనున్నారు. భారీ అంచనాలున్న ఈచిత్రాన్ని డిసెంబర్‌లో విడుదల చేసేందుక మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. మాజీ మిస్ యూని వర్స్ మానుషి చిల్లార్ ఈచిత్రంలో రాడార్ ఆఫీసర్ పాత్రలో కన్పించనున్నారు. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈచిత్రం షూటింగ్ హైదరాబాద్‌లోని అన్నపూర్ణ 7 ఎకర్స్‌లో శరవేగంగా జరుగుతోంది.. ఒక మేజర్ యాక్షన్ సీక్వెన్స్‌ను భారీస్థాయిలో చిత్రీకరిస్తున్నారు. వరుణ్‌తేజ్ డాషింగ్‌గా కన్పిస్తున్న కొన్ని స్టిల్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. నందకుమార్ అబ్బినేని సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# రెజీనా 'నేనేనా' రిలీజ్‌కు రెడీ

2012లో రిలీజైన ఎస్ఎంఎస్ (శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు సినీ రంగంలో అడుపెట్టారు రెజీనా కసాంద్రా... తన అందం, అభినయంతో అతి తక్కువ కాలంలోనే వరుస ఆఫర్లను అందిపుచ్చుకుంటూ ఫ్యాన్‌బేస్‌ను పెంచుకున్నారామె.. ముఖ్యంగా రొటీన్ లవ్‌స్టోరీ, కొత్త జంట, పిల్లా నువ్వులేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్‌సేల్ వంటి చిత్రాలతో మంచి పేరు సాధించుకున్నారు.. రెజీనా ప్రస్తుతం ఆపిల్ ట్రీ స్టూడియోస్ ప్రొడక్షన్‌లో సూర్పనగై అనే సినిమా చేస్తున్నారు.



కార్తీక్‌రాజు దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో అక్షరగౌడ, ఆలీఖాన్, జైప్రకాష్ వంటి కీలక నటులు నటిస్తున్నారు. శ్యామ్‌సి.ఎస్ సంగీతం అందిస్తున్నారు. అన్ని పనులను పూర్తిచేసుకున్న ఈచిత్రం ఈనెల చివరి వారంలో రిలీజ్‌కు సిద్ధమవుతోంది.. జాంబిరెడ్డి సినిమాతో మంచి హిట్ అందుకున్న ఆపిల్ ట్రీ స్టూడియోస్ ప్రొడక్షన్‌పై ఈచిత్రం తెరకెక్కింది.

# ఓటరు జాబితా సరిగా ఉంటే సగం ఎన్నికలు గెలిచినట్లే

## బూత్‌ల వారీగా లిస్టులను క్షుణ్ణంగా పరిశీలించాలి
## బిజెపి, బిఆర్‌ఎస్‌ను వేర్వేరుగా చూడొద్దు: రేవంత్‌రెడ్డి
## ఇందిరాభవన్‌లో టిపిసిసి ఎస్సీ విభాగం
## బూత్‌లెవల్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం



గురువారం ఇందిరాభవన్‌లో టిపిసిసి ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్‌డిఎం బూత్ లెవల్ మేనేజ్‌మెంట్ కార్యక్రమంలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** బిజెపి, బిఆర్‌ఎస్ రెండూ ఎన్నికల చట్టాల్లో మార్పులను ఉపయోగించుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నాయని, దీన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బూత్‌లెవల్ కార్యకర్తలకు సూచించారు. గురువారం ఇందిరాభవన్‌లో టిపిసిసి ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో ఎల్‌డిఎం బూత్ లెవల్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, జాతీయ నాయకులు కొప్పుల రాజు, ఏఐసిసి కార్యదర్శి విష్ణునాత్, సంపత్‌కుమార్, జాతీయ నాయకులు శశికాంత్ సింథిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, హర్కర వేణుగోపాల్, డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ నాయకుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇతర పార్టీలను ఎన్నికల్లో ధీటుగా ఎదుర్కొనేందుకు మనం సంసిద్ధంగా ఉండాలన్నారు.

గాంధీభవన్ నుంచి, గ్రామ స్థాయి వరకు అందరూ అప్రమత్తంగా పనిచేయాలన్నారు. బిఆర్‌ఎస్, బిజెపిలను ఎదుర్కొనేందుకు మన శ్రేణులను ఎన్నికలను సంసిద్ధులను చేసుకోవాలన్నారు. మండల, డివిజన్, జిల్లా, పట్టణ అధ్యక్షులకు బోయిన్‌పల్లిలోని రాజీవ్ నాలెడ్జ్ సెంటర్‌లో జూలై 18న ట్రైనింగ్ ఉంటుందన్నారు. ఈనెల 15వ తేదిలోగా మండలాలు, డివిజన్ అధ్యక్షుల నియామకాలు పూర్తిచేస్తామన్నారు. పరిపాలన ముసుగులో రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుదన్నారు. రాష్ట్రంలో 34,654 పోలింగ్ బూతులు ఉన్నాయన్నారు. గతంలో పార్టీ బూత్ ఎన్‌రోలర్స్ బిఎల్‌ఏలు అన్నారు. యాక్టీవ్‌గా ఉన్న బూత్ ఎన్‌రోలర్స్‌ను బిఎల్‌ఏలుగా నియమించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఓటరు జాబితాలో అవతకవలను జరిగాయన్నారు. ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు వచ్చే 12వేల ఓట్లను తొలగించారన్నారు. కుటుంబానికి ఐదు ఓట్లు ఉంటే రెండు ఓట్లను తొలగించారన్నారు.

బూత్‌లు మార్చి ఓటరును గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వీటన్నింటిని ఎదుర్కోవడంలో బూత్ లెవల్ ఏజెంట్లే కీలకం అన్నారు. బూత్ వారీగా ఓటరు లిస్టును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఓటరు జాబితా సరిగా ఉంటే సగం ఎన్నికలు గెలిచినట్లే అన్నారు. బిఆర్‌ఎస్, బిజెపిలను విడిగా చూడవద్దన్నారు. ప్రతిపక్షం అప్రమత్తంగా ఉండాలన్నారు. 120 రోజులు ఇంటికి సెలవు పెట్టి కష్టపడి పనిచేయాలని, రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకుని రావాలన్నారు. జాతీయ నాయకులు కొప్పుల రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బిఎల్‌ఏలు కీలకం అన్నారు. బిఎల్‌ఏలు వీలైనంత త్వరగా బిఎల్‌ఏలను నియమించుకోవాలన్నారు. నిర్దేశ గడువులోగా అందరికి ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. ఆగస్టు 2లోగా ప్రతి బిఎల్‌ఏ చేతికి డ్రాఫ్ట్ ఓటరు జాబితా ఉండాలన్నారు. అక్టోబరులోగా జాబితాలో అవకతవకలను గుర్తించి సరిచేయాలన్నారు. అప్రమత్తంగా పనిచేసి బిజెపి, బిఆర్‌ఎస్ కుట్రలను ఎదుర్కోవాలన్నారు.

# 38 కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడేషన్

## ప్రభుత్వంపై యేటా రూ. 7.60 కోట్ల భారం
## విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 38 కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల(కేజీబీవీ)ను ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. వీటిలో 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం, 2024-25లో ద్వితీయ సంవత్సరంలో తరగతులు ప్రారంభం అవుతాయని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసకున్న ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వంపై ఏటా రూ. 7.60 కోట్ల భారం పడుతుందని తెలిపారు. రాష్ట్రంలో 475 కేజీబీవీలు ఉండగా ఇప్పటి వరకు 245 కేజీబీవీలను ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేసినట్టు మంత్రి తెలిపారు. వీటిలో ప్రస్తుతం 26,027 మంది బాలికలు ఇంటర్ విద్యను చదువు తున్నారని తెలిపారు. ప్రస్తుతం 38 కేజీబీవీలను అప్‌గ్రేడ్ చేయడం వలన ఈ ఏడాది అదనంగా 3040 మంది బాలికలకు ప్రయోగజనం చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు ఇప్పటి వరకు 475 కేజీబీవీల్లో మొత్తం 1,33,879 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. కొత్తగా అప్‌గ్రేడ్ చేసిన కేజీబీవీల్లో రెండు గ్రూపులను ఏర్పాటు చేస్తున్నట్టు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.

# అచ్ఛేదిన్‌లో 25శాతం ఖాళీలు

## మంత్రి కెటిఆర్ ఎద్దేవా

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు కొత్తశిఖరాన్ని చేరకుకన్నాయని ఐటి,పరిశ్రమల, పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు ఎద్దేశా చేశారు. ఈ మేరకు గురువారం ట్వీట్ చేశారు. 2004 నాటికి కేంద్రంలో ఖాళీలు 12.1శాతం ఉండగా, అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం ముగిసే సమయానికి దాదాపు 11శాతానికి చేరుకుందన్నారు. తిరిగి మోడి హయాంలో ఆ సంఖ్య 25శాతం చేరుకుని కొత్త శిఖరాన్ని చేరుకుందని ఎద్దేవా చేశారు. భారత వెలిగిపోతున్న సమయంలో సెంట్రల్ గవర్నంట్‌లో ఖాళీలు 12.1శాతానికి చేరాయంటూ సెటైరికల్ ట్వీట్ చేశారు. హోంమంత్రిత్వశాఖలో 11.1శాతం, రైల్వేలో 20.5శాతం, డిఫెన్స్ 40.2శాతం, రెవెన్యూలో 41.6 శాతంతోపాటు తదితర విభాగాల్లో ఖాళీలున్నాయని పేర్కొన్నాయన్నారు.

# పోస్టులను భర్తీ చేసేలా చొరవ తీసుకోండి

## రేవంత్‌రెడ్డిని కలిసిన 2017 గురుకుల పిఇటి అభ్యర్థులు

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** పరీక్షలు రాసి ఐదేళ్ల గడిచిన ప్రభుత్వం పోస్టులను భర్తీ చేయడం లేదని 2017 గురుకుల పిఈటి అభ్యర్థులు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ముందు వాపోయారు.. గురువారం గాంధీభవన్‌లో రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. 2017లో గురుకుల పిఈటి పరీక్షలు రాసామని పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోస్టులను భర్తీచేసేలా చూడాలని కోరగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రేవంత్‌రెడ్డి హామి ఇచ్చారు.

# టిఎస్‌పిఎస్‌సి కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యాలయం దగ్గర తీవ్రఉద్రికత్త చోటుచేసుకుంది. పిఇటి ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్దులు కార్యాలయాన్ని ముట్టడించారుతమకు న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఈ మార్గంలో భారీగా ట్రాఫిక్‌జాం కలిగింది. దీంతో రంగంలోకి దిగిన బేగంబజార్ పోలీసులు వారిని అక్కడి నుంచి పంపించేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులు పిఈటి అభ్యర్దుల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ఉద్రిక్తతంగా మారడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో సిట్ అధికారుల దర్యాప్తు కొనసాగుతుంది. ఈ కేసులో తాజాగా మరో ఇద్దరు అరెస్ట్ అయ్యారు. పూల రమేష్‌కు హైటెక్ మాస్ కాపీయింగ్‌లో సహకరించేలా ఒప్పందం కుదుర్చుకున్న ఇద్దరిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ప్రశ్నపత్రాలు లీకేజీ, హైటెక్ మాస్‌కాపీయింగ్ నిందితులు ఉన్నట్లు సిట్ అధికారులు అనుమానిస్తున్నారు.

# బాలానగర్ ఫ్లైఓవర్‌కు బాబూజగ్జీవన్‌రాం పేరు

## పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్‌కుమార్ ఉత్తర్వులు

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డా.బాబూజగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకుని ఆయన గౌరవర్థాం బాలనగర్‌లో నిర్మించిన ప్రభుత్వం నిర్మించిన బాలానగర్ ఫ్లైఓవర్‌కు డా.బాబు జగ్జీవన్‌రాం ఫ్లైఓవర్‌గా నామకరణం చేసింది. ఈమేరకు పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. దేశంలో సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప నాయకుడు, అద్భుతమైన పార్లమెంటేరియన్‌గా దేశానికి ఆయన అందించిన సేవలు చిరకాలం గుర్తుండేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# కోఠి మహిళా వర్సిటీ విసిని దుర్భాషలాడిన బిఆర్‌ఎస్ నేత గడ్డం శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్ (గోషామహాల్), జులై 6, ప్రభాతవార్త:** గోషామహల్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ పై సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. కోఠి మహిళా విశ్వ విద్యాలయం వీసి విజ్జులత ఫిర్యాదు చేయడంతో గడ్డం శ్రీనివాస్ యాదవ్‌పై పోలీసులు చేశారు. సుల్తాన్‌బజార్ ఎస్.ఐ మధు సూధన్ కథనం ప్రకారం...జూలై 1వ తేదిన తనకు తాను సోషల్ వర్కర్ నంటూ బాలికలకు ఉచిత విద్య, స్కాలర్ షిప్‌లను అందిస్తున్నట్లు వీసి విజ్జులతకు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ చెప్పారు. మహిళా విశ్వ విద్యాలయం అభివృద్ధికి ఆర్దికంగా సహాకారం అందించాలని వీసి విజ్జులత కోరారు. దీంతో తాను గోషామహల్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ అభ్యర్థిగా రంగంలో ఉన్నానని వీసిపై అ గ్రహం వ్యక్తం చేసినట్లు తాను పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. నువ్వు ఏమైనా ఐఎఎస్, ఐపిఎస్ అధికారిణి అనుకుంటున్నావా వీసి అయ్యాక నీ కళ్ల నెత్తికెక్కాయి అంటూ మరింత గడ్డం శ్రీనివాస్‌యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ కేసును సుల్తాన్‌బజార్ ఎస్ఐ మధుసూదన్ దర్యాప్తు చేస్తున్నారు.

# సోషల్ మీడియాలో పార్టీ వ్యతిరేక ప్రచారానికి అడ్డుకట్ట వేయాలి

## మోడీ బహిరంగసభకు భారీఎత్తున తరలిరావాలంటూ కార్యకర్తలకు పిలుపు
## శంషాబాద్ నుంచి నేరుగా బర్కత్‌పుర సెంట్రల్ కార్యాలయానికి బండి సంజయ్



గురువారం బర్కత్‌పురలోని బిజెపి సెంట్రల్ జిల్లా కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని సత్కరిస్తున్న రాష్ట్ర మాజీ చీఫ్ బండి సంజయ్

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకున్న తరువాత తొలిసారిగా నగరానికి వచ్చిన బండి సంజయ్‌కు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. భారీ ఎత్తున కార్యకర్తలు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు నుంచి బర్కత్‌పుర పార్టీ సెంట్రల్ జిల్లా కార్యాలయానికి వచ్చిన బండి సంజయ్ నూతన అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వద్దకు వెళ్లి అభినందనలు తెలిపి, శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన అధ్యక్షుడు కిషన్‌రెడ్డితో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. మొదటి నుంచి పార్టీ కోసం కమిట్‌మెంట్‌తో కష్టపడి పనిచేసిన నాయకుడు కిషన్‌రెడ్డి అన్నారు. కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు అనేక బాద్యతలు నిర్వహించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణ ఏర్పడిన కూడా పార్టీని శక్తివంతంగా తయారు చేశారు. పోరు యాత్రతో అనేక ఉద్యమాలు నిర్వహించారు.

పార్లమెంటులో తెలంగాణ బిల్లుకు బిజెపికి మద్దతు తెలపడంతో క్రియాశీల పాత్ర పోషించిన నేత కిషన్‌రెడ్డి అన్నారు. మా ఇద్దరి మధ్య సాన్నిహిత్య ఉందన్నారు. వారి నాయకత్వంలో పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి, అమిత్ షా, జెపి నడ్డా స్ఫూర్తితో కుటుంబ, అవినీతి పాలనకు చరమగీతం పాడి, బిజెపిని అధికారంలోకి తీసుకుని వస్తామన్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈనెల 8న వరంగల్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమల్లో పాల్గొంటున్నారన్నారు. ఈ సందర్భంగా హన్మకొండలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. దీంతో పాటు నాకు వ్యతిరేకంగా, కిషన్‌రెడ్డికి వ్యతిరేకంగా, పార్టీకి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనికి అడ్డుకట్టవేయాలన్నారు. నా మీద అభిమానంతో, కోపంతోనే పార్టీకి వ్యతిరేకంగా పోస్టులు పెట్టడం ముమ్మాటికి ద్రోహం అవుతుందని, అలాంటి వాటిక అడ్డుకట్ట వేయాలన్నారు.

# పాలీసెట్ కౌన్సెలింగ్‌లో వెబ్ ఆప్షన్లకు 11 వరకు అవకాశం

## 14న సీట్ల కేటాయింపు.. 17లోపు కాలేజీల్లో చేరాలి
## సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాలీసెట్ కౌన్సెలింగ్‌లో వెబ్ ఆప్షన్లకు గడువును పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎస్ఎస్‌సీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు నేడు వెలువడనున్న నేపథ్యంలో పాలీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో ప్రభుత్వం మార్పులు చేసింది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ గురువారం జారీ చేశారు. 8, 9 తేదిల్లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 10వ తేదిన సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయనున్నారు. 8 నుంచి 11 వరు వెబ్ ఆప్షన్లు ఇవ్వడాకికి అవకాశం కల్పించారు. 14న సీట్ల కేటాయింపు చేస్తారు. 14 నుంచి 16 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అవకాశమిచ్చారు. సీటు పొందిన విద్యార్థులందరూ ఈ నెల 17లోపు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఈ నెల 15 నుంచి 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని ప్రకటించారు. ఈ నెల 14 నుంచి 20 వరకు ఒరియంటేషన్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తారు. జులై 21 నుంచి క్లాసులను ప్రారంభించనున్నట్టు వాకాటి కరుణ ప్రకటనలో పేర్కొన్నారు.

# 152 మందిపై పెట్టిన 'ఉపా' కేసులను ఎత్తివేయాలి

## ● జర్నలిస్టులు, మేధావులపై మతోన్మాదులు, ప్రభుత్వాల దాడులు: ప్రొ. హరగోపాల్



**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 6, ప్రభాతవార్త:** పాత్రికేయులపై మతోన్మాదుల దాడి, మానసిక హింస, యూపీలో భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్‌పై కాల్పులు, రాష్ట్రంలో ప్రజాసంఘాల నాయకులు, మేధావులపై అక్రమంగా పెట్టిన 'ఉపా' కేసులను రద్దు చేయాలని గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ రమేశ్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ గత రెండు వారాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ, సామాజిక అంశాలపై చాలా మార్పు వచ్చిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మతోన్మాదులు చేస్తున్న హింసపై విశాలంగా ఐక్యమై పోరాడాలన్నారు. నేడు రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమలు చేస్తున్న నిర్బంధాన్నీ ఎలా ఎదుర్కోవాలో ఆలోచించాలని అన్నారు. నేడు రాష్ట్రంలో ఉద్యమకరులు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులపై ఉపా కేసులు పెటన్టడం నియంతృత్వ చర్యలకు పరాకాష్ట అన్నారు. జర్నలిస్ట్ తులసీచంద్, పివోడబ్ల్యు సంధ్య ఇంకా అనేక మంది మహిళలపై మానసిక వేదింపులు, దాడి, ప్రభుత్వ నిర్బంధంకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం 152 మంది పెట్టిన ఉపా కేసులను ఎత్తివేయాలని, ఉపా చటాన్నన్ని రద్దు చేయాలని, ఇందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, పివోడబ్ల్యు నాయకురాలు సంధ్య, కెవిపిఎస్ రాష్ట్ర నాయకుడు స్కైలాబ్‌బాబు, బిఎస్‌పి రాష్ట్ర అధికారప్రతినిధి సాంబశివగౌడ్, పివోడబ్ల్యు కావేరి, అరుణ, పీడీఎస్‌యు మహేష్, శ్రీకాంత్, ప్రదీప్, సాగర బేగం తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్, బిజెపి ఒక్కటికాదని చిన్న పిల్లవాడు కూడా నమ్మడం లేదు

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** కెసిఆర్, బిజెపి ఒక్కటికాదని చిన్నదొర నొక్కినొక్కి చెబుతుంటే చిన్నపిల్లవాడు కూడా నమ్మడం లేదని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తెలంగాణలో లేని బిజెపిని పైకిలేపి, ఇన్నాళ్లు విమర్శలు గుప్పించిన కెసిఆర్, కొడుకు, కూతురు కేసులతో కథం అడ్డం తిరిగేసరికి బిజెపితో జతకట్టారన్నారు. కేసుల నుంచి బయటపడేందుకు కేంద్రం వద్ద మోకరిల్లారు. ఒక్కసారిగా కెసిఆర్ నాలుక బిజెపి నుంచి ఇంకో పార్టీకి మళ్లిందన్నారు. బిజెపికి బీ-టీం కాదా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రానికి వచ్చే నిధుల వాటా గురించి మాట్లాడలేని కెసిఆర్, మోడీ తొత్తు కాదా అన్నారు. కాళేశ్వరంలో కెసిఆర్ రూ.వేల కోట్లు తినేసినా కనీసం విచారణ చేయించని బిజెపి ఏమనాలని అన్నారు. బిఆర్‌ఎస్‌కు మద్దతు తెలిపినట్లు కాదా? లిక్కర్ స్కాంలో కెసిఆర్ కూతురు అడ్డంగా దొరికినా బేడీలు వేయని బిజెపి అన్నారు. బిఆర్‌ఎస్‌ను కాపాడుతున్నట్లు కాదా? బిఆర్‌ఎస్ అంటే బిజెపి రహస్య సమితి అన్నారు. బిఆర్‌ఎస్ అంటే బరాబర్ బిజెపి టీం అన్నారు.

# రోడ్డుప్రమాదంలో ఇద్దరు మృతి

## మరొకరికి తీవ్రగాయాలు..

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), జులై 6, ప్రభాతవార్త:** వేరు వేరు సంఘటనల్లో ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌పరిధిలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. యాదాద్రి జిల్లా జమ్మాపురం గ్రామానికి చెందిన గువ్వల తంబితేజా(19)సుచిత్రాలోని లయోలా కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుకుంటూ ప్రైవేటు వసతి గృహంలో ఉంటున్నాడు. ఈ క్రమంలోగురువారం తెల్లవారుజామున తన స్నేహితుడు కొప్పుల వంశీతో కలిసి ద్విచక్ర వాహనంపై అతివేగంగా వెళ్తున్న సమయంలో వాహనం అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న సిమెంట్ దిమ్మెను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తంబితేజా అక్కడికక్కడే మృతి చెందగా స్నేహితుడైన వంశీకి తీవ్ర గాయాలు కాగా స్థానికులు సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. తంబితేజా కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**గుంతలోపడి మరొకరు మృతి..**

విజయవాడకు చెందిన సీలం చంద్రశేఖర్(33) కొంపల్లిలోని జయభేరి సమీపంలో నివాసం ఉంటూ ప్లాట్‌ఫాం65 ట్రేన్స్ టెక్నిషీయన్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజూ మాదిరిగానే బుధవారం చంద్రశేఖర్ పనులు ముగించుకొని రాత్రి ద్విచక్ర వాహన ంపై ఇంటికి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలోని దూలపల్లి టీ జంక్షన్ వద్ద యూ టర్న్ తీసుకుంటుండగా వాహనం అదుపుతప్పి గుంతలోపడింది. ఈ ప్రమాదంలో చంద్రశేఖర్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. గురువారం మృతుడి కుటుంబ సభ్యులు పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# సిపిఎస్ సంకల్పయాత్రకు టిజిఒ సంపూర్ణ మద్ధతు

## సిపిఎస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పాత పెన్షన్ స్కీమ్(ఓపీఎస్)ను అమలు చేయాలనే డిమాండ్‌తో కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) యూనియన్ ఈ నెల 16 నుంచి ప్రారంభించనున్న సంకల్ప యాత్రకు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(టీజీవో) సంపూర్ణ మద్దతు ప్రకటించిందని సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ తెలిపారు. తమ యూనియన్ చేస్తున్న సంకల్ప యాత్రకు రాష్ట్రంలోని చాలా సంఘాలు మద్దతు ప్రకటించాయని తెలిపారు. తమ సంకల్ప యాత్రకు టీజీవో సెంట్రల్ యూనియర్ అధ్యక్షురాలు మమత, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ సంపూర్ణ మద్దతు తెలిపారని చెప్పారు. వారితోపాటు పలు సంఘాల నేతలు తమ యాత్రకు మద్ధతు తెలిపినట్టు చెప్పారు. తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, అగ్రికల్చర్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్, ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్, క్లాస్‌ఫోర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్ మద్దతు తెలిపినట్టు వారు చెప్పారు. సీపీఎస్ ఉద్యోగులకు సామాజిక భద్రత కొరకు చేపట్టే ఈ యాత్ర మరియు ఆగస్టు 12న చేపట్టే ఛలో హైదరాబాద్‌కు సంపూర్ణ మద్దతు తెలపడంతోపాటు.. తమ సంఘాల సభ్యులు పాల్గొంటారని ఆయా సంఘాల నేతలు స్పష్టం చేసినట్టు సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్ గౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 నుంచి 31 వరు ఓపీఎస్ సాధన సంకల్పయాత్రను సీపీఎస్ యూనియన్ చేపట్టనున్న విషయం తెలిసిందే. జులై 16 నుంచి 31 వరు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో అభీ నహీతో.. కభీనహీ అనే నినాదంతో సంకల్పయాత్రను చేపడుతున్నట్టు స్థితప్రజ్ఞ తెలిపారు.

# రియల్ ఎస్టేట్ సమస్యలను పరిష్కరించనున్న సర్కారు

## ● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రియల్ ఎస్టేట్ రంగంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని ప్రభుత్వం పరిష్కరిస్తుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు రాష్ట్రస్థాయి సమన్వయ సమావేశం గురువారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షతన జరిగింది. క్రేడాయ్, నారెడ్కో, తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్, తెలంగాణ డెవలపర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు అయ్యారు. మున్సిపల్, రెవెన్యూ ఇరిగేషన్, కమర్షియల్ టాక్స్, కార్మిక శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సభ్యులు సిఎస్‌కు విన్నవించారు. వాటిని త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్‌లోని కొన్ని అంశాలు రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని, కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించే వరకు మున్సిపల్ శాఖలో కమిటీ వేసి ప్రస్తుతం మాస్టర్ ప్లాన్‌లోని ఆ అంశాలను మార్చాలన్నారు. ఇతర పరిశ్రమల మాదిరిగానే నిర్మాణ స్థలంలో తాత్కాలిక వాటర్ కనెక్షన్‌ను కూడా ఇవ్వాలని ప్రతినిదులు సూచించారు. భవన నిర్మాణ అనుమతితో పాటు టిఎస్‌బిపాస్ కింద బోర్‌వెల్‌కు అనుమతి ఇవ్వాలన్నారు. అదేవిధంగా, భవన నిర్మానానికి తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ కూడా టిఎస్‌బిపాస్ అప్లికేషన్‌లో భాగంగా ఇవ్వాలన్నారు.

దరఖాస్తు దారులు లేవనెత్తిన సందేహాను పరిష్కరించడానికి జిహెచ్‌ఎంసి, హెచ్‌ఎండిఎ కార్యాలయాల్లో టెక్నికల్ హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని ప్రతినిధులు కోరారు. సాధారణ సిస్టం వైఫల్యాన్ని నివారించడానికి ప్రస్తుత, భవిష్యత్తు సిస్టంలకు అనుగుణంగా టిఎస్‌బిపాస్‌లో ఇప్పటికే ఉన్న ఐటి మౌలిక సదుపాయాలను మెరుగపరచాలని కోరారు. తనఖా నమోదు, నీటి పారుదల శాఖ ద్వారా హెచ్‌ఎండిఏ పరిధిలోని వివిధ చెరువుల రీసర్వే తదితర అంశాలను కూడా సమావేశంలో ప్రస్తావించారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలన్నింటిని ప్రభుత్వం పరిష్కరిస్తుందని సిఎస్ తెలిపారు.

రాష్ట్రంలో మంచి పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి బిల్డర్ల సోదరభావంతో ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగం తన వ్యాపారాన్ని సజావుగా నిర్వహించేలా చూడడమే ప్రభుత్వ ప్రయత్నమని ఆమె తెలిపారు. పరిశ్రమకు అనుమతులు త్వరితగతిన పొందేందుకు ప్రభుత్వం టిఎస్‌ఐపాస్, టిఎస్‌బిపాస్ వంటి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కారానికి విధానపరమైన సమస్యలన్ని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ తెలిపారు. టిఎస్ రేరా ఛైర్మన్ డా.సత్యనారాయణ, సిసిఎల్ కమిషనర్, రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్, జలమండలి ఎండి దానకిషోర్, కమర్షియల్ టాక్స్ కమిషనర్ నీతూ ప్రసాద్‌లు పాల్గొన్నారు.



గురువారం సచివాలయంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

# ధోనీ బర్త్‌డేకు భారీ కటౌట్లు




**హైదరాబాద్:** మహేంద్రసింగ్‌ధోనీ అంటేనే మిస్టర్‌కూల్ అని అందరూ ఠక్కున చెపుతారు. ఈ కెప్టెన్సీ హీరో 42వ ఏట శుక్రవారం అడుగిడుతున్నాడు. ఈతనికి దేశవ్యాప్తంగా ఉన్న ఫ్యాన్స్ ఆతని బర్త్‌డే వేడుకలకు భారీ ఏర్పాట్లుచేస్తున్నారు. టీమిండియా జెర్సీ బ్యాట్‌పట్టుకుని ఉన్న ధోనీ ఉన్న కటౌట్‌లను భారీ ఎత్తున ఏర్పాటుచేస్తున్నారు. నగరంలోని ఆర్టీసీక్రాస్‌రోడ్స్ ప్రాంతంలో 52 అడుగు లపొడవైన కటౌట్‌ను అభిమానులు ఏర్పాటుచేస్తున్నారు. ఇక అంధ్రప్రదేవ్‌లో కూడా 77 అడుగుల పొడవు ఉన్న ధోనీ కటౌట్‌ను ఏర్పాటుచేసినట్లు తెలుస్తోంది. ఏపిలోనినం దిగామలో ఈకటౌట్ పెట్టినట్లుసమాచారం. సినీ హీరోలకు తీసిపోనివిధంగా ధోనీకి కటౌట్ ఏర్పాటుచేయడం ఆతనికి క్రేజ్ ఏంటనేది తెలుపుతోంది. ఇక క్రికెటర్లకు ఇప్పటివరకూ ఏర్పాటుచేసిన వాటిలో ఇదే అదిపెద్ద కటౌట్ అంటూఫ్యాన్స్ చెబుతున్నారు. చెన్నై సూపర్‌కింగ్స్ డ్రెస్‌లో ధోనీ ఉన్నట్లుగా ఈకటౌట్ ఉంది. దీనికి సంబంధించిన సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధోనీ కటౌట్‌లకు సంబంధించిన ఫోటోలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో ధోనీ క్రేజ్ మామూలుగా లేదంటూ నెటిజన్లు కామెంట్లుచేస్తున్నారు. ధోనీ అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా నిలిచాడు. మిస్టర్‌కూల్‌ధోనీ సారథ్యంలో టీమిండియా 2007 టి20 ప్రపంచకప్, 2011 వన్డేప్రపంచకప్, 2103 ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ టైటిళ్లు గెలిచింది. మూడు ఐసిసి టైటిళ్లను సాధించిన ఏకైక భారత కెప్టెన్‌గా ధోనీ కీర్తినార్జించాడు. 2004లో టీమిండియాలో కీపర్‌బ్యాటర్‌గా అరంగేట్రంచేసిన ధోనీ సుమారు 15ఏళ్లపాటుఅంతర్జాతీయ కెరీర్‌లో జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించాడు. ధోనీ కెరీర్‌లో 90 టెస్టుల్లో 4876 పరుగులు, 350 వన్డేల్లో 10,773 పరుగులు, 98 టి20ల్లో 1617 పరుగులుచేసాడు.

# 350వ విక్టరీతో నొవాక్‌జకోవిచ్



**వింబుల్డన్:** అగ్రశ్రేణి టెన్నిస్ ఆటగాడు నొవాక్ జకోవిచ్ అరుదైన ఘనత సాధించాడు. గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో 350వ విజయం సాధించి రోజర్‌ఫెదరర్, సెరెనా విలియమ్స్‌కు సమం అయ్యాడు. వింబుల్డన్‌లో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో థాంప్సన్‌పై 6-3, 7-6, 7-5 సెట్ల తేడాతో జకోవిచ్ గెలిచాడు. దీనితోమూడో రౌండ్‌కు చేరాడు. ఇప్పటివరకూ గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో రోజర్ ఫెదరర్ 369 విజయాలతో అగ్రస్థానంలో ఉన్నాడు. మ్యాచ్ తర్వాత జకోవిచ్ మాట్లాడుతూ వయసు గురించి తానెప్పుడూ పట్టించుకోలేదని, ఎల్లవేళలా కుర్రాడిగానే భావిస్తానని, నాపిల్లలే అలాగుర్తుచేస్తారని అన్నాడు. వారితో గడిపే సమయం ఎంతో బాగుంటుందని, వారిప్రేమ కల్మషం లేనిదన్నాడు. ప్రతిసారి టోర్నీ బరిలోకి దిగితే ఇప్పటికీ కుర్రాడిగానే భావించి ఆడతానన్నాడు. అప్పుడే రిఫ్రెషింగ్‌గా అనిపించి మరింత ఉతానసహంగా ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందని జకోవిచ్ అన్నాడు.

# వందోటెస్టు రికార్డు సాధించిన స్టీవ్‌స్మిత్



**లండన్:** యాషెస్ సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా ఇంగ్లండ్‌తోజరుగుతున్న మూడో టెస్టులో ఆస్ట్రేలియా కష్టాల్లోపడింది. లంచ్‌విరామసమయానికి ఆసీస్ నాలుగు వికెట్లనష్టానికి 91 పరుగులేచేసింది. మిచెల్‌మార్ష్ ఐదు ట్రావిస్‌హెడ్‌పదిపరుగులతో ఉన్నారు. అంతకుముందు ఆసీస్ బ్యాటింగ్‌లో మార్నరస్‌లబుషేన్ 21, స్టీవ్‌స్మిత్ 22 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ బౌలర్ స్టువర్ట్‌బ్రాడ్ రెండు వికెట్లుతీస్తే మార్క్‌వుడ్, క్రిస్‌వోక్స్ చెరొక వికెట్‌తీసారు. ఆసీస్ స్టార్ స్టీవ్‌స్మిత్ ఇపుడు మంచి ఫామ్‌లో ఉన్నాడు. రెండో టెస్టులో సెంచరీతో మెరిసాడు. మూడో టెస్టులో మాత్రం 22 పరుగులకే ఔట్‌అయ్యాడు. స్మిత్ ఔట్ అయినా అరుదైన రికార్డుసాధించాడు. యాషెస్ చరిత్రలో అత్యధికపరుగులుచేసిన బ్యాటర్ల జాబితాలో మూడోస్థానంలో నిలిచాడు. స్మిత్‌కంటేముందు ఆసీస్ దిగ్గజం అలెన్‌బోర్డర్ 3222 పరుగులు చేసిన రికార్డును స్మిత్ అధిగమించాడు. 3226 పరుగులు సాధించాడు. స్మిత్‌కంటేముందు జాక్‌హాబ్స్ 3636 రెండోస్థానంలో ఉంటే ప్రథమ స్థానంలో ఆస్ట్రేలియన్ దిగ్గజం సర్‌డాన్‌బ్రాడ్‌మన్ 5028 పరుగులు చేసి ఎవ్వరూ సాధించలేనిస్థాయిలో ఉన్నాడు. కాగా స్మిత్‌కు ఇది వందో టెస్ట్‌మానయచ్. ఆసీస్‌తరపున ఈమైలురాయిని గతంలో14 మందిచేరుకోగా స్మిత్ 15వ క్రికెటర్‌గా రికార్డుసాధించాడు. 100వ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి మరింత స్పెషల్‌గా మార్చుకోవాలని స్మిత్ ధీమాతో ఉన్నాడు. ఈమ్యాచ్‌లో ఆసీస్ గెలిస్తే సిరీస్‌నుసైతం సొంతంచేసుకుంటుంది. స్మిత్‌జట్టులోకి వచ్చాక ఆసీస్ ఇంగ్లండ్‌లోయాషెస్ సిరీస్ గెలిచిందిలేదు. దీనితో ఈమ్యాచ్‌లో ఎలాగైనాగెలిచి చిరకాలం గుర్తుండిపోయేలా చేసుకోవాలని స్మిత్ భావిస్తున్నాడు. కెరీర్‌లో ఇప్పటివరకూ 99 టెస్టులు ఆడిన స్మిత్ 32 సెంచరీలు 37 అర్ధసెంచరీల సాయంతో 59.56 సగటున 9113 పరుగులుచేసాడు.

# మార్క్‌వుడ్ షాట్‌కు ఖవాజా మైండ్ బ్లాంక్

## ఆసీస్ మూడో టెస్టులో ఆటతీరేవేరు

**లండన్:** ఇంగ్లండ్‌పేసర్ మార్క్‌వుడ్ షాట్‌కు ఉస్మాన్‌ఖవాజా మైండ్ బ్లాంక్ అయింది. యాషెస్ సిరీస్‌లోభాగంగా లీడ్స్ వేదికగా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లు మూడో టెస్టు ఆడుతున్నాయి. తొలిరోజు ఆటలోభాగంగా టాస్‌గెలిచిన స్టోక్స్ ఆసీస్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. స్టోక్స్ నమ్మకాన్ని నిజంచేస్తూ ఇంగ్లండ్ బౌలర్లు తొలిసెషన్‌లోనే చెలరేగిపోయారు. లంచ్‌విరామసమయానికి నాలుగు వికెట్లు తీసి ఆసీస్‌ను దెబ్బతీసారు. స్టువర్ట్ బ్రాడ్ రెండు వికెట్లు తీసినప్పటికీ హైలైట్ అయిందిమాత్రం మార్క్‌వుడ్ అనిచెప్పాలి. యాషెస్‌సిరీస్‌లో మార్క్‌వుడ్‌కు ఇదే తొలిమ్యాచ్. తొలిమ్యాచ్‌లోనే గంటకు 90 మైళ్ల వేగంతో బంతులు విసురుతూ ఆసీస్‌కు ఛాలెంజ్ విరుసుతున్నాడుఈనేపథ్యంలోనే ఆసీస్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాను ఔట్‌చేసిన విధానం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఖవాజాను ఔట్‌చేసిన 13వ ఓవర్‌లో మార్క్‌వుడ్ ప్రతి బంతిని గంటకు 90 మైళ్ల వేగంతో విసిరాడు. గుడ్‌లైన్ అండ్ లెంగ్త్‌తో వేసిన మార్క్‌వుడ్ చివరి బంతిని ఇన్‌స్వింగర్‌చేసాడు. బంతి ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకుని ఖవాజా కాళ్ల సందుల్లోనుంచి వెళ్లి లెగ్‌స్టంప్‌ను గిరాటేసింది. 96.5 మైళ్ల వేగం అంటే గంటకు 152 కిలోమీటర్లవేగంతో వచ్చిన బంతి దెబ్బకు స్టంప్ ఎగిరి కిందపడింది. ఇక యాషెస్ సచరిత్రలో మార్క్‌వుడ్‌వేసిన బంతి రెండో ఫాస్టెస్ట్ డెలివరీగా నిలిచింది. అంతకుముందు ఆసీస్ స్టార్ మిచెల్ జాన్సన్ 2013 యాషెస్ సిరీస్‌లో గంటకు 97 మైళ్లవేగం అంటే 156.7 కిలోమీటర్లవేగంతో విసిరాడు. ఇప్పటికీ రికార్డు యాషెస్‌చరిత్రలో అలాగే ఉంది. అంతకుముందు స్టువర్ట్‌బ్రాడ్ వార్నర్‌ను నాలుగే నాలుగుపరుగులకు ఔట్‌చేసాడు. వందో టెస్టు ఆడుతున్న స్టీవ్‌స్మిత్ 22 పరుగులవద్ద ఔట్‌కాగా మార్నస్ లబుషేన్‌ను 21 పరుగులకు, క్రిస్‌వోక్స్ పెవిలియన్‌చేర్చాడు. లంచ్ అంనతరం బ్యాటింగ్ ఆరంభించిన ఆసీస్ మరో వికెట్ నష్టపోకుండా జాగ్రత్తగా ఆడుతోంది. ప్రస్తుతం 33 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 123 పరుగులుచేసింది మిచెల్‌మార్ష్ 30, ట్రావిస్‌హెడ్ 17పరుగులతో ఉన్నారు.



# అంతర్జాతీయ క్రికెట్‌కు బంగ్లా కెప్టెన్ గుడ్‌బై




**ఢాకా:** మూడునెలల్లో వన్డేప్రంచకప్‌జరగనుండగా అర్హతసాధించి, జట్లు ఆటగాళ్లను సమాయత్తం చేస్తుంటే కొన్ని జట్లు క్వాలిఫయర్స్‌తో తలపడుతున్నాయి. ఈసమయంలో బంగ్లాదేశ్ వన్డే జట్టు కెప్టెన్ తమిమ్ ఇక్బాల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌నుంచి వీడ్కోలుపలుకుతున్నట్లుప్రకటించాడు. దీనితో బంగ్లాక్రికెట్ అభిమానులు షాక్‌కు గురయ్యారు. ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి వన్డే మ్యాచ్‌లో డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిప్రకారం బంగ్లాదేశ్ 17 పరుగుల తేడాతో ఓడింది. మ్యాచ్ తర్వాత మీడియాతో తమిమ్ భావోద్వేగానికి గురయ్యాడు. తమ జట్టుకు కొత్తకెప్టెన్‌ను ఎంపికచేయాల్సిన తరుణం వచ్చిందన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. తమిమ్ ఇక్బాల్‌స్థానంలో కొత్తకెప్టెన్‌ను బంగ్లా క్రికెట్‌బోర్డు ఇంకా ప్రకటించలేదు. మళ్లీ షకిబ్ అల్‌హసన్‌కుగాని లిటన్‌దాస్‌కు కానీ కెప్టెన్సీ దక్కే ఛాన్స్ ఉంది. బంగ్లా ఆఫ్ఘనిస్తాన్ రెండోవన్డే మ్యాచ్ జులై 8న జరగనుంది. బంగ్లాదేశ్‌జట్టుకు 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేశించిన తమిమ్ ఇక్బాల్ అనతికాలంలో స్టార్‌గా ఎదిగాడు. అదే ఏడాదిజరిగిన వన్డే ప్రపంచకప్‌లో భారత్‌పై బంగ్లాదేశ్ విజయం సాధించడంలో తమిమ్ కీలక పాత్రపోషించాడు. గత ఏడాది ఇదే సమయంలో అంతర్జాతీయ టి20 కెరీర్‌కు వీడ్కోలుపలికాడు. ఇప్పటివరకూ 70 టెస్టులు, 241 వన్డేలు, 78 టి20లను ఆడి మొత్తం 15వేలకుపైగా పరుగులుచేసాడు. అంతర్జాతీయంగా ప్రస్తుతం యాక్టివ్‌క్రికెటర్లలో వన్డేల్లో అత్యధికపరుగులుచేసిన మూడో ఆటగాడు తమిమ్‌ఇక్బాల్. కోహ్లీ 12,898, రోహిత్‌శర్మ 9825 పరుగులుమాత్రమేచేసారు.

# విండీస్ టి20 జట్టులోకి తిలక్‌వర్మ!



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ సిరీస్‌కు వెళుతున్న భారత్ జట్టులో తొలిసారి తెలుగు కుర్రోడు తిలక్‌వర్మకు ఛాన్స్ లభించింది. బిసిసిఐ చీఫ్‌సెలక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే అజిత్ అగార్కర్‌జట్టు ఎంపికలో తనదైన మార్కుచూపించాడు. వెస్టిండీస్‌తో టి20 సిరీస్‌కు యువ ఆటగాళ్లతోకూడిన జట్టును ఎంపికచేసారు. సీనియర్ బ్యాటర్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీలకు మరోసారి టి20లనుంచి విశ్రాంతి కల్పించగా టీమిండియాకు హార్దిక్ పాండ్య నాయకత్వం వహించనున్నాడు. ఐపిఎల్ 2023లో ఆకట్టుకునేప్రదర్శనచేసిన యువప్లేయర్లు తిలక్‌వర్మ, యశస్వి జైస్వాల్‌లను వెస్టిండీస్‌తో టెస్టులకు కూడ ఆఎంపికచేయగా తిలక్‌వర్మకు మాత్రం టీమిండియానుంచి పిలుపు అందడం ఇదే తొలిసారి. గత ఐపిఎల్‌సీజన్‌లో రాజస్థాన్‌రాయల్స్ తరపున ఓపెనర్‌గా జైస్వాల్ చెలరేగిపోయాడు. ముంబయి ఇండియన్స్ విజయాల్లో తిలక్‌వర్మకీలకంగా ఉన్నాడు. యువపేసర్లు ముకేష్‌కుమార్, ఉమ్రాన్ మాలిక్‌లకు కూడా సెలక్టర్లు విండీస్ టూర్‌కు అవకాశం కల్పించారు. ఐపిఎల్‌లో సత్తాచాటిన రుతురాజ్ గైక్వాడ్, రింకూసింగ్, జితేశ్‌శర్మ, నితీష్‌రాణాలకు మాత్రం నిరాశే ఎదురయింది. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ ట్రిడాడ్‌లోని బ్రియాన్ లారా క్రికెట్ స్టేడియంలో ఆగస్టు 3న ఇరుజట్ల మధ్య తొలి టి20 మ్యాచ్‌జరగనుంది. తర్వాత రెండు మ్యాచ్‌లు గయానాలోని ప్రావిడెన్స్ స్టేడియంలోను, చివరి రెండుమ్యాచ్‌లె ఫ్లోరిడాలోజరగనున్నాయి.

# లిక్విడిటీ కోసం అదానీ వాటాల కుదింపు



**ముంబై, జులై 6:** చాలా కాలంగా అదానీ గ్రూప్ నిధుల కోసం వేటాడుతూనే ఉంది. హిండెన్‌బర్గ్ నివేదికతో కొన్నిరుణాలను ముందస్తుగా చెల్లించడంతో నిధులు అత్యవసరంగా మారాయి. ఈ క్రమంలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఇతర వ్యాపార యూనిట్లలో పెట్టుబడి పెట్టడానికి లిక్విడిటీ బఫర్‌ను రూపొందించడానికి గ్రూప్ ప్రమోటర్లు ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో అదానీ కంపెనీలో తమకు ఉన్న హోల్డింగ్‌లను తగ్గించడాన్ని కొనసాగించడంపై దృష్టి సారిస్తున్నారు. అదానీ ప్రమోటర్లు ఇప్పటికే దాదాపు 3 బిలియన్ డాలర్ల విలువైన హోల్డింగ్‌లను అమెరికాకు చెందిన జిక్యూజి భాగస్వాములకు విక్రయించారు. సెప్టెంబర్ నాటికి పూర్తి కావాల్సిన పశ్చిమాసియా ఆధారిత ఫండ్‌తో చర్చలతో సహా అదనపు వాటాల విక్రయం గురించి వారు ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లతో చర్చలు జరుపుతున్నారు. ప్రైమరీ అండ్‌సెకండరీ సేల్ ప్రాతిపదికన వాటాల విక్రయం చేయాలని ప్రమోటర్లు సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు అంతర్గత తెలిసిందే. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్న అనిశ్చితపెట్టుబడి వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరాలకు తగిన నగదు నిల్వలు ఉండేలా చూసుకునే క్రమంలో ఈ చర్యలను ప్రారంభించినట్లు తెలుస్తోంది. తద్వారా లిక్విడిటీ బఫర్ కొత్త అవకాశాలను ఉపయోగించుకోవడానికి, వివిధ కంపెనీలలో ఈక్విటీని నింపడానికి, కంపెనీలు రుణంపై ఆధారపడడాన్ని తగ్గించడానికి ఉపయోగించపడుతుందని వారు భావిస్తున్నారు. అదానీ గ్రీన్ ఎనర్జీ, ఎసిసి లిమిటెడ్ మినహా అన్ని గ్రూప్ లిస్టెడ్‌కంపెనీల్లో అదానీ కుటుంబానికి 60శాతానికిపైగా వాటాలున్నాయి.

# టాటా గ్రూప్‌లో 38 మంది తొలగింపు





**ముంబై, జులై 6:** క్రమశిక్షణ విషయంలో అసలు రాజీపడని సంస్థ టాటా గ్రూప్. గత నెలలో ఉద్యోగాలు పొందేందుకు కొందరు తాయిలాలు తీసుకున్న విషయం బయటకు రావడంతో టిసిఎస్ చర్యలు చేపట్టింది. దేశీయ స్టీల్ దిగ్గజం టాటా స్టీల్ గత ఆర్థిక సంవత్సరంలో దుష్ప్రవర్తనకు పాల్పడిన 38 మంది ఉద్యోగులను తొలగించిందని టాటా గ్రూప్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ కంపెనీ ఎజిఎంలో తెలిపారు. వీరిలో 35 మంది సైతిక ప్రవర్తన కారణంగా తొలగించబడగా, మిగిలిన ముగ్గురిని లైంగిక దుష్ప్రవర్తన కారణంగా ఉద్యోగాల నుంచి టాటా స్టీల్ తొలగించిందని వెల్లడించారు. విజిల్‌బ్లోయర్ ఫిర్యాదులను స్వీకరించిన తర్వాత లోపాలను కంపెనీ దృష్టికి తీసుకువెళ్లామని టాటా గ్రూప్ చైర్మన్ పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 875 ఫిర్యాదులు అందగా వాటిలో 158 విజిల్‌బ్లోయర్‌లకు సంబంధించినవి. 48 భద్రతకు, 669 హెచ్‌ఆర్ అండ్ ప్రవర్తన సంబంధమైనవిగా వెల్లడైంది. ఉద్యోగులు తాము ఎదుర్కొనే ఎలాంటి సమస్య గురించైనా ఫిర్యాదు చేసేందుకు తాము ప్రోత్సహిస్తున్నామని చంద్రశేఖరన్ ఈ సందర్భంగా వెల్లడించారు. గత కొన్ని వారాలుగా టాటా గ్రూప్ కంపెనీ అయిన టిసిఎస్‌లో 100 కోట్ల రూపాయలకుపైగా విలువైన ఉద్యోగాల కుంభకోణం బయటపడిన సంగతి విదితమే. ఆర్‌ఎంజి గ్లోబల్ హెడ్, ఇఎస్ చక్రవర్తి, ఇతర ఉన్నత హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్‌లు ఉద్యోగాలకు బదులుగా స్టాఫింగ్ సంస్థల నుంచి కమీషన్‌లను స్వీకరిస్తున్నట్లు కంపెనీలోని ఒక విజిల్‌బ్లోయర్ కంపెనీ సిఇఒ, సిఒఒకి లేఖ రాయడంతో అసలు విషయం బయటపడింది. దీంతో టిసిఎస్ ఆరు స్టాఫింగ్ సంస్థలపై వేటు వేసింది.

# వాణిజ్యం

## ఫార్మసీ బిజినెస్‌లోకి రిలయన్స్!

**న్యూఢిల్లీ, జులై 6:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని భారీ వ్యాపార సమ్మేళనం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వివిధ రంగాలకు విస్తరిస్తోంది. పెద్ద పెద్ద అంతర్జాతీయ బ్రాండ్‌లను భారత్‌కు తీసుకొస్తోంది. వాటితో భాగస్వామ్యం చేసుకుని విభిన్న వ్యాపారాల్లోకి అడుగు పెడుతోంది. ఈ సారి యుకెకి చెందిన వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్ అనే భారీ ఫార్మాస్యూటికల్ కంపెనీతో ఒప్పందాన్ని చేసుకుంటోంది. వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్ అనేది యునైటెడ్ కింగ్‌డమ్ కేంద్రంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న మల్టీ ఓలియన్ డాలర్ల కంపెనీ. దీన్ని కొనుగోలు




చేసిన మెడికల్ స్టోర్‌లు, ఫార్మా వ్యాపారాన్ని భారతదేశానికి తీసుకురావడానికి ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎత్తుగడలు వేస్తోంది. ఈ మేరకు వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్‌తో ఒప్పందం కుదుర్చుకుని దానికి సంబంధించిన అంతర్జాతీయ మెడిస్టోర్‌లను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉంది. ఇందుకోసం యుకే కంపెనీకి అంబానీ భారీ మొత్తంలోనే ఆఫర్ చేసినట్లు ఒక నివేదిక వెల్లడించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ బ్రిటన్, యుఎస్‌లో ఉన్న ప్రముఖ ఫార్మాస్యూటికల్ చైన్ స్టోర్‌లను కొనుగోలు చేయడానికి యుఎస్ ఆధారిత ప్రైవేట్ ఈక్విటీ సంస్థ అపోలో గ్లోబల్ మేనేజ్‌మెంట్ ఐఎన్‌సి సంస్థతో ఒక కన్సార్టియంను ఏర్పాటు చేస్తోంది. ఫార్మా బ్రాండ్ స్టోర్‌లను కొనుగోలు చేయడానికి వాల్‌గ్రీన్స్‌తో భారీ ఒప్పందాన్ని కుదుర్చుకున్న రిలయన్స్, ఇందుకోసం భారీ మొత్తాన్ని ముట్టజెప్పేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వాల్‌గ్రీన్స్ కంపెనీ విలువ సుమారు 6.5 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే ఇది భారతీయ కరెన్సీలో దాదాపు రూ.53,600 కోట్లు.

# 37% పెరిగిన పేటిఎం లాభాలు





**న్యూఢిల్లీ, జులై 6:** పేటిఎం బ్రాండ్ ఫిన్‌టెక్ దిగ్గజం వన్97 కమ్యూనికేషన్ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ప్రోత్సాహక పనితీరు ప్రదర్శించింది. ఏప్రిల్-జూన్‌లో స్థూల వాణిజ్య విలువ (జిఎంవి) 37శాతం పెరిగి రూ.4.05 లక్షల కోట్లకు చేరినట్లు కంపెనీ పేర్కొంది. గతేడాది మొదటి త్రైమాసికంలో రూ.2.96 లక్షల కోట్లుగా నమోదైంది. కంపెనీ ప్లాట్‌ఫామ్ ద్వారా వ్యాపారస్తులకు జరిగిన చెల్లింపుల విలువను జిఎంవిగా పేర్కొనే విషయం విదితమే. కాగా పేటిఎం ద్వారా పంపిణీ అయిన రుణాలు 2.5 రెట్లు పెరిగి 14,845 కోట్ల రూపాయలకు చేరినట్లు కంపెనీ పేర్కొంది. గతేడాది మొదటి త్రైమాసికంలో 5,554 కోట్ల రూపాయలు రుణాలు పంపిణీ కాగా, వీటి పరిమాణం కూడా 85 లక్షల నుంచి 51శాతం పెరిగి 1.28 కోట్ల రూపాయలకు చేరినట్లు తెలియచేసింది.

# లక్షలు దాటుతున్న మెటా థ్రెడ్స్ యూజర్లు




**వాషింగ్టన్, జులై 6:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ అధీనంలోని ప్రముఖ మైక్రోబ్లాగింగ్ సైట్ 'ట్విట్టర్'కి పోటీగా సోషల్ మీడియా దిగ్గజం మెటా ఓ కొత్త యాప్‌ను పరిచయం చేసిన విషయం విదితమే. థ్రెడ్స్ పేరుతో విడుదలైన ఈ యాప్ ఇటీవలే అందుబాటులోకి వచ్చింది. దీనిని ప్రస్తుతం ఐఒఎస్, ఆండ్రాయిడ్ వినియోగదారులు ఉపయోగించవచ్చు. నివేదికల ప్రకారం, థ్రెడ్స్ యాప్ విడుదలైన కేవలం 2 గంటల్లో 20 లక్షల మంది, 4 గంటల్లో 50 లక్షల మంది అకౌంట్స్ ఓపెన్ చేశారు. ఈ విషయాన్ని మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ స్వయంగా వెల్లడించారు. ట్విట్టర్ మాదిరిగా ఉండే ఫీచర్స్ కలిగిన మెటా కొత్త యాప్ ఇన్‌స్టాగ్రామ్‌ను అనుసంధానంగా ఉంటుంది. కావున ఇన్‌స్టాగ్రామ్ యూజర్లు తమ యూజర్ నేమ్ కొనసాగించొచ్చు. పరిస్థితులను చూస్తుంటే థ్రెడ్స్ యాప్ ఖాతాదారుల సంఖ్య త్వరలోనే ట్విట్టర్‌ను అధిగమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఇన్‌స్టాలో ఫాలో అవుతున్న అకౌంట్స్ కొత్త యాప్‌లోనూ అనుసరించే అవకాశం ఉంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జులై 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. తాజాగా మరో సరికొత్త మైలురాయిని అందుకున్నాయి. రిలయన్స్, మహీంద్రాఅండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు ముందుకు నడిపించాయి. దీంతో బిఎస్‌ఇలో నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.300 లక్షల కోట్లు దాటింది. చివరికి సెన్సెక్స్ 339.60 పాయింట్లు పెరిగి 65,785.64 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 98.80 పాయింట్లు పెరిగి 19,497.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 25 పైసలు పెరిగి 82.50 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెంకో గోల్డ్ ఐపిఒకు అనూహ్య స్పందన లభించింది. చివరి రోజైన గురువారం మార్కెట్ ముగిసే సమయానికి 59 రెట్ల అధికంగా బిడ్లు దాఖలయ్యాయి. క్యూఐబి కేటగిరీలో 137 రెట్లు, ఎన్‌ఐఐ కోటాలో 62 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల కోటాలో 14 రెట్లు చొప్పున బిడ్లు దాఖలయ్యాయి. ఈ ఐపిఒ ద్వారా రూ.405 కోట్లను సేకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. షేర్ల ధరల శ్రేణిని రూ.301-317గా కంపెనీ నిర్ణయించింది.

# ప్రభుత్వానికి బ్యాంకు ఆఫ్ ఇండియా డివిడెండ్




**న్యూఢిల్లీ, జులై 6:** గత ఆర్థిక సంవత్సరానికి గాను పిఎస్‌యు, బ్యాంకు ఆఫ్ ఇండియా (బిఒఐ) ప్రభుత్వానికి డివిడెండ్ చెల్లించింది. షేరుకి రూ.2 చొప్పున ప్రభుత్వానికి రూ.668 కోట్లకుపైగా అందించింది. బ్యాంకు ఎండి రజనీష్ కర్ణాటక ఆర్థిక సర్వీసుల కార్యదర్శి వివేక్ జోషి సమక్షంలో డివిడెండ్ చెక్కును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అందచేశారు. 2023 మే 30న బ్యాంకు డైరెక్టర్ల బోర్డు షేరుకి 20 శాతం చొప్పున డివిడెండ్ చెల్లించేందుకు అంగీకరించింది. గతేడాది బిఒఐ నికర లాభం 18శాతానికిపైగా పెరిగి 4,023 కోట్ల రూపాయలకు చేరింది. అంతకుముందు యేడాదిలో 3,405 కోట్ల రూపాయలు మాత్రమే ఆర్జించింది. మార్చితో ముగిసిన గతేడాది బ్యాంకు నిర్వహణ లాభం 34శాతం పెరిగి 9,988 కోట్ల రూపాయలకు చేరింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.